# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 115 | గురువారం 24 -04 -2025 | పేజీలు : 12 | వెల - 3


## వీరయ్యకు కన్నీటి వీడ్కోలు

- స్వగ్రామంలో అంత్యక్రియలు
- నివాళులర్పించిన సీఎం చంద్రబాబు
- కుటుంబ సభ్యులకు పరామర్శ
- హంతకులు ఎక్కడ ఉన్నా శిక్ష తప్పదని హెచ్చరిక
- పాల్గొన్న మంత్రులు, తరలివచ్చిన టీడీపీ శ్రేణులు
- జనసంద్రంగా మారిన అమ్మన బ్రోలు

2లో



## భౌతికకాయానికి నివాళులు అర్పించిన
# ఏపీ సీఎం చంద్రబాబు

**జమ్మూకశ్మీర్ లో ఉగ్రదాడి**
**ఏపీకి చెందిన చంద్రమౌళి మృతి**
**విశాఖ వెళ్లిన సీఎం చంద్రబాబు**

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో యాత్రికులపై జరిగిన ఉగ్రదాడిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో మరణించిన రాష్ట్టానికి చెందిన వెలమలపాటి చంద్రమౌళి భౌతికకాయానికి విశాఖపట్నంలో నివాళులర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఉగ్రవాదుల దాడిని అనాగరిక చర్యగా అభివరి?ంచిన సీఎం, మ ృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. విశాఖపట్నంలోని చంద్రమౌళి నివాసానికి వెళ్లిన





## సెలవుల్లోనూ..
# చదువుల బాధలు!

- కార్పొరేట్ కళాశాలల నిర్వాకం
- వేసవి సెలవుల్లోనూ విద్యార్థులు రావాల్సిందేనని హుకుం
- జేఈఈ, ఎంసెట్ ర్యాంకుల పేరిట చితికిపోతున్న బాల్యం
- సంవత్సరం పొడవునా పుస్తకాలతో కుస్తీ!
- ప్రత్యేక కోర్సుల పేరిట అధిక ఫీజులు
- రవాణా విషయంలో మాత్రం శ్రద్ధ వహించని కాలేజీలు
- చిన్న వయస్సులోనే డిప్రెషన్, ఆరోగ్య సమస్యలు

2లో

ఉమ్మడి క ృషా?జిల్లాలో సుమారు 170 వరకు కార్పొరేట్ విద్యాసంస్థలు ఉన్నాయి. వాటిలో ప్రధానంగా మొగల్రాజపురంలోని 47 కళాశాలలు, బెంజ్‌సర్కిల్‌లోని 20 కళాశాలలు, రామవర ప్పాడు ఏరియాలోని మరో 13 కళాశాలల్లో వేసవి తరగతులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇంటర్మీడియట్ విద్యార్థులపై ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు రోజురోజుకు చదువు ఒత్తిడి పెంచుతున్నాయి. ప్రథమ సంవత్సరం పరీక్షలు పూర్తయి మూడు వారాలు కూడా గడవకముందే ద్వితీయ సంవత్సరం




# అమ్మ కడుపు

## 'కోత'

- జిల్లాలో పెరుగుతున్న సిజేరియన్ల సంఖ్య
- తగ్గుతున్న సాధారణ ప్రసవాలు
- ప్రైవేట్ ఆస్పత్రుల్లోనే అధికం
- కాసుల కోసం అవసరం లేకున్నా ఆపరేషన్లు

2లో




- వేసవి వచ్చినా తగ్గిన మామిడి
- ఐదేళ్లుగా తగ్గుతున్న దిగుబడులు
- ప్రతికూల వాతావరణమే కారణం

పండ్లలో రారాజు అంటే ఎవరికైనా టక్కున గుర్తొచ్చేది మామిడి కాయ. మెరిసే ఎండలో రకరకాల రంగులతో కనువిందు చేసే మామి డి కాయల కోసమే వేసవి ఎపుడు వస్తుందా అంటూ ఎదురు చూసే వారు ఉన్నారంటే అతియోశక్తి కాదు. మార్కెట్లో ఎన్ని రకాల పండ్లు ఉన్నా మామిడిదే అగ్ర స్థానం. అటువంటి రారాజుకే బండెడు కష్టాలు వచ్చి పడ్డాయి. ప్రతికూల వాతావర ణం మామిడి సాగుకు ప్రతిబంధకం గా మారింది. నడి వేసవి

# సెలవుల్లోనూ.. చదువుల బాధలు!

మార్కుల టార్గెట్ అంటూ తరగతులు నిర్వహిస్తున్నాయి. విద్యార్థులకు కొన్నేళ్ల కిందట వరకు ప్రత్యేక తరగతులు పెట్టేవారు. ప్రస్తుతం కాలానికనుగుణంగా ప్రథమ సంవత్సరం పూర్తి కాగానే ద్వితీయ సంవత్సర తరగతులతో పాటు, జేఈఈ, ఎంసెట్ తరగతులను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే నగర పరిధిలోని అనేక ప్రైవేటు కాలేజీలు ఇంటర్ మొదటి ఏడాది ఉత్తీ?ర్ణ అయిన విద్యార్థులకు రెండవ ఏడాదికి ప్రత్యేక తరగతులను ప్రారంభించాయి. ఇందుకు సంబంధించి ఆయా కాలేజీలు విద్యార్థుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులపై ప్రత్యేకంగా ద ృష్టి సారించి వారిని తరగతులకు వచ్చేలా యాజమాన్యాలు పథకాలు రచిస్తున్నాయి. ఇందుకోసం విద్యార్థుల తల్లిదండ్రులను సంప్రదించి ఫీజుల రాయితీ, ఎవరికి వచ్చిన ర్యాంకులను కాలేజీ ఖాతాలో చూపించి వారిని మభ్యపెడుతున్నాయి. కాలేజీ యాజమాన్యాలు సా?ధారణ రోజుల్లాగే వేసవి సెలవుల్లో కూడా ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతులు నిర్వహిస్తున్నాయి. దీంతో వేసవి సెలవుల్లో ఆనందంగా చదువుల ఒత్తిడి నుంచి బయటపడదామని భావించిన అనేక మంది విద్యార్థులకు మానసిక ఒత్తిడితో కూడిన ఇబ్బందులు తప్పడం లేదు. అనేక కాలేజీలు రాత్రి వరకు ప్రత్యేక తరగతులను నిర్వహించడం గమనార్హం. ఈ విషయం ఉన్నతాధికారుల ద ృష్టికి వెళ్లినా వారు పట్టించుకోకపోవడంతో ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. ఇందుకు తల్లిదండ్రులు కూడా సహకారాన్ని అందిస్తుండటంతో విద్యార్థులు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోతున్నారు.

**వేసవి టూర్లు, సరదాలు మాయం** వేసవి సెలవులు వచ్చాయి అనగానే విద్యార్థులు అమ్మమ్మ వాళ్ల ఇంటికో, కుటుంబంతో వేసవి విడిదికో వెళ్లాలనే ఆలోచన సెలవులకు ముందే వారి మనసులో నాటుకుపోయేది. కానీ ఇది ఒకప్పటి మాట. వేసవి సెలవులు అనేవి చరిత్రగా చెప్పుకునే పరిస్థితికి నేటి తరం విద్యార్థులు వచ్చారంటే అతిశయోక్తి కాదు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు జేఈఈ, ఎంసెట్ వంటి ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలో కొన్ని కార్పొరేట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా ఫలితాలు వెలువడిన కొన్ని రోజులకే కోచింగ్ పేరుతో క్లాసులు పెట్టి విద్యార్థులను మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఇటువంటి విద్యావిధానంతో పిల్లలు తల్లిదండ్రులు, బంధువుల దగ్గర గడపాల్సిన సమయంతో పాటు, ఆట పాటలకు దూరమవుతున్నారు. దీంతో పిల్లలు అనురాగాలు, ఆప్యాయతలకు దూరమై కష్టాలను ఎవరికీ చెప్పుకోలేక వారిలో వారే మానసిక ఆందోళనకు గురవుతున్నారు. విద్యార్థులకు మానసిక ఉత్సాహంగా ఉంటేనే వారిలో స ృజనాత్మకత పెరుగుతుంది. కానీ దీనికి భిన్నంగా నేటి విద్యావ్యవస్థ తయారయింది. దీనికి విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వత్తాసు పలకడంతో కార్పొరేట్ విద్యా సంస్థల ఆగడాలకు హద్దు లేకుండా పోతోంది. ఉమ్మడి క ృష్ణా?జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

**తల్లిదండ్రుల ఆలోచన ద ృక్పథం మారాలి**

భాష, వేషధారణ, విహార వినోదాల పేరుతో పాశ్చాత్య పోకడలను అనుసరిస్తున్న నేటి తరం తల్లిదండ్రులు ఆయా దేశాల్లో పిల్లలకు చదువు, కెరీర్‌కు సంబంధించిన విషయంలో ఎలాంటి స్వేచ్ఛనిస్తున్నారో అనే విషయంలో మాత్రం ఆ విధంగా ఆలోచించడం లేదు. పాశ్చాత్య దేశాలలో పిల్లలకు కనీస వయస్సు వస్తే వారి సొంత ఆలోచనలకు విలువనిస్తారు. కానీ మన దేశంలో ముప్పై ఏళ్లు వచ్చినా తల్లిదండ్రులు చెప్పినట్టే నడుచుకోవాలి. వారు చెప్పిన కోర్సులే చదవాలి, వారు చెప్పిన ఆటలే ఆడాలి. మరి అలాంటప్పుడు పిల్లలు పనికిరాలేరంటే ఎలా? పిల్లలకు నచ్చిన రంగంలోకి అడుగులేసే స్వేచ్ఛనిచ్చినప్పుడే కదా.. వారి లోటుపాట్లు గురించి ప్రశ్నించే హక్కు ఉండేదని పలువురు నిపుణులు చెబుతున్నారు. తల్లిదండ్రులు పిల్లల విషయంలో ఇతరులతో పోలికలు మానుకుని వారికి నచ్చిన రంగంలో ప్రోత్సహిస్తే అనుకున్న విజయాలు సాధించడానికి దోహపడేవారవుతారని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ విషయంపై నేటి తరం తల్లిదండ్రులు కచ్చితంగా ఆలోచించాల్సి అవసరం ఎంతైనా ఉంది.

## అమ్మ కడుపు 'కోత'

జిల్లాలోని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ధనార్జనే ధ్యేయంగా సిజేరియన్లు చేస్తున్నాయి. సాధారణ ప్రసవానికి వీలున్నప్పటికీ కాసుల కోసం గర్భిణీల కడుపు కోస్తున్నారు. ఉమ్మనీరు తక్కువగా ఉందని, బిడ్డ అడ్డంగా తిరిగిందని, గుండె వేగంగా కొట్టుకోట్లోందని గర్భిణీలను, వారి కుటుంబ సభ్యులను భయపెడుతున్నారు. దీంతో వారు శస్త్రచికిత్సకు అంగీకరిస్తున్నారు. కొందరు తల్లిదండ్రులు మాత్రం మంచి ముహూర్తాలు చూసుకుని కోరుంది సిజేరియన్ చేయాలని వైద్యులపై ఒత్తిడి తెస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం లేక చాలామంది గర్భిణీలు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా అవసరం లేకపోయినా వారికి ఆపరేషన్లు చేసేస్తున్నారు. మరోవైపు జిల్లాలో ఆడపిల్లల జననాల సంఖ్య తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తోంది. స్కానింగ్ సెంటర్లలో ఏమైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు ద ృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**జిల్లాలో ఇదీ పరిస్థితి..** జిల్లాలో 2024–2025 ఏడాదికి సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో 28,993 ప్రసవాలు జరిగాయి. ఇందులో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 10,289, ప్రైవేటు ఆసుపత్రుల్లో 18,704 నిర్వహించారు. సాధారణ ప్రసవాలకు సంబంధించి ప్రభుత్వాసుపత్రుల్లో 4,717 (46శాతం), ప్రైవేటులో కేవలం 2,466 (13శాతం) మాత్రమే జరిగాయి. సిజేరియన్లకు సంబంధించి ప్రభుత్వాసుపత్రుల్లో 5,605 (54శాతం), ప్రైవేటు ఆసుపత్రుల్లో 16,058 (87శాతం) నిర్వహించారు. సకల సదుపాయాలు, ఎంతో నిషా?తులైన వైద్యులు అందుబాటులో ఉండే ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక శాతం సాధారణ ప్రసవాలు జరగాల్సి ఉంది. కానీ, కాసుల కోసం సిజేరియన్లు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేట్ ఆసుపత్రులకు వచ్చే గర్భిణులను, వారి సహాయకులను ముందుగానే వైద్యులు సిజేరియన్ కోసం మానసికంగా సిద్ధం చేస్తున్నారు. కడుపులో బిడ్డ అడ్డం తిరిగిందనో.. లేదా ఆపరేషన్ చేయకపోతే తల్లి, బిడ్డ ప్రాణాలకు ప్రమాదకరమనో...ఇలా భయపెడుతూ ఆపరేషన్ చేసి మరీ ప్రసవాలు కానిచ్చేస్తున్నారు. సాధారణ ప్రసవానికి కేవలం రూ. 15వేలు మాత్రమే వసూలు చేస్తే, అదే సిజేరియన్ చేస్తే రూ. 50వేల నుంచి రూ.80వేల వరకు రోగులకు ఖర్చవుతుంది. భయంతోనో, వైద్యునిపై నమ్మకంతోనో, అధిక శాతం ఇటువంటి ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. అలాగే, కొందరు తల్లిదండ్రులు ముందుగానే ముహూర్తాలు నిర?యించుకుని, ఆ సమయంలోనే ఆపరేషన్ చేయాలని వైద్యులపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో వైద్యులు సిజేరియన్ చేసి శిశువులను బయటకు తీస్తున్నారు. అదే విధంగా కొందరు ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆర్ఎంపీలు కమీషన్లకు ఆశ పడి గర్భిణులను ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకువెళుతున్నారు. దీంతో ఎక్కువ ప్రసవాలు సిజేరియన్ పద్ధతిలోనే జరుగుతున్నాయి.

**ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకమేదీ?** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇంచుమించుగా సగానికి సగం ప్రసవాలు సాధారణంగానే జరుగుతున్నాయి. పేదలు, సామాన్యులు, అలాగే క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నవారు ప్రసవాల కోసం ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. అటువంటి కేసుల్లో కూడా సగం ప్రసవాలు సాధారణ పద్ధతిలోనే జరుగుతుండడం విశేషం. అయినా సరే అధిక శాతం ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. దీనికి ప్రభుత్వ ఆసుపత్రుల సేవలపై నమ్మకం లేకపోవడమే కారణం అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై అధికారులు ద ృష్టి సారించి, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. గ్రామాలు, పట్టణాల్లో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు నమోదు చేస్తున్న గర్భిణుల డేటాను జిల్లా కేంద్ర ఆసుపత్రి, సీహెచ్‌సీలు, జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి కార్యాలయాలతో అనుసంధానించి, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. సాధారణ ప్రసవాల గురించి, వైద్యులు అందించే సేవలపై ప్రజలకు పూర్తిగా తెలియజేసి, వారిలో నమ్మకం కలిగిస్తే, రానున్న రోజుల్లో ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది. ఈ దిశగా అధికారులు, నాయకులు, స్వఛ్ఛంద సంస్థలు క ృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**తగ్గుతున్న ఆడపిల్లల జననాలు..** జిల్లాలో గత ఏడాది ఆడపిల్లల జననాల సంఖ్య తక్కువగా నమోదైంది. 2024–25 సంవత్సరానికి గాను మగపిల్లలు 15,457 మంది, ఆడపిల్లలు 13,536 మంది జన్మించారు. అంటే ఆడ శిశువులు 1921 తక్కువగా ఉన్నాయి. సుమారు 9 శాతం తక్కువగా నమోదైంది. ఒక దశాబ్ద కాలంపాటు ఈ సంఖ్య ఇలాగే కొనసాగితే రానున్న తరానికి ఇబ్బందులు తప్పవు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆడపిల్లల కోసం ప్రత్యేక పథకాలను ప్రకటిస్తూ 'బేటీ బచావో...బేటీ పడావో' అంటుంటే, జిల్లాలో మాత్రం ఆడశిశువుల జననాలు తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తోంది. దీనికి గల కారణాలను అధికారులు విశ్లేషించాలని, స్కానింగ్ కేంద్రాల్లో ఏమైనా లింగనిర్ధారణ పరీక్షలు చేస్తున్నారా? అన్నది తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఫల రాజుకు కష్టాలు

వచ్చినా మార్కెట్లో మామిడి కాయలు అంతగా కనిపించడం లేదు. రాష్ట్రంలో మొత్తం 3లక్షల ఎకరాలు, ఉమ్మడి జిల్లాలో 24,584 ఎకరాల విస్తీర?ంలో మామిడి సాగవుతోంది. సూర్యాపేట జిల్లాలో 11,460, యాదాద్రి జిల్లాలో 10,874, నల్లగొండ జిల్లాలో 2,250 ఎకరాల్లో మామిడి సాగవుతోంది. ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా బంగినపల్లి రకం 95శాతం సాగవుతోంది. దశేరి, హిమాయత్, కేసరి, మల్లిక అనే రకాలను తినడానికి, జ్యూస్ రకాలు, చెరుకురసాలు, చిన్న, పెద్ద రసాలు, పచ్చళ్లకు జలాల్, నీలం, తెల్లగులాబి రకాలు సాగవుతున్నాయి.

**ఈ ఏడాది గడ్డుకాలం** రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ మామిడికి ప్రసిద్ధి. ఈ ప్రాంతంలో పండిన బంగినపల్లి మామిడిని బాద్‌షా అని పిలుస్తారు. ఈ ప్రాంతం నుంచే అధికంగా మామిడి అరబ్ దేశాలకు ఎగుమతి అవుతోం ది. ఉమ్మడి జిల్లాలో సైతం బంగినపల్లి అధికంగా సాగవుతోంది. ఈ ఏడాది ఆశించి న స్థాయిలో దిగుబడులు రాక రైతులు నష్టాలపాలయ్యారు. వేసవిలో సాధారణం గా మార్చి నెల వచ్చిందంటే మామిడి రాక మొదలవుతుంది. ఈ సారి మాత్రం ఏప్రిల్ నెల ముగుస్తున్నా ఆశించిన స్థాయిలో మార్కెట్లో ఈ పండ్లు కనిపించడం లేదు. ఈ ఏడాది మామిడికి గడ్డుకాలంగా నిలిచింది. మామిడిలో జనవరిలో పూత దశకు వస్తుం ది. ఈ సారి మాత్రం ఫిబ్రవరిలో పూత వచ్చింది. మార్చి వరకు మంచు కురవడం తో పూత దశలో తేనె మంచు పురుగు, బూడిద తెగులు కాయలకు ఆశించి తీవ్ర నష్టాన్ని కలిగించినట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సాధారణంగా మామిడిలో ఎకరానికి 5–6టన్నులు దిగుబడి వస్తుంది. ఈ ఏడాది 2–3టన్నులకు మించి దిగుబడి రాలేదు. మామిడి యజమాన్యం లో సమస్యలు, నీటి కొరత, తోట లు సుమారు 20 ఏళ్ల క్రితం పెట్టినవి అధికంగా ఉండటంతో వాతావరణాన్ని తట్టుకోలేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. ఈ వేసవిలో అధిక ఉష్ో?గ్రతలు, అతి వేగం గా వీచే ఈదురు గాలులకు పిందె దశ నుంచి కాయ సైజ్‌కు వచ్చాక కూడా రాలిపోవడం, వాతావరణంలో మార్పులను సకాలంలో గుర్తించకపోవడం ప్రధాన సమస్యగా రైతులు పేర్కొంటున్నారు. దిగుబడులు లేక పెట్టిన పెట్టుబడులు చేతికి రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ధర లేక** ప్రతి ఏటా దిగుబడులు తగ్గుతు వస్తున్నాయి..అయినా మామిడికి మార్కెట్లో ధరలు పలకడంతో కొంత మేరకు రైతులకు గిట్టుబాటు అయింది.. ప్రస్తుతం మార్కెట్లో మామిడి కాయలు పెద్ద మొత్తంలో రాక పోయినా ధర లేకుండా పోయింది..పోయిన ఏడాది కిలో రూ.150ల వరకు ధర ఉండగా నేడు కాయలు పరిమాణాన్ని అనుసరించి వంద రూపాయలకు కిలోన్నర వరకు మామిడి కాయలు విక్రయిస్తున్నారు.. మామిడి గిరాకీ లేకపోవడంతో ధర పెరగడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. కిలోకు రూ. 30–40 మాత్రమే గిట్టుబాటు కావడంతో మిగులు బాటు ఉండటం లేదని రైతులు చెపుతున్నారు. ఐదేళ్లుగా మామిడి సాగులో సమస్యలు:నరేష్, ఉద్యానవన శాస్త్రవేత్త, క ృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి, సూర్యాపేట జిల్లా మామిడి తోటల్లో ఐదేళ్లుగా దిగుబడులు పడిపోతున్నాయి. వాతావరణంలో సమూల మార్పులు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అధిక ఉష్ో?గ్రతలు, పూత ఆలస్యంగా రావడం, మంచు కురవడంతో తేనె మంచు పురుగు, బూడిద తెగులు ఆశించి పంటకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. చాలా వరకు తెగుళ్లను సకాలంలో గుర్తించి సమగ్ర యాజమాన్య చర్యలు చేపట్టకపోవడం, ముదురు తోటలు అధికంగా ఉండటంతో తెగుళ్లను సమర్థంగా తట్టుకోలేక దిగుబడులపై ప్రభావం పడుతోంది.

కాయలు చాలా ఆలస్యంగా వచ్చాయి: ఏనిక అనిల్‌కుమార్, వినియోగదారుడు, మిర్యాలగూడ నాకు మామిడి పండ్లు అంటే చాలా ఇష్టం. వేసవి వచ్చిదంటే చాలు రకరకాల పండ్లు తినే వాడిని. ఏటా మార్చి వచ్చిందంటే కాయలు మార్కెట్లో కనిపించేవి. ఈ సారి కాయ చాలా ఆలస్యంగా ఏప్రిల్ మొదటి వారంలో అరకొరగా వచ్చాయి. కాయ పరిమాణం, నాణ్యతలో చాలా తేడాలు ఉన్నాయి. ధర లేకున్నా, రుచిలో తేడా ఉంది.

**మామిడికి డిమాండ్ లేదు: షకీర్ మహ్మద్, వ్యాపారి, మిర్యాలగూడ**

ఏటా వేసవి మొదలు జూన్ వరకు మామిడి కాయలకు చాలా డిమాండ్ ఉండేది. ఈ సారి మాత్రం ఏప్రిల్‌లో మార్కెట్‌కు కాయలు వచ్చాయి. గత ఏడాది మంచి కాయలకు కిలో రూ.150 వరకు ధర ఉంది. ప్రస్తుతం రూ.100కు కిలోన్నర వరకు విక్రయిస్తున్నాం. అయినా పెద్దగా గిరాకీ లేదు. రైతుల వద్ద నుంచి రూ.40 వరకు కొనుగోలు చేస్తున్నాం. పెద్దగా నాణ్యత ఉండటం లేదు. ఎండలు అధికంగా ఉండటంతో మామిడి వినియోగం కూడా తగ్గింది.

## వీరయ్యకు కన్నీటి వీడ్కోలు

ఒంగోలులో మంగళవారం రాత్రి దారుణ హత్యకు గురైన టీడీపీ ముఖ్యనేత, నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్యచౌదరికి టీడీపీ శ్రేణులు, ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు. బుధవారం సాయంత్రం ఆయన అంత్యక్రియలు స్వగ్రామమైన అమ్మన బ్రోలులో జరిగాయి. స్వయంగా టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చి వీరయ్యచౌదరి భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రాంతంలో హెలికాప్టర్‌లో జిల్లాకు సీఎం చేరుకున్నారు. చదలవాడ సమీపంలోని హెలిప్యాడ్ వద్ద దిగి అక్కడి నుంచి కాన్వాయ్‌లో అమ్మనబ్రోలు చేరారు. స్థానిక ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ ప్రాథమికంగా హత్యకు సంబంధించిన అంశాలను బస్సులో సీఎం ద ృష్టికి తీసుకెళ్లారు. ముందుగానే అక్కడకు చేరిన మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా నాయకులను కూడా హత్య గురించి చంద్రబాబు వాకబు చేశారు. పోలీసు అధికారులతో మాట్లాడి పలు విషయాలను తెలుసుకున్నారు. అనంతరం నేరుగా వీరయ్యచౌదరి నివాసానికి చేరుకొని ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. వీరయ్య భార్య, కుమారుడు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని వారిని ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి వీరయ్య చౌదరి చేసిన సేవలను కొనియాడారు. ఇలా క్రూరంగా ఆయన్ను హత్య చేయడం తనను కలిచివేసిందన్నారు. ఇలాంటి హత్యా రాజకీయాలతో గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం వణికిపోయిందన్నారు. టీడీపీ పాలనలో అలాంటి పరిస్థితికి తావులేదన్నారు. హంతకులు ఎక్కడ ఉన్నా పట్టుకొని కఠినంగా శిక్షించి వీరయ్యచౌదరి ఆత్మకు శాంతి చేకూర్చుతామన్నారు.

**మధ్యాహ్నం పోస్టుమార్టం పూర్తి** ఒంగోలులో మంగళవారం రాత్రి హత్య అనంతరం వీరయ్యచౌదరి మ ృతదేహాన్ని స్థానిక రిమ్స్ మార్చురీలో ఉంచగా బుధవారం 12గంటల ప్రాంతంలో పోస్టుమార్టం నిర్వహించారు. ఆ సమయంలో రాష్ట్రమంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఎమ్మెల్యేలు బీఎన్ విజయ్‌కుమార్, దామచర్ల జనార్దన్, అశోక్‌రెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ తదితరులు అస్పత్రికి చేరుకున్నారు. అనంతరం మ ృతదేహాన్ని స్వగ్రామమైన అమ్మనబ్రోలు తరలించారు. తొలుత ఎంపీ మాగుంట కార్యాలయంలో వారు భేటీ అయి వీరయ్య హత్య, తదంతర పరిణామాలపై చర్చించారు. అలాగే బుధవారం జరగాల్సిన డీఆర్సీ సమావేశాన్ని రద్దు చేసుకొని అమ్మనబ్రోలు వెళ్లి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

**అమ్మనబ్రోలుకు తరలివచ్చిన టీడీపీ శ్రేణులు, అభిమానులు** అమ్మనబ్రోలుకు వీరయ్య చౌదరి భౌతికకాయం మధ్యాహ్న సమయంలో చేరగా వేలాదిగా టీడీపీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చారు. దీంతో గ్రామం జనసంద్రంగా మారింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వచ్చిన సమయంలోనూ జనంతో కిటకిటలాడింది. కడసారి తమ నాయకుడిని చూసేందుకు ప్రజానీకం తరలిరావడంతోపాటు అంతిమయాత్రలో పాల్గొన్నారు. అంతిమయాత్రలో రాష్ట్రమంత్రులు, టీడీపీ కీలక నేతలతోపాటు వీరయ్య చౌదరి సమీప బంధువైన పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ఈదర మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఈ ఘటనపై ఆరా తీశారు. మోహన్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవడంతోపాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**నిలకడగా హరిబాబు ఆరోగ్యం** వీరయ్యచౌదరి దారుణ హత్యతో షాక్‌కు లోనై గుండెపోటుకు గురైన ఆయన మేనమామ, జడ్పీ మాజీ చైర్మన్ ఈదర హరిబాబు ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉంది. మంగళవారం రాత్రి రిమ్స్ వద్ద వీరయ్యచౌదరి మ ృతదేహాన్ని చూసి బోరున విలపించిన హరిబాబు ఆ వెంటనే అనారోగ్యానికి గురయ్యారు. ప్రైవేటు వైద్యశాలకు తరలించగా గుండెపోటు అని నిర్ధారించిన వైద్యులు తక్షణ చికిత్స చేశారు.

## భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఏపీ సీఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి, ఆయన భౌతికకాయం వద్ద పుష్పగుఛరే ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ, పర్యాటకులపై జరిగిన ఈ ఉగ్రదాడి అత్యంత హేయమైనదని, దీనిని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఉందని, ఇలాంటి ఉగ్రవాద చర్యలు భారతదేశాన్ని ఏమీ చేయలేవని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని నిర్మూలించి, అభివ ృద్ధి వైపు నడిపిస్తున్న తరుణంలో ఈ దాడి జరగడం అత్యంత బాధాకరమని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. శాంతియుత వాతావరణానికి భంగం కలిగించే ఇలాంటి ప్రయత్నాలను ఉపేక్షించరాదని అన్నారు. ఈ దురద ృష్టకర ఘటనలో రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారని ముఖ్యమంత్రి తెలిపారు. మ ృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించిన ఆయన, ఇరు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామని వెల్లడించారు. బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇటువంటి క్లిష్ట సమయంలో దేశమంతా ఐక్యంగా నిలబడి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి సంపూర? మద్దతు ప్రకటించాలని ఆయన పిలుపునిచ్చారు. దాడిలో మ ృతి చెందిన వారి కుటుంబాలకు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు మ ృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కశ్మీర్ భారతదేశంలో అంతరాగేమని, ఎంతో సుందరమైన, కీలకమైన ప్రాంతమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇటీవల అక్కడ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేశారని, ఉగ్రవాదాన్ని నిర్మూలించి అభివ ృద్ధికి శ్రీకారం చుడుతున్న తరుణంలో ఈ దాడి జరగడం అత్యంత విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యను దేశంలోని ప్రతి పౌరుడు ముక్తకంఠంతో ఖండించాలని సూచించారు. ఇటువంటి దాడులతో భారతదేశాన్ని ఏమీ చేయలేరని, దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వం ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఉగ్రవాదుల ప్రయత్నాలు వారి అవివేకాన్ని తెలియజేస్తున్నాయే తప్ప, దేశాన్ని బలహీనపరచలేవని స్పష్టం చేశారు. దేశ సమగ్రతకు, సుస్థిరతకు భంగం కలిగించే ఎటువంటి శక్తులనైనా దీటుగా ఎదుర్కొంటామని ఆయన హెచ్చరించారు. ఈ కష్టకాలంలో జాతి యావత్తు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు సంఘీభావం తెలపాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. దేశ భద్రత, సమగ్రత విషయంలో అందరూ ఒకే మాటపై నిలవాలని, ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. సరిహద్దుల్లో అప్రమత్తత అవసరమని, అనుమానిత వ్యక్తులపై నిఘా ఉంచాలని సూచించారు. మ ృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఉగ్రవాదంపై పోరాటంలో కేంద్రానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

## సుందర్ రాజ్ యాదవ్ కూతురు వివాహ మహోత్సవానికి హాజరు

### ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



**హనుమకొండ టౌన్: ఏప్రిల్ 23 ( పల్లె వెలుగు )** కాకతీయ పట్టణాభివ ృద్ధి సంస్థ వరంగల్ (కుడా) మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ గారి కూతురు అంజలి రాజ్ – సాహిత్ కుమార్ ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ హాజరై నూతన వధూవరులను బీసీ సంఘం రాష్ట్ర నాయకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ తో కలిసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి గ్రేటర్ వరంగల్ ఉపాధ్యక్షులు గూడూరు నరేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నగేష్, జిల్లా నాయకులు ప్రణయ్, గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ తో పలువురు న్యాయవాదులు, సామాజిక ఉద్యమకారులు, రాజకీయ పార్టీల నాయకులు పలు విషయాలపై, ప్రజా సమస్యలపై చర్చించి ముచ్చటించారు. రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బలమైన వేదికను తయారు చేస్తున్న డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యను పలువురు అభినందించారు. సంస్థలో చేరడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. త్వరలో గ్రేటర్ వరంగల్ పరిధిలో కార్యక్రమం నిర్వహించి విద్యావంతులను, మేధావులను ఆహ్వానిస్తామని తెలిపారు.

## ఉగ్రవాద దాడిలో మరణించిన కుటుంబానికి 50 లక్షలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామర కిరణ్




**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 23( పల్లె వెలుగు** –తాడ్వాయి మండలంలో జమ్మూ కాశ్మీర్ లో ప్రముఖ టూరిస్ట్ స్పాట్ పహల్ గామ్ లో ఉగ్రవాదులు విచక్షణారహితంగా మంగళవారం మధ్యాహ్నం కాల్చి చంపడాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ తీవ్రంగా ఖండించారు. మరణించిన ప్రతి ఒక్క కుటుంబానికి 50 లక్షల ఎగ్జిబిషన్ చెల్లించాలని, ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, తీవ్ర గాయాల పాలై మ ృత్తితో పోరాడుతున్న వారికి ఆధునిక వైద్యం అందించాలని వారు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గాం టేకింగ్ కు వెళ్లిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, తమిళనాడు, ఒడిస్సా, మహారాష్ట్ర కరా?టక వివిధ రాష్ట్రాలకు చెందిన పర్యాటకుల టూరిస్టులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 30 మందిని హతమార్చడం చాలా బాధాకరం అన్నారు. ఫిబ్రవరిలో వివాహం చేసుకున్న ఉత్తరప్రదేశ్ చెందిన యువకుడు జమ్మూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడిలో మరణించాడని, హైదరాబాద్ కు చెందిన, విశాఖపట్నం కు చెందిన వారు కూడా ఉండడం చాలా బాధాకరం అన్నారు. తప్పించుకోవడానికి పారిపోతున్న వెంటాడి కాల్చి చంపినట్లు తెలిసిందని ఆయన ఆవేదన చెందారు. బిజెపి దేశంలో కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుంది అని ఆయన మండిపడ్డారు. ఏది ఏమైనా మ ృతి చెందిన కుటుంబానికి 50 లక్షల ఎక్స్రియో కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామ బీ ఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోలే అశోక్ తమ్ముడు పెద్దనాన్న కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,వారికి శుభాకాంక్షలు తెలియజేసిన కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నాయకులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## కాశ్మీర్లో ఉగ్రదాడిపై.. తాడ్వాయి లో కొవ్వొత్తుల, నిరసన ర్యాలీ



**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 23( పల్లె వెలుగు )** తాడ్వాయి మండలంలో జమ్ము కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై యావత్ దేశం భగ్గుమంది. అందులో భాగంగా బుధవారం సాయంత్రం బిజెపి మండల అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, బిజెపి నాయకులు, యూత్ నాయకులు గ్రామస్తులు, పోలీస్ శాఖ అధికారులు కూడా తెలియజేస్తూ ర్యాలీ చేపట్టారు. అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులపై ప్రతికాలం తీర్చుకోవాలని నినాదాలు చేశారు. టెర్రర్ అటాక్ ను అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఖండించారు. మ ృతుల కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేశారు. భారత ఐక్యతను ఉగ్రవాదం విఛిన్నం చేయలేదన్నారు. మనం దీనిని అధిగమిద్దామని.. కలిసి, మనం కోలుకుందామని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి శ్రేణులు, యూత్ నాయకులు, పోలీసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి మెట్లకు మ్యాపింగ్ చేసి లాగిన్ ఇవ్వాలి

## కూలీలకు సౌకర్యాలు లేవు
## వేతనాలను చెల్లించాలి
## ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం



**కొత్తపల్లి పల్లె వెలుగు** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు టెంట్లు మంచినీళ్లు మెడికల్ కిట్లు అందుబాటులో ఉండాలని, కూలీలకు వేతనాలు చెల్లించాలనీ మరియు ఆన్లైన్ మాస్టర్ వేసే లాగిన్ ఫీల్డ్ అసిస్టెంట్లకు మాత్రమే ఇస్తే అన్ని గ్రూపులకు ఆన్లైన్ మాస్టర్ వేయటం ఆలస్యం అవుతుందని ఉపాధి మేట్లను మ్యాపింగ్ చేసి లాగిన్ ఇవ్వాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు డిమాండ్ చేశారు బుధవారం చిన్న గుమ్మడాపురం గ్రామంలో ఉపాధి పనుల వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న గుమ్మడాపురం పెద్ద గుమ్మడాపురం సింగరాజుపల్లి మూడు గ్రామాలు కలిసి ఒకే ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ని తాత్కాలికంగా తొలగించారు గ్రామపంచాయతీలో కొంతమంది మేట్లకు మాత్రమే మ్యాపింగ్ చేసే ఆన్లైన్ మాస్టర్ వేయడానికి లాగిన్ ఇచ్చారు చిన్న గుమ్మడాపురం గ్రామంలో చిన్న స్వాములు మేటికి మాత్రం లాగిన్ ఇవ్వడం లేదు ఆ గ్రామంలో పనిచేస్తున్న కూలీలకు ఆన్లైన్ మాస్టర్ వేయడానికి సింగరాజు పల్లి నుండి రావడానికి ఆలస్యం అవుతుందని రెండవసారి ఫోటోకి మధ్యాహ్నం సమయం పడుతుంది ఎండలు విపరీతంగా ఉన్న ఉపాధి కూలీలకు టెంట్లు గానీ మెడికల్ కిట్లు గాని మంచినీళ్లు గాని అందుబాటులో లేవు ఉపాధి కూలీలకు వడదెబ్బ తగిలితే ఎవరు బాధ్యత వహిస్తారని విమర్శించారు ఒకపక్క జిల్లా అధికారులు 11 గంటల లోపే ఉపాధి పనులు ముగించాలని చెప్తుంటే మేట్లకు మాస్టర్ లాగిన్ ఇవ్వకపోవడం వల్ల మధ్యాహ్నం వరకు పనిచేయవలసి వస్తుంది చేసిన పనులకు వారం వారం సక్రమంగా వేతనాలు చెల్లించాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్పష్టంగా చెప్తున్నా ఈ చట్టాన్ని అమలు జరపడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు ఇప్పటికైనా ఉపాధి మేట్లందరికి మేట్ మ్యాపింగ్ చేసి లాగిన్ లు ఇచ్చి 11 గంటల లోపే ఉపాధి పనులు ముగించేలాగా చర్యలు చేపట్టాలని పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జ్ఞాన సూర్యుడు చిన్న స్వామి సంసోన్ లలితమ్మ ఎర్రన్న రోజమ్మ దైవ జ్ఞానం సుజాత మునేంద్ర తదితరులు పాల్గొన్నారు

# త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోండి



## పాణ్యం ఎమ్మెల్యే గౌరి చరిత రెడ్డి

**కర్నూలు పల్లె వెలుగు** .....పంప్ హౌస్ ను ఆకస్మిక తనిఖీ చేసి,ప్రజలకు వేసవి లో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అర్బన్ వార్డ్ లలో కొన్ని రోజుల నుండి త్రాగు నీరు రానందున అధికారుల నిర్లక్ష్యం పై మండిపడ్డ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ పరిధిలోనీ 16 వార్డ్ లలో గత కొన్ని రోజులుగా త్రాగు నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బంది పడడం వలన ఎమ్మెల్యే ద ృష్టికి రావడం తో ఈరోజు అశోక్ నగర్ పంప్ హౌస్ మరియు మునగలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నీ ఆకస్మికంగా తనిఖీ చేసి వేసవికాలం లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి,త్రాగు నీటీ సరఫరా లో ఇబ్బంది లేకుండా చూడాలని,త్రాగు నీటి సరఫరా సమయాన్ని పెంచాలనీ పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి



తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం, ఈ.డి. జగన్ బెయిలనురద్దుచేసి తక్షణమే జైలుకు వంపాలి.

## కుడా ఛైర్మన్, తెలుగుదేశం
## పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
## సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు పల్లె వెలుగు...**ప్రజల సొమ్మును దోచేసిన ఆర్థిక ఉగ్రవాధి వై.యస్. జగన్మోహన్రెడ్డికి మంజూరు జేసిన బెయిల్ను రద్దు చేసి తక్షణమే జైలుకు పంపాలనీ కుడా ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ రోజు పత్రికల వారితో మాట్లాడుతూ జగన్ అధికారముందనీ ప్రజలనే కాక అటు ప్రభుత్వ అధికారులను ఎన్నో ఇబ్బందులకు గురిచేసి వారిచేత చేయకూడని చట్ట వ్యతిరేక పనులను చేయించి వారి నుండి కోట్లాది రూపాయలను కాజేసిన ఇప్పటికీ బెయిల్ పై బయట ఉన్నటువంటి ఆర్థిక నేరగాడనీ, అలాంటి వాడి మెప్పు కోసం కొంతమంది ఐ.ఎ.యస్, ఐ.పి.యస్. అధికారులు జగన్ చెప్పినదానికల్లా తోక ఊపి ఈరోజు వారుకూడా న్యాయస్థానాల చుట్టూ తిరుగాల్సిన దుస్థితి ఏర్పడిందనీ అన్నారు. ముఖ్యంగా జగన్ అధికారంలో ఉండగా వారి పార్టీ నాయకులు, అప్పటి మంత్రులు చెప్పినదానికల్లా సరేనంటూ విచక్షణ కోల్పోయి ముఖ్యమంత్రి మెప్పుకోసం, మంత్రుల మెప్పుకోసం చేయకూడని పనులు చేస్తూ ప్రజలసొమ్మును వారికి దోచిపెట్టి, ఈ రోజు వారు చట్టం ద ృష్టిలో ద్రోహులుగా నిలబడాల్సిన దుస్థితి వారికి ఏర్పడిందన్నారు. జగన్ దగ్గర పనులు చేసిన ఎంతో మంది అధికారులు వారి ప్రమేయం లేకుండానే ద్రోహులుగా నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వై.యస్.ఆర్.సి.పి. హయాంలో మైనింగ్, మద్యం, ఇసుక, లిక్కర్ వంటి వాటిలో కోట్లాది రూపాయలు జగన్ ముట్టచెప్పడంలో వారి పాత్ర నేడు బయట పడటంతో వారు సిట్ అధికారుల ముందు ద్రోహులుగా నిలిచే పరిస్థితి ఏర్పడింది. గతంలో వై.యస్. ఆర్. దగ్గర పనిచేసినటువంటి ఐ.ఎ.యస్. అధికార శ్రీలక్ష్మి ఏకంగా జైలుజీవితం గడిపి వచ్చారని. ఐ.ఎ.యస్.ఐ.పి.యస్. అధికారులు జగన్ చెప్పినదానికల్లా సరే అనకుండా ప్రజలకోసం పనిచేయాలని గతంలో ఎన్నో సార్లు తెలుగుదేశం పార్టీ చెప్పడం జరిగిందనీ, అయినా ఆనాడు వారు పెడచెవిన పెట్టారనీ, ఇప్పుడు అనుభవించాల్సి వచ్చిందనీ, మిమ్ములను ప్రోత్సాహించిన జగన్ మాత్రం కోట్లు గడించి ఎక్కడచూసినా ప్యాలెస్లు నిర్మించుకొని, విలాసవంతగా జీవిస్తూ, మిమ్ములను మాత్రం కోర్టుల చుట్టూ తిరిగేలా చేశారనీ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై నిందలు వేస్తూ పబ్బంగడుపుకొంటున్న జగన్, మాజీ మంత్రులు రోజా, అంబటి, ఆళ్లనానీ, లాంటి వారికి ఒకటే చెప్పదలుచుకున్నా మీ జగన్లా చంద్రబాబు ఏనాడు కక్షసాధింపులకు పాల్పడలేదని, మీరు చేసినటువంటి పాపాలు మిమ్ములను వెంటాడుతున్నాయన్న విషయాన్ని మర్చిపోవద్దు. ప్రజలు మీ ఘణకార్యాలను భరించలేకనే గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి



పార్టీలకు 164 సీట్లను కట్టబెట్టి మిమ్ములను నామరూపాలులేకుండా చేశారనీ ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నా. జగన్ జైలుగోడలకు అతి దగ్గరలో ఉన్నారనీ, ఏ సమయంలోనైనా లోపలికెళ్లడం ఖాయమనీ, ఇలాంటి వాడిని నమ్మి ఇంకా వెనకేసుకొని వస్తూ మాట్లాడుతున్న వై.సి.పి. వారికి ఒకటే విజ్ఞప్తిచేస్తున్నా మీరు జగన్ జైలుకెల్లే పరిస్థితి తెచ్చుకోకండి ఆత్మ విమర్ష చేసుకొని మసలుకొని ప్రజలకు చేరువకండి అని సలహా ఇస్తున్నా. జగన్మోహన్రెడ్డి రాష్ట్రంలో అల్లర్లు, గోడవలు చేసి అరాచకాలను స ృష్టించేందుకు కుట్రలు పన్నుచున్నందున ఇలాంటి వాడిని బయట తిరుగకుండా ఇ.డి. మరియు కేంద్రంలోని మొడి గారి ప్రభుత్వం తక్షణమే జగన్కు ఇచ్చిన బెయిల్ను రద్దు చేసి కటకటాల వెనక్కి పంపాలనీ తెలియజేశారు.

# ట్రాన్స్ జెండర్ల హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సు





**కర్నూలు పల్లె వెలుగు.....**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు /జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి ఆదేశాల మేరకు కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి బుధవారం న్యాయ సేవ సదన్ నందు ట్రాన్స్జెండర్ల హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ట్రాన్స్జెండర్ల ప్రయోజనం కోసం అందుబాటులో ఉన్న పథకాలు గురించి తెలియజేశారు. వారికి ఐడి కార్డ్స్ టిజి ఐడిల నేషనల్ పోర్టల్ లో అప్లై చేసుకొంటే వస్తాయని తెలిపారు. కొంతమంది ట్రాన్స్ జెండర్స్ తమకు ఐడి కార్డ్స్ మరియు రేషన్ కార్డులు లేవని జడ్జి ద ృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్డ్స్ లేనందువలన తమకు పింఛన్లు రావడం లేదని తెలిపారు. జడ్జిగారు వీరి సమస్యలను సంబంధిత అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం దివ్యాంగులు మరియు ట్రాన్స్ జెండర్స్ అండ్ సీనియర్ సిటిజన్ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్స్ కు ఉన్న వివిధ గవర్నమెంట్ పథకాల గురించి వారికి వివరించారు. ట్రాన్స్ జెండర్ల స్వయం ఉపాధి కల్పన కొరకు వివిధ బ్యాంకుల నుండి ఆన్లైన్ లో లోన్లు ఎలా తీసుకోవాలో వాటి గురించి కూడా వివరించారు. ఎస్సీ కార్పొరేషన్ లోన్ కావాలనుకున్నవారు ఈనెల 14.4. 2025 నుంచి వచ్చే నెల 13.5 2025 లోపల ఆన్లైన్ లో అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు వారికి సబ్సిడీ కూడా లభించును అని తెలిపారు. ప్యానల్ న్యాయవాది హేమలత మాట్లాడుతూ న్యాయ సహాయం లభించడంలో తోడ్పడుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్జెండర్ల లీడర్లు వీణా రెడ్డి, శ్రీవాణి, పావని, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు .

## 2025 పది పరీక్ష ఫలితాలలో 100% రిజల్ట్స్ సాధించిన మాస్టర్ పబ్లిక్ స్కూల్

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 23 .పల్లె వెలుగు ):** నంద్యాల నడిగడ్డలోని మాస్టర్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 2025 పది పరీక్ష ఫలితాలలో 100% ఫలితాలను సాధించడం జరిగిందని కరస్పాండెంట్ హలీమా తెలిపారు .ఈ సందర్భంగా హలీమా మాట్లాడుతూ ఎస్ పజిల్ 560 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలవగా, ఎస్ జుబేర్ 551, హెచ్ ప్రణవ్ 518, శశికాంత్ 514, మనిషా 511, కార్తిక 509, ధర్మ తేజ 503 మార్కులు సాధించారని, పబ్లిక్ పరీక్షకు హాజరైన ప్రతి ఒక్క విద్యార్థి 400లపైగా మార్కులు సాధించడం జరిగిందని స్కూల్లో పరీక్ష రాసిన అందరూ మంచి మార్కులతో పాస్ కావడం చాలా సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా విద్యార్థులందరికీ అభినందనలు, ఇందుకు క ృషి చేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ దస్తగిరి పర్ల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతిలో ప్రతిభను కనబరిచిన కేజీబీవీ విద్యార్థినిలు.

## విద్యార్థినీల ప్రతిభకు శుభాకాంక్షలు తెలిపిన ప్రిన్సిపల్ లక్ష్మీదేవి.



**మద్రిపాడు ఏప్రిల్ 23 పల్లె వెలుగు :** మద్రిపాడు మండల పరిధిలోని కేజీబీవి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీలు2024-2025సంవత్సరం కు గానూ పదవ తరగతి అభ్యసిస్తున్న విద్యార్థినిలు తమ ప్రతిభను చాటుకున్నారు. చట్టా వర్షిత అనే విద్యార్థిని 600 మార్కులకు గానూ 563మార్కులను సాధించి ప్రథమ స్థానంలో నిలువగా..ఎమ్ వి గౌతమి అనే విద్యార్థిని 600 మార్కులకు గానూ 559మార్కులకు సాధించి ద్వితీయ స్థానంలో నిలువగా సగిలి శరణ్య అనే విద్యార్థిని 600మార్కులకు గానూ 541సాధించి త ృతీయ స్థానంలో నిలిచిందని అదేవిదంగా విద్యాలయంలో పదవ తరగతి విద్యనభసస్తున్న 10మంది విద్యార్థినీలు 500 మార్కుల పైన సాధించడం సంతోషకరమని వారందరికీ వారందరికీ ఇవే మా శుభాకాంక్షలు అని పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీదేవి ఓ ప్రకటనలో తెలిపారు.

## టెన్త్ ఫలితాల్లో నందవరం మోడల్ స్కూల్ విద్యార్థుల హవా



**మద్రిపాడు ఏప్రిల్ 23 పల్లె వెలుగు :** బుధవారం నాడు వెలువడిన 2024 -25 సంవత్సరం పదవ తరగతి పరీక్షా ఫలితాలలోమద్రిపాడు మండల పరిధిలోని నందవరం ఏపీ ఆదర్శ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచినారు. ఆర్.అలహరి అనే విద్యార్థి 600 మార్కులకుగానూ 582 మార్కులు సాధించగా.. బత్తిన. మహిత 600మార్కులకు గానూ 581మార్కులు సాధించగా.. దుద్దుగుంట. రమ్య అనే విద్యార్థిని 600 మార్కులకు గానూ 580 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా వారిరువురిని ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ మరియు పాఠశాల సిబ్బంది ముమ్ముందు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉన్నతమైన భవిష్యత్తుకు పునాదులు వేసుకునే విధంగా ముందుకు సాగాలని వారిని అభినందించారు.

## ప్రొద్దుటూరు పారిశుద్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా.



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 23** పడకేసిన పారిశుద్యం నిర్లక్ష్యం వహిస్తున్న మునిసిపల్ సిబ్బంది పట్టించుకోని అధికారులు ప్రొద్దుటూరు పారిశుద్యం గాలికి చలనం లేని కూటమి ప్రభుత్వం ప్రొద్దుటూరు మున్సిపాలిటీ సున్నంబట్టి వీధిలో ఉన్న దౌరాగ్యే పారిశుధ్య దుస్థితి. అధికారుల పట్టణ పర్యవేక్షణకు లక్షల రూపాయల ఖర్చు, కానీ ఫలితం సూన్యం. ఇక్కడ నూతనంగా రోడ్డు మరియు కాలువలు నిర్మించాడానికి ఎన్ని సార్లు పిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు. నూతన రోడ్డు కాలువలు ఆలస్యమైనా కనీసం సకాలంలో పూడికలు మరియు చెత్త ఎత్తకుండా చోద్యం వహిస్తున్న మునిసిపల్ అధికారులు మరియు సిబ్బంది. ?తక్షణమే అధికారులు స్పందించి పారిశుధ్యాన్ని అదుపులో ఉంచాలని డిమాండ్ చేసారు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ బాషా.

## పదవ తరగతి ఫలితాలలో కర్నూలు జిల్లా శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

**కర్నూలు పల్లె వెలుగు.....**2024-2025 విద్యా సంవత్సరమునకు గాను నేడు వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కర్నూలు జిల్లాలో ఉన్న శ్రీ చైతన్య విద్యా సంస్థలు ప్రభంజనాన్ని స ృష్టించాయని ఆ విద్యా సంస్థల ఏజీఎం సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఏజీఎం సురేష్ మాట్లాడుతూ మొత్తం 600 మార్కులకు గాను కర్నూలు జిల్లాలో అత్యధిక మార్కులు 597/1, 596/4, 595/1, 594/3, 593/3, 592/4, 591/10 సాధించిన మా విద్యార్థులు 590 పైన మార్కులు 31 మంది సాధించారు, 580 పైన మార్కులు 123 మంది సాధించారు, 575 పైన మార్కులు 171 మంది సాధించారు, 550 పైన మార్కులు 373 మంది సాధించారు, 500 పైన మార్కులు 692 మంది సాధించారని ఆయన తెలిపారు. ఇంతటి అదుతేమైన ఫలితాలను సాధించుటకు కారణం ఉత్తమ క్రమ శిక్షణతో పాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడ సులువుగా అర్థమయ్యేట్లు పాఠాలు బోధించడమేనని చెప్పారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లి దండ్రులకు, క ృషి చేసిన ప్రిన్సిపల్ లకు, కోఆర్డినేటర్స్, డీన్స్కు, అధ్యాపక, ఆధ్యాపకేతర సిబ్బందికి శ్రీ చైతన్య కర్నూలు జిల్లా ఏజీఎం సురేష్ మరియు అర్.ఐ.లు క ృతజ్ఞతలు తెలిపారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని వైద్య సిబ్బందితో ఫైర్ సేఫ్టీ వీక్ లో భాగంగా మాక్ డ్రిల్

### ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,




**కర్నూలు పల్లె వెలుగు** ..కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని వైద్య సిబ్బందితో 21 నుండి 25 వరకు ఫైర్ సేఫ్టీ వీక్ సందర్భగా అందులో భాగంగా ఈ రోజు వైద్య సిబ్బందితో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో అగ్ని ప్రమాదము జరిగితే ఫైర్ యాక్సిడెంట్ జరిగినప్పుడు అగ్ని మాపక యంత్రాలు ఏ విధంగా ఉపయోగించాలి మరియు ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా సత్వర చర్యలు తీసుకోవడానికి హౌస్ సర్జన్స్ మరియు సెక్యూరిటీ, శానిటేషన్, నర్సింగ్ సిబ్బందితో ఈ రోజు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు.ఆసుపత్రిలోని ఫైర్ సేఫ్టీకి సంబంధించి వాటిపై వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేసిన అనంతరం అగ్ని ప్రమాదాలను నివారించే సమయంలో తగు జాగ్రత్తలను వివరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి %జూ=మీ%, డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, డా.కిరణ్ కుమార్, ఎస్పీఎం డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.అరుణ, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రిబాయి, హౌస్ సర్జన్స్, నర్సింగ్, శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాల అకాడమీ విద్యార్థులను అభినందించిన మంత్రి



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 23 .పల్లె వెలుగు ):సరిలేరు–మాకెవ్వరు'– అంటూ 100% ఉత్తీర?తతో, అత్యధిక మార్కులతో, సరికొత్త రికార్డులు స ృష్టించిన–బాల అకాడమీ పదవ తరగతి విద్యార్థులు విలువలతో కూడిన విలువైన విద్యను అందించడంలో ఎప్పుడు ముందుంటుంది మా బాల అకాడమీ విద్యా సంస్థ ఈ 2025 సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో హాజరైన 74 మంది ఉత్తీర?త సాధించారు అందులో 592 మార్కులతో షేక్. అఫియా మా పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది 588 మార్కులతో బి.మధు నాని ద్వితీయ స్థానంలో నిలిచాడు. అంతేకాకుండా 550 కి పైగా25 మంది విద్యార్థులు, 500 పైగా 45 మంది విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తీర?త సాధించారు.తెలుగులో 8 మంది, సోషల్ లో నలుగురు విద్యార్థులు,గణితం లో ముగ్గురు విద్యార్థులు, సైన్స్ లో ఒక విద్యార్థి 100/100, 99 మార్కులను హిందీలో నలుగురు,ఇంగ్లీష్ లో ఒకరు సాధించారు.ఈ సందరరేగా పాఠశాలలో విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులను అభినందించడం జరిగింది. ఇంతటి ఘన విజయం సాధించడానికి పాఠశాల అవలంబించిన విద్యా ప్రణాళిక, ప్రతి విద్యార్థి పై చూపించిన ప్రత్యేక శ్రద్ధ, ఎక్కువ మొత్తంలో పరీక్షలను నిర్వహించి వారిలో ధైర్యాన్ని నింపడం, ఇవన్నీ కూడా విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడానికి కారణమయ్యాయని పాఠశాల కరెస్పాండెంట్ ఎం.జి. వి. రవీంద్రనాథ్ , ప్రిన్సిపల్ మాధవీలత తెలియజేశారు. అలాగే మా పూర్వపు విద్యార్థులు జె.మనోహర్ 436/440 స్టేట్ టాపర్ , షేక్.



రంషియా434/440,సి. సాయి హర్షిత 463/470 మార్కులతో నంద్యాల లోనే రికార్డు స ృష్టించడం జరిగిందని తెలియజేశారు.విద్యార్థులు మాట్లాడుతూ ప్రతి క్షణం అండగా నిలిచి, ధైర్యాన్ని నింపి ఇంతటి ఘనవిజయాన్ని సాధించడానికి మా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రోత్సహించారని తెలియజేశారు. సామాన్య ప్రతిభ గల విద్యార్థులు కూడా అసామాన్య మార్కులతో ఇంతటి ఘనవిజయాన్ని సాధించినందుకు మంత్రి ఫరూక్ మా విద్యార్థులకు ప్రత్యేక అభినందనలను తెలియజేశారు.

## పదవ తరగతి పరీక్షల్లో మండలం ఫస్ట్ సాధించిన చైతన్య భారతి పబ్లిక్ స్కూల్ విద్యార్థిని.



పల్లె వెలుగు /చాగలమర్రి న్యూస్ చాగలమర్రిలోని చైతన్య భారతి పబ్లిక్ స్కూల్ నందు విద్యను అభ్యసించిన పొన్నంపల్లి అంబికా శ్రీ పదవ తరగతి ఫలితాల్లో మండలం ఫస్ట్ విజేతగా 584/600 మార్కులతో ఘన విజయం సాధించింది. ఈ అమ్మాయి చాగలమర్రి మండలం గొడుగునూరు గ్రామానికి చెందిన పొన్నంపల్లి చంద్ర మౌళి,రాఘవి దంపతుల కుమార్తె. ఈ అమ్మాయి తండ్రి చంద్రమౌళి , చాగలమర్రి లోని చైతన్య భారతి స్కూల్ నందు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. వారి యొక్క క్రమశిక్షణ, పాఠశాల ఉపాధ్యాయుల చదువుతోనే అంబికా శ్రీ అనే అమ్మాయి ఈనాడు మండలంలోనే మొదటి ర్యాంకు సాధించి విజేతగా నిలిచిందని, అందుకు తమకు ఎంతో గర్వంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ పొన్నంపల్లి మల్లికార్జునరావు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయినీ , ఉపాధ్యాయులు మండల ఫస్ట్ ర్యాంకు సాధించిన అమ్మాయిని అభినందించడం జరిగింది.

## కాశ్మీర్లో హిందువులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి -విశ్వ హిందూ పరిషత్




నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 23 . పల్లె వెలుగు ):ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో పర్యాటకులపై తీవ్రవాదులు దాడి చేసి మతం చూసి కాల్చి చంపిన సంఘటనతో దేశమంతా దిగ్గ్రారేతి చెందింది. ఈ సంఘటనకు నిరసనగా దేశవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలకు విశ్వ హిందూ పరిషత్ పిలుపునిచ్చింది.ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో విశ్వ హిందూ పరిషత్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి మాట్లాడుతూ గురువారం సాయంత్రం ఐదు గంటలకు విశ్వహిందూ పరిషత్ కార్యాలయం నుంచి నిరసన కార్యక్రమం చేపట్టబోతున్నామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు వేలాదిగా పాల్గొని ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులు అర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కిషోర్,సహకార్యదర్శి నాగరాజు, ఆర్ఎస్ఎస్ నాయకులు చిలుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెరిసిన ఆణిముత్యాలు.. మురిసిన విద్యార్థులు



ఆదోని ప్రతినిధి, ఏప్రిల్23,పల్లె వెలుగు : 2024–25 విద్యా సంవత్సరమునకు గాను పదవ తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య–1,శ్రీచైతన్య–2 పాఠశాలలలో మెరిసిన ఆణిముత్యాలుగా విద్యార్థులు మురిసిపోతున్నారు. బుధవారం వెలవడిన పదవ తరగతి ఫలితాలతో పాఠశాల సిబ్బంది విద్యార్థులతో కలిసి మిఠాయిలు పంచుకుంటూ బాణసంచా పేలుస్తూ సంబరాలు అంబరాన్నటాయి. ఎండి.సాయి నందిని అను విద్యార్థిని 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించి ప్రభంజనం స ృష్టించింది. శ ృతి 594, తనీష్,నవ్యత 591, సాయి ప్రణవి 590 మార్కులు సాధించి విజయ డంకా మోగించారు. రెండు పాఠశాలలో కలిపి 590 మార్కులు సాధించిన విద్యార్థులు 5 మంది, 580 మార్కులు సాధించిన విద్యార్థులు 11 మంది, 575 మార్కులు సాధించిన విద్యార్థులు 14 మంది, 550 మార్కులు పైబడి సాధించిన విద్యార్థులు 28 మంది, 500 మార్కులు పైబడి సాధించిన విద్యార్థులు 52 మంది ఉన్నట్లు శ్రీ చైతన్య పాఠశాలల ప్రిన్సిపల్స్ గౌసియా ఖానమ్ హరిక ృష? మీడియాకు తెలిపారు.ఈ సందరరేగా ప్రిన్సిపల్స్ మాట్లాడుతూ విద్యార్థులు అత్యుత్తమ ఉత్తమ ఫలితాలు సాధించడంలో పాఠశాల ఉపాధ్యాయుల క ృషి ఎంతగానో ఉందన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రుల ప్రోత్సహం కూడా అదే రీతిలో ప్రదర్శించారని ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో మార్కులు సాధించే విధంగా తమ ఛాయాచక్తులు వహించి క ృషి చేస్తామని వరి?ంచారు. కార్యక్రమంలో ఏవో అశోక్,అకాడమిక డీన్ అశోక్,మహబూబ్ వలి, పాఠశాల సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజ్ - డిఎడిబి మధ్య విద్యా సహకార ఒప్పందం



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 23 . (పల్లె వెలుగు ):నంద్యాలలో ఉన్న ప్రఖ్యాత సాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజ్ మరియు జర్మనీలో కేంద్రంగా ఉన్న మధ్య ఈ రోజు ఒక కీలకమైన విద్యా సహకార ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం కళాశాల విద్యార్థులకు ప్రస్తుత పరిశ్రమ అవసరాలను తీర్చగల శిక్షణ, నైపుణ్య అభివ ృద్ధి, సర్టిఫికేషన్ కోర్సులు, ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్ అవకాశాలు అందించనుంది.ఈ ఒప్పందం కింద ముఖ్యంగా ఆధునిక సాంకేతికతలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రతినిధులు తెలిపారు. డిజిటల్ స్కిల్స్‌తో పాటు కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్, ఆప్టిట్యూడ్ తదితర విభాగాల్లో కూడా విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ లభించనుంది. ఈ సందరరేగా కాలేజ్ ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ %--% "ప్రపంచ స్థాయిలో ఉన్న డిజిటల్ విద్యా ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను అందించనుంది. ముఖ్యంగా సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్, ఆప్టిట్యూడ్, డిజిటల్ లిటరసీ వంటి కీలక అంశాలలో శిక్షణలు అందించబడతాయి. ఈ ఒప్పందం మా విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంతో ప్రయోజనకరం. వారు గ్లోబల్ లెవెల్లో పోటీ చేయగల నైపుణ్యాలను పొందగలుగుతారు," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ ఈ ఒప్పందం విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు సిద్ధంగా తయారుచేసే దిశగా తీసుకెళుతుంది. జర్మన్ ప్రమాణాల ప్రకారం రూపొందించిన శిక్షణా మోడ్యూల్స్ విద్యార్థుల కెరీర్‌కు కొత్త అవకాశాలను తెరలేపతాయి,అని తెలిపారు.

## శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయాన్ని ప్రారంభించిన బైరెడ్డి దంపతులు



నందికొట్కూరు. ఏప్రిల్ 23 . (పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీ జ్ఞాన సరస్వతిదేవి అమ్మవారినూతన ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బైరెడ్డి భారతమ్మ దంపతులు ప్రారంభించారు.బుధవారం పాత ముచ్చుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీ జ్ఞానసరస్వతి దేవి నూతన ఆలయాన్ని గ్రామ పెద్దలు కాటం వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్మాణం చేయగా ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి దంపతులను ఆహ్వానించి వేద పండితులు తెలకపల్లి రఘురామశర్మ పర్యవేక్షణలో అర్చకులు నూతన ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి బైరెడ్డి దంపతులచే ఆలయాన్ని ప్రారంభించి, శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి ఆమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ట చేయించారు. విద్యార్థులు, గ్రామపెద్దలతో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి దంపతులకు ఘన స్వాగతం పలికారు.బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి దంపతులు శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారికి తొలి ప్రత్యేక, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే న ృత్యప్రదర్శనను తిలకించారు. అనంతరం గుడి నిర్మాణ దాతలు కాటం వెంకట్రాం రెడ్డి సుదర్శనమ్మ, కుమార్తె కాటం నికితరెడ్డి విగ్రహ దాతలు పైరెడ్డి భాను దీపా రెడ్డి ప్రశాంత్ రెడ్డిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య భాయ్, ఉపాధ్యాయ బ ృందం, కొనేటమ్మపల్లె రఘునాథ్ రెడ్డి, విద్యార్థి సంఘ నాయకుడు నాగరాజు గ్రామ గ్రామస్తులు బాల నారాయణ,సుబ్బారావు, దుబ్బన్న, కరీం, రంగడు గ్రామస్తులు పాల్గొన్నారు



## జమ్మూ కాశ్మీర్ పహల్గామ్లో దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : బి జె పి



సిరివెళ్ల( పల్లె వెలుగు ) జమ్మూ కశ్మీర్ లోని పహల్గామ్ దాడికి త్రీవంగా ఖండించిన ఆళ్లగడ్డబిజెపి నాయకులు. ఈ సందరరేగా బిజెపి నాయకులు డాక్టర్ మందుల రామక ృష? మాట్లాడుతూ ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 30 మంది పర్యాటకులు చనిపోయిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేసి ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఆళ్లగడ్డ నియోజకవర్గ బిజెపి నాయకులు డాక్టర్ మందుల రామక ృష?అన్నారు. అమాయక ప్రజలను అత్యంత క్రూరంగా కాల్చి చంపిన తీరు దేశ ప్రజలందరిని తీవ్ర దిగ్గ్రారేతికి గురిచేసిందని ఈ ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నా బిజెపి నాయకులు డాక్టర్ మందుల రామక ృష? గారు అలాగే అమాయకులను పొట్టను పెట్టుకున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని వారు ఈ సందరరేగా తెలియజేశారు

## వ్యాధినిరోధక టీకాలపై, అవగాహన కార్యక్రమం



కల్లూరు పల్లె వెలుగు ఉల్లిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్నటేకూరు గ్రామంలోని సచివాలయంలో జరుగుచున్న సంచార చికిత్స కార్యక్రమన్ని జిల్లా నోడల్ అధికారి డాక్టర్. రఘు ఆకస్మికంగా తనిఖీ చేశారు, అనంతరం మాట్లాడుతూ చిన్నారులు,కిశోర బాలికలు,గర్భిణీలు,బాలింతల్లో పోషణ లోపాన్ని నివారించి వారిని ఆరోగ్యవంతులుగా చేసేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గర్భిణీల బరువు లెక్కించడము,2 సంవత్సరముల వయస్సుకంటే తక్కువ వయస్సుగల పిల్లల ఎదుగుదల, వ్యాధినిరోధక టీకాలపై,తల్లిపాల అవశ్యకతపై,శిశువుల సంరక్షణకు పాటించవలసిన పరిశుభ్రతపై,రక్తహీనతపై,స్థానికంగా దొరికే ఆహార పదార్థాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర స్థాయి పర్యవేక్షకురాలు మద్దమ్మ,సామాజిక ఆరోగ్య అధికారి బిందు, ఆరోగ్య కార్యకర్త విజయకుమారి, ఆశా కార్యకర్తలు మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## పహల్గామ్ ఉగ్ర దాడి అత్యంత హేయమైన చర్య

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 23 . పల్లె వెలుగు ):జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గం ప్రాంతములో అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని వారి ప్రాణాలను బలిగొన్న ఉగ్రమూకల అనాగరిక చర్య అని మానవత్వానికి మచ్చ అని, మతం పేరు అడిగి ఖురాన్ సూక్తులు చెప్పించి ముస్లిమేతరులు గా నిర్ధారించుకొని ఉగ్రవాదులు అమాయక ప్రజలపై కాల్పులు జరిపిన మతోన్మాద చర్యను తీవ్రంగా ఖండించిన ఆల్ మాదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీమ్.. ఇస్లామ్ మతములో ఉగ్ర వాదానికి చోటు లేదని, కొందరి ఉన్మాదుల చర్యలవల్ల ఇస్లామ్ మతానికి చెడ్డ పేరు వస్తుంది. కానీ ఇస్లామ్ మతం ఎక్కడ కూడా ఇలాంటి చర్యలను ప్రోత్స హించద ని తెలుపుతూ ఈ ఘాతు కానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఉగ్రవాదం,మతోన్మాదం రెండు దేశానికి ప్రమాదకరమని, ఉన్మాదులకు మతం ఉండదని మతం ముసుగులో ఉన్మాదంతో దేశంలో అలజడిని స ృష్టించడమే వీరి లక్ష్యమని ఇటువంటి శక్తులను కఠినంగా శిక్షించాలని స్వేఛ ఐక్యత పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు పాస్టర్ బె న్ హిన్ పుటికెలా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పటాన్ కోట్, పుల్వామా దాడుల జాబితాలో పహల్గామ్ దాడిని చేర్చకుండ దాడికి పాల్పడిన దోషులను అత్యంత కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన చిరు వ్యాపారం సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు సత్య నారాయణ మ ృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని ఆయన భవిష్యత్ లో ఇలాంటి దురఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ప్రజా స్వామ్య పరి రక్షణ ఐక్య వేదిక సాంస ృతిక విభాగపు జిల్లా కన్వీనర్ శివ రామి రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ మాదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీమ్, ఫౌండేషన్ సభ్యులు, చాబోలు ఆరిఫ్, నబి రసూల్, మౌలాలి, మహబూబ్, స్వేఛ ఐక్యత పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు పాస్టర్ బెన్ హిన్ పుటికెలా, చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సత్య నారాయణ, ప్రజాస్వామ్య పరి రక్షణ ఐక్య వేదిక సాంస ృతిక విభాగం జిల్లా కన్వీనర్ శివ రామి రెడ్డి,, సభ్యులు నాగేశ్వర్ రావు,ఆల్ మాదద్ కంప్యూటర్ సెంటర్ ఫాకల్టీ అబ్దుల్ మజీద్, తదితరులు పాల్గొన్నారు.



## కప్పట్రాళ్ల సర్పంచ్ వివాహా వేడుకల్లో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు



కర్నూలు పల్లె వెలుగు .......కర్నూలు జిల్లా కోడుమూరులో జరిగిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ మేనల్లుడు, దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామ సర్పంచ్ చెన్నమనాయుడు వివాహా కార్యక్రమంలో కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు..ఈ సంధరరేగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి , శుభాకాంక్షలు తెలిపారు.. అంతకుముందు ఎం.పి కి స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు..

## భారతీయుల పై ఉగ్రవాదులు దాడి చేయడం అమానుషం. దుర్మార్గం



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 23 . పల్లె వెలుగు ):కాశ్మీర్ లోని భారత యాత్రికులపై ఉగ్రవాదులు అమానుషంగా దాడి చేయడం దుర్మార్గమైన చర్యని అందులో 27 మంది మరణించడం బాధాకరమని దుర్మార్గమైన చర్యను ఖండిస్తూ ఈ చర్యలకు పాల్పడిన వారిని ఎంతటి వారైనా సరే తగిన గుణపాఠం చెప్పే రీతిలో ప్రభుత్వం ప్రయత్నాలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు.సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు జిల్లా సహాయ కార్యదర్శి.ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్. డిమాండ్ చేశారు.ఈ సందరరేగా పై నాయకులు మాట్లాడుతూ దేశంలో పుల్గామ ఘటన మరువక ముందే కాశ్మీర్లో అమాయక ప్రజలు పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడంహేయమైన చర్యని ఇలాంటి సంఘటనలకు నిఘ వైఫల్యమా అని అమాయక పర్యాటకులపై దాడులకు పాల్పడ్డ వారి ఎంతటి వారైనా గానీ కేంద్ర ప్రభుత్వము వదిలిపెట్టకుండా కఠిన చర్యలు చేపట్టాలని మరణించిన కుటుంబాలకు మాసగా ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## బాష్యం విద్యారుల విజయ ప్రభంజనం



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 23 . పల్లె వెలుగు ):విడుదలైన ఎస్ఎస్సి 2024–25 నంద్యాల బాష్యం విద్యారులు ప్రభంజనం స ృష్టించారు . మొత్తం 20 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా అందులో ప్రతి ఇద్దరిలో ఒకరికి 500 పైన మార్కులు సాధించారు– అత్యధిక మార్కులు 588 . రాగావర్షిత సంధించగా, 567 మారులు %దీ%. షఖ్మఖ సాధించింది. ఈ సందరరేగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను చైర్మన్ రామక్రిష? , సిఇఓ అనిల్ , మరియు ప్రిన్సిపాంత్ హలీను , ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిం చారు

# పర్యాటకరంగ అభివృద్ధికి కృషి చేయండి

## -జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 23 . పల్లె వెలుగు ):** జిల్లాలో పర్యాటకరంగ అభివృద్ధికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై కమిటీ సభ్యులచే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా టూరిజం అధికారి సత్యనారాయణమూర్తి, ఏపీటీడీసీ డివియం లక్ష్మీ నారాయణ, ఇరిగేషన్ ఎస్ఈ ఎన్.శివప్రసాద్ రెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి నాగమునేశ్వరీ, డిఎస్డిఓ రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పాణ్యం, సంగమేశ్వరం, సంజామల, బోయవాండ్లపల్లె గ్రామాల్లో గతంలో పర్యాటక అభివృద్ధి కోసం భూములను కేటాయించడం జరిగిందని సదరు భూములను మ్యూటేషన్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా పర్యాటక రంగ అభివృద్ధి కోసం కేటాయించిన భూములను దురాక్రమణలకు గురికాకుండా పాణ్యం, సంగమేశ్వరం ప్రాంతాల్లో కంచె ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు తయారుచేయాలని పర్యాటక అభివృద్ధి అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అహోబిలంలో ఇరిగేషన్ శాఖకు సంబంధించి 2.5 ఎకరాల భూమి కేటాయిస్తే అందులో త్రీ స్టార్ హెూటల్ ఏర్పాటు చేయడంతో పాటు బండి ఆత్మకూరు మండలం పడమటూరు గ్రామంలో కెసి కెనాల్ కు పరీవాహక ప్రాంతానికి చెందిన 2 ఎకరాలు కూడా టూరిజంకు కేటాయిస్తే అందులో బోటింగ్, చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేస్తే టూరిజం అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. సున్నిపెంట ప్రాంతంలో 178 ఎకరాల రెవెన్యూ భూములను గుర్తించామని అందులో పర్యాటకానికి అవసరమైన 50 ఎకరాలు గుర్తించాలని పర్యాటక అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా బెల్లుం గుహలు, మహానంది, అహోబిలంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అహోబిలం ప్రాంతంలో స్వదేశీ దర్శన్ కార్యక్రమం ద్వారా ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ ఏర్పాటు చేస్తున్నామని అందులో పార్క్, రెస్టారెంట్, ఫిల్మ్ థియేటర్ తదితర ఏర్పాటు చేస్తున్నట్లు పర్యాటక అధికారి జాయింట్ కలెక్టర్ కు వివరించారు.

# మే నెలలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ ప్రారంభం



**అమరావతి పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 23** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇప్పటికే రేషనలైజేషన్ ప్రక్రియలో భాగంగా జనరల్ కేటగిరి సిబ్బందిపై కుదింపును పూర్తి చేసింది. మిగిలిన 11 కేటగిరీల సిబ్బందిపై కూడా రేషనలైజేషన్ మే మొదటి వారం నాటికి పూర్తవుతుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలో తగిన మార్గదర్శకాలను సిద్ధం చేస్తూ, జిల్లాల వారీగా తుది నివేదికలు సేకరిస్తున్నారు.

**జనాభా ఆధారంగా ఉద్యోగుల పంపిణీ** ప్రభుత్వం నూతన విధానంలో గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగుల సంఖ్యను జనాభా మేరకు సమంగా కేటాయించనుంది. ప్రతి సచివాలయం పరిధిలో ఉండే ప్రజల సంఖ్యను బట్టి 6 నుంచి 8 మంది సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. కొన్ని చోట్ల అధిక సిబ్బంది ఉండగా, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువగా ఉండటంతో ఈ రేషనలైజేషన్ ద్వారా సమతుల్యతను కల్పించాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం. మే నెలలో బదిలీల ప్రక్రియ ప్రారంభం రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే మే నెలలో ఉద్యోగుల బదిలీలను చేపట్టనున్నారు. ఇందుకోసం సంబంధిత శాఖలు ఇప్పటికే సిద్ధమవుతున్నాయి. బదిలీల కోసం ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ రూపొందించడంతోపాటు, ఉద్యోగుల అభ్యర్థనల ప్రకారం కొంత మేర సర్దుబాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ బదిలీల ద్వారా ఉద్యోగుల సామర్థ్యాన్ని మెరుగుపర్చడమే కాకుండా, ప్రజలకు అందించే సేవల నాణ్యతను కూడా మెరుగుపరచాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.

# మాతా శిశు మరణాలు జరగకుండా వైద్యులు అత్యంత అప్రమత్తతతో చికిత్స అందజేయాలి





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో : ఏప్రిల్ 23, పల్లె వెలుగు** తల్లి మరణిస్తే ఆ కుటుంబం అంతా ఎంతో ఇబ్బందులకు గురవుతుందని, జిల్లాలో మాత, శిశు మరణాలు జరగకుండా వైద్యులు అత్యంత అప్రమత్తతతో చికిత్సను అందజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పష్టం చేశారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మాతృ, శిశు మరణాలపై సంబంధిత కమిటీ సభ్యులు బాధిత కుటుంబాల సమక్షంలో వైద్య సిబ్బందితో సమీక్షించడం జరిగింది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థలో స్త్రీ పాత్ర కీలకమైనదని, తల్లి చనిపోతే పిల్లలు, కుటుంబ సభ్యులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుచున్నదన్న విషయాన్ని ప్రసూతి వైద్యులు నిరంతరం గుర్తించుకోవాల్సిన విషయం అన్నారు. ఏ తల్లి కూడా బిడ్డకు జన్మనిచ్చి చనిపోకూడదని, జన్మించిన ప్రతిబిడ్డ ఆరోగ్యవంతంగా పెరిగేందుకు వైద్యుల కృషి ఎంతో అవసరం అన్నారు. ప్రభుత్వం తల్లి, పిల్లల ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నదని, తల్లి గరరే దాల్చిన నాటి నుండి బిడ్డ పెరిగి ఐదు సంవత్సరాల వయసు వచ్చేవరకు పౌష్టిక ఆహారాన్ని, అనారోగ్యంగా ఉన్నవారికి ఖరీదైన మందులను ఉచితంగా అందజేస్తున్నదన్నారు. వీటన్నింటికీ తోడు నిరీ?త కాలంలో పర్యవేక్షణతో కూడిన వైద్యాన్ని అందించాల్సిన బాధ్యత వైద్యులకు, సిబ్బందికి ఉందన్నారు. మన కుటుంబంలోనే ఏదైనా జరిగితే ఎంత ఆవేదనకు గురి అవుతామో ఆయా సందరాలేను వైద్యం నిర్వహించేటప్పుడు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేను జిల్లా కలెక్టర్ గా చార్జి తీసుకున్ననాటి నుండి ప్రతినెల వైద్య, ఆరోగ్య మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖలను సమీక్షిస్తున్న, క్షేత్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేస్తూనే ఉన్నా మాతా, శిశు మరణాలు కేసులు ఎందుకు నమోదు అవుతున్నాయని గట్టిగా ప్రశ్నించారు. ప్రతి తల్లి, ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడానికే ప్రభుత్వం ఇంతమంది సిబ్బందిని నియమించడం జరిగిందని, గరరే దాల్చిన నాటి నుండే అవసరమైన పరీక్షల నిర్వహించి, సూచనలు సలహాలను అందజేయడం, పౌష్టికాహారాన్ని తీసుకునేలా చూడడం మీ బాధ్యత కాదా అని గట్టిగా గద్దించారు. విద్య, వైద్యం, అవగాహనలో చైతన్యం కలిగిన జిల్లా మనదని, ఇక్కడే మాతృ, శిశు మరణాలు ఉంటే ఎలా అని ప్రశ్నించారు. 2024 - 25 సంవత్సరంలో జిల్లాలో మొత్తం ఎనిమిది మాతృమరణాలు, 88 శిశు మరణాలు సంభవించాయి. 2024 - 25 నాల్గవ క్వార్టర్ లో ఐదు మాతృ మరణాలు, రెండు శిశు మరణాలపై క్షుణ?ంగా ఈరోజు సమీక్షించడం జరిగింది. ఒకటి, రెండు కేసుల్లో వైద్యం అందించే క్రమంలో కొంత నిర్లిప్తత కానవస్తుందన్నారు. మాతృ మరణాలను సమీక్షిస్తున్న సమయంలో జిల్లా కలెక్టర్ కొత్త ఉగ్వేదానికి గురయ్యారు. ఇటువంటి సంఘటనలు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ప్రైవేట్ నర్సింగ్ హెూమ్ లు వైద్యం అందించడంలో మరింత శ్రద్ధ వహించాలని ఆదేశించారు. గణపవరం మండలం వరదరాజపురం గ్రామం ఆచంట సుజాత (28), యలమంచిలి మండలం ఆర్య పేట గ్రామం సిర్ర షారోన్ డైసీ (27), తాడేపల్లిగూడెం మండలం కొమ్ముగూడెం గ్రామం గెడ్డం సువర? మేరీ (18), తాడేపల్లిగూడెం శివాలయం వీధి మర్రిపూడి రాజేశ్వరి (26), పెంటపాడు మండలం ఆకు తీగపాడు గ్రామం సోమిశెట్టి పద్మ నాగ వెంకటలక్ష్మి (32) మాతృ మరణాలను, తాడేపల్లిగూడెం 16వ వార్డు షేక్ సోహైల్, తాడేపల్లిగూడెం వెంకటరామన్నగూడెం ఒకరోజు శిశువు మరణాలపై సమీక్షించారు. ఆచంట సుజాత మరణించిన కేసుకు సంబంధించి ప్రభుత్వ వైద్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు, ప్రైవేట్ నర్సింగ్ హెూమ్ కు నోటీసు జారీ చేయాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. షేక్ సోహైల్ బాలుడు మరణించిన కేసులో ఫిట్స్ వస్తున్నప్పుడు మరింత జాగ్రత్తగా వైద్యం చేయవలసిన పరిస్థితి కానవచ్చినదని, ఈ కేసులో వారి కుటుంబ సభ్యుల్ని కూడా పిలిపించాలని, బాలుని మరణానికి దారి తీసిన పరిణామాలపై తదుపరి సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి.గీతా బాయి, కమిటీ సభ్యులు ఐసీడీఎస్ పిడి బి.సుజాత రాణి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ ఎం.సూర్యనారాయణ, డి ఏ ఓ డాక్టర్ దేవ సుధాలక్ష్మి, గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవి కళ్యాణి, ఫిజీషియన్ డాక్టర్ సి.పద్మ, ఫోగ్సి డాక్టర్ ఐ.లక్ష్మి, డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రసాదరావు, డి పి హెచ్ ఎన్ ఓ జి.వెంకటరత్నం, ఎస్ఓ ఎం.ఎస్ ప్రసాద్ రావు, ప్రైవేటు నర్సింగ్ హెూమ్ కు సంబంధించిన ప్రసూతి వైద్యులు, బాధిత కుటుంబాలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు

# ఎండోస్కోపీ అల్ట్రా సౌండ్ రోగులకు ప్రయోజనకరం: డాక్టర్ రాజేంద్రప్రసాద్.







## -ముక్కు ఎండోస్కోపీ సైనస్ చికిత్సలకు ఒక వరం: డాక్టర్ మణిదీప్

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 23 . పల్లె వెలుగు ):** భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో,మైక్రో నాలెడ్జ్ అకాడమీ, మైక్రో ల్యాబ్స్ సహకారంతో మధుమణి నర్సింగ్ హెూమ్ సమావేశ భవనంలో నంద్యాల ప్రాంత వైద్యులకు వైద్య సదస్సు నిర్వహించారు. ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కర్నూలు వృందా జీర?కోశ, లివర్ కేంద్ర జీర?కోశ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ "జీర?కోశ వ్యాధుల నిర్ధారణలో, చికిత్సలో ఎండోస్కోపీ జీర?కోశ అల్ట్రా సౌండ్ ప్రయోజనాలు" అన్న అంశంపై మాట్లాడుతూ ఎండోస్కోపీ అల్ట్రాసౌండ్ రోగులకు ఒక వరం లాంటిది అన్నారు. నంద్యాల మధుమణి ఆసుపత్రి చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిత్తలూరి మణిదీప్ ,"ముక్కు సైనస్ సమస్యలకు ఎండోస్కోపీ శస్త్ర చికిత్సలు" అన్న అంశంపై ప్రసంగిస్తూ ఎండోస్కోపీ ద్వారా శస్త్ర చికిత్సలు నిర్వహించడం రోగులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని, ఆస్పత్రిలో ఎక్కువ కాలం ఉండాల్సిన అవసరం ఉండదని అన్నారు. ముక్కు ఎండోస్కోపీ ద్వారా మెదడులో కొన్ని రకాల చికిత్సలు చేయడానికి కూడా అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష?, ఐఎంఏ నంద్యాల శాఖ మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు,డాక్టర్ వసుధ రాణి, నంద్యాల ప్రాంత వైద్యులు అధిక సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 84 శాతం ఉత్తీర్ణత







**మర్రిపాడు ఏప్రిల్ 23 పల్లె వెలుగు :** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మర్రిపాడు మండలంలో 84 శాతం ఉత్తీర?త సాధించినట్లు మండల విద్యాశాఖాధికారులు జ్యోతి మరియు ధనలక్ష్మి తెలిపారు. ఈ సందరరేగా ఉత్తీర?త సాధించిన విద్యార్థులకు,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఇతర సిబ్బందికి వారు అభినందనలు తెలియజేశారు. మండలంలో మొత్తం 377 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 316 మంది ఉత్తీర?త సాధించారు. ఈ ఫలితాలలో నందవరం మోడల్ స్కూల్ విద్యార్థులు మండలంలో మొదటి ఐదు స్థానాలు దక్కించుకొని ప్రతిభ చూపారు. నందవరం మోడల్ స్కూల్ విద్యార్థులు లహరి 582 మార్కులతో ప్రథమ స్థానం,మహిత 581 మార్కులతో ద్వితీయ స్థానం,రమ్య 580 మార్కులతో తృతీయ స్థానం,మనోహర్ 574 మార్కులతో,యశ్వంత్ 573 మార్కులతో సత్తా చాటారు. కదిరినాయుడు పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన శృతి 571 మార్కులు,చిలకపాడు ఉన్నత పాఠశాలలు చెందిన అమృత 570 మార్కులు సాధించారు. బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో 24 కి 22 మంది,చిలకపాడు ఉన్నత పాఠశాలలో 18 కి 13 మంది,చుంచులూరు ఉన్నత పాఠశాలలో 29 కి 19 మంది,కంప సముద్రం ఉన్నత పాఠశాలలో 22 కి 21 మంది,కదిరినాయుడు పల్లి ఉన్నత పాఠశాలలో 17 కి 16 మంది,మర్రిపాడు ఉన్నత పాఠశాలలో 45 కి 30 మంది,నందవరం ఉన్నత పాఠశాలలో 39 కి 31 మంది,పోలిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో 26 కి 24 మంది,పొంగూరు ఉన్నత పాఠశాలలో 15 కి 13 మంది,టీ.ఎన్.పేట ఉన్నత పాఠశాలలో 29 కి 24 మంది,కేజీబీవీ మర్రిపాడు నందు 37 కి 35 మంది,నందవరం మోడల్ స్కూల్ నందు 76 కి 68 మంది ఉత్తీర?త సాధించారు.

# శ్రీశ్రీశ్రీ కొత్తపురి ఎల్లమ్మతల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా మంత్రికి ఆహ్వాన పత్రిక



**రాయచోటి పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్: 23** శ్రీశ్రీశ్రీ కొత్తపురి ఎల్లమ్మతల్లి విగ్రహావిష్కరణ సందరరేగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి విగ్రహావిష్కరణ నిర్వాహకులు బుధవారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ కొత్తపురి ఎల్లమ్మ తల్లి మహెూత్సవాలు నిర్వహించడం జరుగుతుందని 30వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీశ్రీశ్రీ కొత్తపురి ఎల్లమ్మతల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమానికి మంత్రివర్యులు తప్పక హాజరు కావాలని విగ్రహావిష్కరణ నిర్వాహకులు మంత్రివర్యులను కోరారు. దీంతో మంత్రివర్యులు తప్పక హాజరవుతానని వారికి తెలిపారు.

# 100% ఉత్తీర్ణత సాధించిన ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు



**పాములపాడు ఏప్రిల్ 23 పల్లె వెలుగు :** మండల కేంద్రమైన పాములపాడు లో గల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు 100% ఉత్తీర?త సాధించి మండలంలో అత్యధిక మార్కులు సాధించి నెంబర్ వన్ స్థానంలో నిలిచిన ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు మార్చి నెలలో జరిగిన పదో తరగతి పరీక్షలలో ఏపీ మోడల్ స్కూల్ నుండి 88 మంది విద్యార్థులు హాజరవగా 88 మంది పాసయి హండ్రెడ్ శాతం ఉత్తీర?త సాధించారు మండలంలో 600 కి మల్లన్న అనే విద్యార్థి 593 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు పాఠశాలలో యశస్విని విద్యార్థిని 600 కి 591 సాధించి రెండో స్థానంలో నిలిచారు పాఠశాలలో 500 మార్కుల పైన 30 మంది విద్యార్థులు మార్కులను సాధించి ఆదర్శంగా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరవిందా తెలిపారు అధికమార్కుల సాధించిన విద్యార్థులను ఇన్చార్జి ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ చంద్రశేఖర్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు

# కొలతల ప్రకారం ఉపాధి పనులు నిర్వహించాలి



**పాములపాడు ఏప్రిల్ 23 పల్లె వెలుగు -:** ఉపాధి హామీ పనులలో కొలతలు ప్రకారం పనులు నిర్వహించాలని ఈసీ గౌస్ తెలిపారు బుధవారం పాములపాడు గ్రామం నందు కంబాలపల్లి హేబిటేషన్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జరుగుచున్న ఫీడర్ చానల్లో పూడికదితా పనిని పాములపాడు మండలం ఈసీ మరియు టిఏ సందర్శించి మస్టర్ వెరిఫికేషన్ చేసి కూలీలకు 307 రూపాయల వేతనము వచ్చులాగా కొలతల పరంగా అవగాహన కల్పించారు కొలతల ప్రకారంగా వేతనం పడుతుంది అని కూలీలకు తెలియపరిచినారు దానితోపాటు ఎంత పని చేస్తే అంతే వేతనం వస్తుంది అని మండల ఈసీ టిఏ తెలియపరిచారు మరియు ప్రతి ఉపాధి కూలీ తప్పనిసరిగా పిఎం ఎస్బిఐ లేదా పిఎం జె జె వై తప్పనిసరిగా ఇది నరేంద్ర మోడీ పెట్టిన ఇన్సూరెన్స్ పాలసీ మీరు ఉపాధి కూలీలు పి ఎం జె జె వై. సంబంధించి 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాలు లోపు ఇన్సూరెన్స్ పాలసీ ఒక సంవత్సరానికి ?456 రూపాయలు మీ బ్యాంకు ఖాతాల్లో డిటెక్టివ్ అవుతుంది మరియు పి ఎం ఎస్ బి వై 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు లోపు ఉన్నవాళ్లు ఇన్సూరెన్స్ పాలసీ ఒక సంవత్సరానికి ?20 రూపాయలు మీ బ్యాంకు ఖాతాలో డిటెక్టివ్ అవుతుంది ప్రతి ఒక్క ఉపాధి కూలీలు ఖచ్చితముగా ఈ రెండు పాలసీలు చేపించుకున్న వాళ్ళైతే లేదు చేపించుకోలేని ఉన్నవాళ్లు చేపించుకోగలరని కోరుచున్నాము మరియు ఈసీ గౌస్ మరియు టిఏ స్వాములు మరియు ఎఫ్ఏ లింగస్వామి పాల్గొనడం మరియు అవగాహన కల్పించారు



# ప్రసూతి మరణాలు జరగకూడదు



## జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

కర్నూలు, పల్లె వెలుగు ....ప్రసూతి మరణాలు సంభవించకుండా తల్లులకు సరైన సమయంలో వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ కానారేన్స్ హాలులో ప్రసూతి మరణాలకు సంబంధించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందఠరేగా అక్టోబర్ 22 నుండి ఫిబ్రవరి 13 వరకు సంభవించిన 6 మాతృమరణాలకు సంబంధించి నివేదికలను పరిశీలిస్తూ మాతృ మరణాలు ఎలా జరిగాయి, వాటి కారణాలు ఏంటి అని కలెక్టర్ సంబంధిత వైద్యాధికారులను, ఏఎన్ఎమ్ లను ఆరా తీశారు.. రికార్డులను పరిశీలించి , బిపి, హీమోగ్లోబిన్, బరువు తదితర అంశాలతో పాటు గఠవేతులుగా రిజిస్టర్ అయినప్పటి నుండి అంగన్వాడి వర్కర్లు, ఏఎన్ఎమ్ లు, మెడికల్ ఆఫీసర్ లు ఏ విధమైన పోషకాహారం, చికిత్స అందించారు అని క్షుణ?ంగా పరిశీలించారు..కమిటీ సభ్యుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మాతృ మరణాలకి సంబంధించి క్లిష్టమైన కేసులు ఏవైనా ఉంటే కమిటీ మెంబర్లు ఖచ్చితంగా సంబంధిత హాస్పిటల్ ని తనిఖీ చేసి వైద్య సిబ్బందితో మాట్లాడి, నివేదిక అందచేయాలని కలెక్టర్ ఆదేశించారు..నివేదికను బట్టి తగిన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని సూచించారు..కొన్ని కేసులకు సంబంధించి బాధిత కుటుంబ సభ్యులు హాజరు కాకపోవడంతో కుటుంబ సభ్యులను సమావేశానికి పిలిచినట్లు అక్నాలెడ్జ్మెంట్ కూడా తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు... మాతృ మరణాల నివారణకు వీలుగా ఇంతవరకు జరిగిన మరణాల కేస్ లను అధ్యయనం చేసి, ఏమి జరిగింది, ఎలాంటి చర్యలు



తీసుకున్నారు, ఎలాంటి చర్యలు తీసుకుని ఉండాల్సి ఉంది వంటి అన్ని అంశాలతో నివేదికను తయారుచేసి అన్ని హాస్పిటల్ లకు అందచేస్తే, ఉపయోగం ఉంటుందని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు.. గఠిణీ స్త్రీలకు 8,9 నెలల్లో ప్రతి వారం పరీక్షలు నిర్వహించి, వారు ఆరోగ్యంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గఠిణీ స్త్రీలకు హై బిపి ఉన్నట్లయితే, వారి కుటుంబ సభ్యులను ఒప్పించి హాస్పిటల్ లో చేర్పించాల్సిన బాధ్యత మెడికల్ ఆఫీసర్ల మీద ఉందన్నారు... గఠిణీ స్త్రీలకు ప్రసవానికి ముందు, ప్రసవం తర్వాత చికిత్స అందించడంలో వైద్యులు నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ ఆదేశించారు..నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.. సమావేశంలో డీఎంహెచ్వో డా.శాంతి కళ, కమిటీ సభ్యులు, వైద్యాధికారులు, సిడిపిఓ లు తదితరులు పాల్గొన్నారు...

## ఉగ్రవాదుల నరమేధం కోటేష్ చిత్రం





నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 23 . పల్లె వెలుగు ):నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ జమ్ము కాశ్మీర్ సంఘటన పై స్పందించి చిత్రం గీసార్. జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాద భూతం విరుచుకు పడ్డది. 26 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయినారు.సందడిగా వున్నా ఆ ప్రాంతం ఒక్కసారిగా అర్తనాదలతో దద్దరిలింది. ఉగ్రవాదులు అతి సమీపంలో నుండి తూటాల వర్షం.28 మంది పర్యాటకులు ప్రాణాలు వదిలారు. తన బిడ్డలు చూసి భరత మాత కన్నీరు పెడుతుంది. నెత్తురు మరిగిన రాక్షసులు. రక్త దాహం తీరలేదు. విగత జీవులు గా నెత్తు రు మడుగు లో వున్నారు. ఇకనైన మన దేశం ఉగ్రవాధం పై ద ృడంగా పోరాడాలి. ప్రాణాలు కోల్పోయిన వారికీ కన్నీటి నివాళులు.

## దళితుల గ్రామ బహిష్కరణ పై ఉపముఖ్యమంత్రి స్పందన లేదు

## బనగానపల్లె మాల మహానాడు



బనగానపల్లె ఏప్రిల్ 23 పల్లె వెలుగు కాకినాడ జిల్లా పిఠాపురం మండలం మల్లం గ్రామంలో దళితులను గ్రామ బహిష్కరణ చేయడం అమానుషమని ఈ సంఘటనపై నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్పందించకపోవడం అమానుషమని ఉన్నారు.నియోజకవర్గ సమస్యలపై ఉపముఖ్యమంత్రి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు అర్థం చేసుకోవచ్చని మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దస్తగిరి అన్నారు బుధవారం నాడు బనగానపల్లె పట్టణంలో మాల మహానాడు కార్యాలయంలో మాట్లాడుతూ ఐదు రోజుల క్రిందట దళిత యువకుడు సురేష విద్యుత్ షాక్ తో మరణిస్తే దళితులు నిరసన తెలిపారని అందులో భాగంగానే అగ్రవరా?లు దళితులను గ్రామ బహిష్కరణ చేశారని ఆరోపించారు ఇంత జరుగుతున్న దళిత హెూం శాఖ మంత్రి వర్యులు అనిత ఇంతవరకు గ్రామాన్ని సందర్శించలేదని ఆరోపించారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీనిపై స్పందించకపోవడం ఈ నాయకుల దళితుల పట్ల చూపుతున్న ఆదరణ ఎటువంటిదో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు

## మండల టాపర్ గా రాజరాజేశ్వరి పాఠశాల విద్యార్థులు



కొత్తపల్లి పల్లె వెలుగు పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఫస్ట్ సెకండ్ థర్డ్ స్థలను సాధించారు బుధవారం వెలువడిన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో శ్రీ రాజరాజేశ్వరి ప్రవేట్ పాఠశాల ప్రభంజనం స ృష్టించింది. కొత్తపల్లి మండల టాపర్ గా శ్రీ రాజరాజేశ్వరి ప్రైవేట్ పాఠశాల కు చెందిన బి. ప్రవళిక అనే విద్యార్థి 582/600 మార్కులు సాధించింది. బి దీపిక 574/600 మార్కులు సాధించి రెండవ స్థానం లో నిలిచింది ఎన్ ఉషశ్రీ 555/600 మార్కులు సాధించి మూడో స్థానం సంపాదించారు. కొత్తపల్లి మండలం మొదటి మూడు స్థానాలు ఒకే పాఠశాల విద్యార్థులు రావడం విశేషం పాఠశాల కరస్పాండెంట్ పురుషోత్తం రెడ్డి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో మండల టాపర్ గా నిలిచిన విద్యార్థులను ఊరేగింపు చేస్తూ టపాకాయలు పేల్చి సంబరాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో మొదటి మూడు స్థానాలు సాధించడం హర్షించదగ్గ విషయం అన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా మా పాఠశాల అన్నారు. విద్యార్థులను ఉన్నత విద్యకు ప్రోత్సహించడంలో ఉపాధ్యాయ బ ృందాన్ని అభినందించడం జరుగుతుందన్నారు. మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## బసవన్నపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ 10 వ తరగతి లో టాపర్ భరత్ కుమార్

### ప్రతిభకు శుభాకాంక్షలు తెలిపిన తల్లిదండ్రులు





అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 23: మండల పరిధిలోని బసవన్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి భరత్ కుమార్ 2024-2025సంవత్సరం కు గానూ పదవ తరగతి అభ్యసిస్తున్న తమ ప్రతిభను చాటుకున్నారు. వాటర్ ఫిల్టర్ దొడ్డే గౌడ కుమారుడు డి భరత్ కుమార్ అనే విద్యార్థిని 600 మార్కులకు గానూ 579 మార్కులను సాధించి మండలంలోనే ప్రథమ స్థానంలో నిలువగా యు స్వప్న అనే విద్యార్థిని 600 మార్కులకు గానూ 563 మార్కులకు సాధించి ద్వితీయ స్థానంలో నిలువగా రాజకుమార్ నాయక్ అనే విద్యార్థి 600మార్కులకు గానూ 532 సాధించి త ృతీయ స్థానంలో నిలిచిందని అదేవిదంగా విద్యాలయంలో పదవ తరగతి విద్యనభసస్తున్న వారందరూ మంచి ఫలితాలు సాధించడం సంతోషకరమని వారందరికీ వారందరికీ ఇవే మా శుభాకాంక్షలు అని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రత్యేకంగా మండల త ృతీయ టాపర్ గా నిలిచిన ది భరత్ కుమార్ ను తల్లిదండ్రులు నాగరత్నమ్మ దొడ్డే గౌడ లు కుమారును ముందు ముందు చదువుల మంచి ప్రతిభను కనబరిచి మన గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకోవాలని సూచిస్తూ ప్రత్యేకంగా అభినందించారు.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య,





ఆత్మకూరు ఏప్రిల్ 23 పల్లె వెలుగు ఇంట్లో ఉన్న ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం పట్టణంలో చోటు చేసుకుంది, వివరాల్లోకి వెళితే పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో నివాసముంటున్న సాయి అనే యువకుడు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్య లేఖ రాసి ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు, రెండు రోజుల నుంచి ఇంట్లో నుంచి ఇంటి తలుపులు మూసి ఉండడంతో చుట్టుపక్కల వారికి అనుమానం వచ్చి తలుపులు తెరిచి చూడగా సాయి ఫ్యాన్ కు ఉరి వేసుకుని మ ృతి చెందాడని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు, వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చూడగా ఆత్మహత్య లేక లభించింది, అమ్మ నన్ను క్షమించు నా చావుకు ఎవరు కారణం కాదు నీవు తమ్ముడు బాగా బతకాలి అని రాసింది రెండేళ్ల క్రితం వివాహమై కుటుంబ కలహాలతో విడాకులు తీసుకున్న సాయి మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చని బంధువులు తెలిపారు, మ ృతుడి బంధువులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మ ృతి దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,

## స్టేట్ ర్యాంక్ సాధించిన గౌతమ్ హై స్కూల్

### విద్యార్థిని.595 మార్కులు సాధించి తాలూకా మరియు టౌన్ టాప్ నిలిచిన గౌతమ్ హై స్కూల్,



ఆత్మకూరు ఏప్రిల్ 23 పల్లె వెలుగు ఆత్మకూరుపట్టణంలోని గౌతమ్ హై స్కూల్ విద్యార్థిని ఈరోజు ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో 595/600 మార్కులు సాధించి తాలూకా మొదటి స్థానంలో నిలవడమే గాక రాష్ట్రంలో ఐదవ స్థానంలో నిలిచిన ఘనత దక్కిందని పాఠశాలకరెస్పాండెంట్ గోపిశెట్టి వసుందర, డైరెక్టర్ గోపిశెట్టి సాయి ప్రణీత్ తెలిపారు. ఈ సందఠరేగా బుధవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారూ మాట్లాడుతూ ఈరోజు వెలువడిన 10 వ తరగతి ఫలితాలలో తనుశ్రీ అనే విద్యార్థిని 595 /600 మార్కులు సాధించి తాలూకా లోనే కాక జిల్లా,రాష్ట్రస్థాయిలో నిలిచిందన్నారు. అలాగే 579 లీన ఆకాంక్ష, 579 మార్కులు సి కీర్తి, ఎస్ స జఫా్ 573 మార్కులుసాధించారు. 550 మార్కులకుపైగా 18 మంది విద్యార్థులు సాధించగా 500 మార్కులకు పైగా 47 మంది విద్యార్థులు సాధించారు.అంతేగాక ఈ క ృషికి సహకరించిన పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసులు, అధ్యాపక బ ృందాన్ని ప్రశంసించారు. అలాగే ఆ విద్యార్థిని ద ృశ్యాలతో సన్మానించి అభినందించారు. పట్టణంలో బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష ఫలితాలలో సత్తా చాటిన విజయ వాణి హైస్కూల్ విద్యార్థులు.



నందికొట్కూరు ఏప్రిల్ 23( పల్లె వెలుగు ) నందికొట్కూరు పట్టణంలోనే విజయ వాణి హై స్కూల్ విద్యార్థులు జి జయంత్ 596 మార్కులు, డి రశ్మిత 591, ఎస్ అఫ్సినా 590, ఎస్ షాహిద్ 586, డి శంషాన్ 585, ఎస్ అబ్దుల్ రహమాన్ 585, ఎన్ రాధిక 585, సి మధు కుమార్ 583, టి కీర్తన 581, చైతన్య కుమార్ 581,పి నేహా 580, బి వెంకటేష్ 577, ఏ శ్రీజ 57 మార్కులతో వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటినట్లు పాఠశాల యాజమాన్యం రామ సుబ్బారెడ్డి, శేఖర్ రెడ్డి, రామిరెడ్డి లు తెలిపారు. బుధవారం పదో తరగతి పరీక్ష ఫలితాలు వెలబడిన అనంతరం పట్టణంలోని విజయ వాణి హై స్కూల్ యాజమాన్యం సిబ్బంది తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడంతో బాణసంచా పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పాఠశాల యాజమాన్యం రామసుబ్బారెడ్డి శేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు సుమారుగా 189 మంది పదవ తరగతి పరీక్షలు రాయడం జరిగిందన్నారు. అందులో 13 మంది 580 కి పైగా మార్కులు, 52 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు, 85 మంది విద్యార్థులు 500 కు పైగా మార్పులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరచడం జరిగిందని అందుకు గర్వంగా సంతోషకరంగా ఉందన్నారు. తమ పాఠశాల అధ్యాపక సిబ్బంది మరియు పాఠశాల యాజమాన్యం విద్యార్థుల నిరంతరం కార్య సాధన తో ఉత్తమ ఫలితాలను సాధించే దిశగా నాణ్యమైన విద్యను అందించడం జరిగిందన్నారు. అందుకు అనుకూలంగా సాధించిన ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, మరియు మంచి ఉత్తీర?త సాధించిన విద్యార్థిని విద్యార్థులను వారు అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో 8 నుండి 12 తరగతి విద్యార్థులకు వర్చువల్ విధానంలో వివిధ అంశాల్లో ఉచిత నైపుణ్య శిక్షణ

### జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

కర్నూలు పల్లె వెలుగు .....జిల్లాలోని 8 నుండి 12 తరగతి విద్యార్థులకు వేసవి సెలవుల్లో వర్చువల్ విధానంలో వివిధ అంశాల్లో ఉచిత నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు.. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లోనైపుణ్య శిక్షణ కు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.. ఈ సందఠరేగా కలెక్టర్ మాట్లాడుతూ, కర్నూలు జిల్లా లో ని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులకు వేసవి సెలవులలో వర్చువల్ విధానం లో 21 వ సెంచరి ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్ వారి ద్వారా నైపుణ్య కోర్స్ ను ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.. గ్రామీణ, పేద, మధ్య తరగతి పిల్లలు సైతం జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ఎంపిక అయ్యేందుకు ఈ ఫౌండేషన్ కోర్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని, అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని కలెక్టర్ కోరారు. సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ వేసవి సెలవులలో పిల్లలు తమ ఇంటి వద్దే ఉండి ఆన్లైన్ లో ఈ కోర్స్ ను నేర్చుకోవచ్చని, క ృష?ప్రదీప్ 21 వ సెంచరీ %ఐూా% అకాడమీ, హైదరాబాద్ కు చెందిన సీనియర్ ఫాకల్టీ ఈ సబ్జక్ట్స్ పై పూర్తి అవగాహన కల్పిస్తారని తెలిపారు. జిల్లా విద్యా శాఖాదికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ ఈ క్లాస్ లను యూ ట్యూబ్ లో కూడా ఉంచుతామని, ప్రతిరోజు జరిగిన పాఠ్యంశాలపై హెూమ్ వర్క్ కూడా ఉంటుందని,మెటీరియల్ %జూుట% లో విద్యార్థి మొబైల్ కు పంపుతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపాధి కల్పనాధికారి సోమశేఖరరెడ్డి పాల్గొన్నారు.



## సివిల్స్-2024 లో 316 ర్యాంక్ సాధించిన కడప యువతి కీర్తి రెడ్డి



కడప చీఫ్ బ్యూరో ఏప్రిల్ 23 పల్లె వెలుగు కడప నగరానికి చెందిన కర?పు చెలమారెడ్డి, శ్రీ క ృషా? దంపతుల ప్రథమ కుమార్తె కె. శ్రీనివాస కీర్తి రెడ్డి సివిల్ సర్వీసెస్- 2024 తుది ఫలితాలలో 316 ర్యాంక్ సాధించారు. ఆమె బిట్స్ పిలాని లో ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు . అంతకు ముందు కడపలో పదో తరగతి వరకు చదువుకున్నారు. వారి తల్లి కడప ఎల్ఐసి బ్రాంచ్ లో ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తుండగా, తండ్రి ఎల్ఐసి ఉద్యోగిగా 2024 లో పదవీ విరమణ చేశారు. కీర్తి రెడ్డి సాధించిన ఈ విజయం పట్ల ఎల్ఐసికడప, విజయవాడ ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు. మూడు సంవత్సరాల వివాహం అనంతరం కూడా కుటుంబ సహకారంతో ఆమె సాధించిన ఈ విజయం తోటి మహిళలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. పట్టుదల, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఉంటే ఎంత పెద్ద లక్ష్యమైనా చేరుకోవచ్చునని ఆమె విజయం మనకు తెలుపుతుంది.

## పర్యాటకులపై కాల్పులు అత్యంత హేయమైన చర్య.. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర మంత్రి పార్థసారధి..



ఏలూరు/నూజివీడు, చీఫ్ బ్యూరో ఏప్రిల్,23 పల్లె వెలుగు జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్, పహల్గామ్, అనంత్‌నాగ్‌లలో అమాయక పర్యాటకులు, స్థానికులపై మంగళవారం జరిగిన ఉగ్రదాడిని రాష్ట్ర గ ృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తీవ్రంగా ఖండించారు. దీనిని హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. 26 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న, అనేక మందిని గాయపరిచిన సంఘటన అనాగరిక చర్య అన్నారు. మానవత్వం, శాంతి, కాశ్మీర్ ఆతిథ్య సూార్తిపై దాడిగా ఆయన పేర్కొన్నారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామన్నారు. నాగరిక సమాజంలో ఇటువంటి హింసకు స్థానం లేదన్నారు. అత్యంత హేయమైన దాడికి పాల్పడిన హంతకులు, వారి వెనుకవున్నవారిని న్యాయస్థానం ముందుకు తీసుకురావాలన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మరియు జమ్మూ కాశ్మీర్ ప్రజలతో సంఘీభావంగా భారత్ ఐక్యంగా నిలుస్తుందన్నారు

# వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల భారీ ర్యాలీ

**- వక్ఫ్ చట్ట సవరణ బిల్లును రద్దు చేసేంతవరకు పోరాటం ఆగదు**
**- టిడిపి జనసేన ముస్లింలపై కపట ప్రేమను చూపుతూ.. వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలపడం తగదు**
**- ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో విజయవంతమైన శాంతియుత నిరసన ర్యాలీ**

**నందికొట్కూర్ ఏప్రిల్ 23( పల్లె వెలుగు** వక్ఫ్ బోర్డు చట్ట సవరణ చేయడాన్ని ముస్లింలు ఖండించారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను ప్రభుత్వం తమ ఆధీనంలోకి తీసుకొని ముస్లిం మైనార్టీ సమాజాన్ని బలహీన పరిచేలా కేంద్రం కుట్ర పన్నుతోందని ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మౌలాన రఫీక్ జామయి అన్నారు. బుధవారం నందికొట్కూరు ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత నిరసన ర్యాలీ విజయవంతం అయింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు చట్ట సవరణను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును అమలు కానివ్వమని, చట్ట ప్రకారం కోర్టుల ద్వారా దాన్ని వక్ఫ్ బిల్లును అమలు కాకుండా అడ్డుకుంటామని అన్నారు. వక్ఫ్ బిల్లు చట్టం, చట్టబద్ధతపై సుప్రీంకోర్టులో విచారణ మొదలు పెట్టిందని, కేంద్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేస్తూ సుప్రీంకోర్టు వివరణ కోరిందని వివరించారు. విచారణకు ముందు సుప్రీంకోర్టు తమ ఎదుట రెండు ప్రశ్నలు ఉన్నాయని అవి మొదటి కేసును విచారించాలా? లేదంటే హైకోర్టుకు అప్పగించాలా? అని పేర్కొన్నదని అన్నారు. పార్లమెంట్ చట్టం ద్వారా మత విశ్వాసంలో అంతరాగే అంశాల్లో తలదూర్చడమే అన్నారు. ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని సుప్రీంకోర్టుకు తెలిపామని వారు అన్నారు. వక్ఫ్ అనేది అల్లాహ్ ఆస్తి అని ముస్లింలు ఆ ఆస్తి సంరక్షకులని అన్నారు అటువంటి అల్లా ఆస్తి బాధ్యత కలెక్టర్‌కు ఇచ్చారని.. ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. గతంలో ముస్లింలు మాత్రమే వక్ఫ్ కౌన్సిల్, బోర్డులో భాగమని.. సవరణ తర్వాత హిందువులు కూడా భాగం కావొచ్చని.. ఇది పార్లమెంట్ చట్టం ప్రాథమిక హక్కులు ప్రత్యక్షంగా ఉల్లంఘించడమేనని అన్నారు. ముస్లిం మైనార్టీలను అణిచివేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును రద్దు చేసేంతవరకు పోరాడుతామని, వక్ఫ్ బిల్లును రద్దు చేయని పక్షంలో ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మౌలాన రఫీక్ జామయి, జేఏసీ కో కన్వీనర్ మౌలానా మహబూబ్ బాషా రషాది, జేఏసీ నాయకులు అబుబక్కర్, సలాం ఖాన్, అబ్దుర్రహ్మాన్, మహబూబ్ బాషా, అబ్దుల్ రహిమాన్, ప్రజా సంఘాలు, కమ్యూనిస్టు పార్టీల నాయకులు నాగేశ్వరరావు, వై. నరసింహులు, రఘురామమూర్తి, పిక్కిలి వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, మహిళా నాయకురాలు రజిత, షాజహాన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తేనే నాగరాజు, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల మౌలానాలు, ముతవల్లిలు, భారీ సంఖ్యలో ముస్లింలు హాజరయ్యారు.




## 10 ఫలితాల్లో డీపాల్ పాఠశాల ప్రభంజనం,



**ఆత్మకూరు ఏప్రిల్ 23పల్లె వెలుగు ,** పదవ తరగతి ఫలితాల్లో దీపాల్ పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం స ృష్టించారు, 23వ తేదీ బుధవారం 2024 –2025, పదవ తరగతి ఫలితాలు విడుదల కాగా దీపాల్ పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్పులు సాధించారు, ఎం, అస్నానా అంజూమ్ 592, ఎస్ సేల 591, సి వెంకట అహల్య588, ఎం జయంతి,587, కె నిహారిక 586, మార్కులు సాధించిన 500 మార్కుల పైగా 112 మంది ఉత్తీర?త సాధించారు, మొత్తం 96.1 శాతం ఉత్తీర?త సాధించి ప్రభంజనం స ృష్టించారు, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఫాదర్ సీన్స్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వినీత్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు,

## పదవ తరగతిలో మండల టాపర్ గా ప్రతిభ కనబరిచిన కేజీబీవీ విద్యార్థిని

**విద్యార్థిని ప్రతిభకు శుభాకాంక్షలు తెలిపిన ప్రిన్సిపల్ శోభారాణి**



**అమరాపురం పల్లె వెలుగు ,ఏప్రిల్ 23:** మండల పరిధిలోని హలుకూరు కేజీబీవి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని 2024–2025సంవత్సరం కు గానూ పదవ తరగతి అభ్యసిస్తున్న తమ ప్రతిభను చాటుకున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం నిజవల్లి గ్రామానికి చెందిన జి అక్షిత అనే విద్యార్థిని 600 మార్కులకు గానూ 586 మార్కులను సాధించి మండలంలోనే ప్రథమ స్థానంలో నిలువగా జి అమూల్య అనే విద్యార్థిని 600 మార్కులకు గానూ 513 మార్కులకు సాధించి ద్వితీయ స్థానంలో నిలువగా సి కల్పన అనే విద్యార్థిని 600మార్కులకు గానూ 511 సాధించి త ృతీయ స్థానంలో నిలిచిందని అదేవిదంగా విద్యాలయంలో పదవ తరగతి విద్యనభసస్తున్న వారందరూ మంచి ఫలితాలు సాధించడం సంతోషకరమని వారందరికీ వారందరికీ ఇవే మా శుభాకాంక్షలు అని పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రత్యేకంగా మండల టాపర్ గా నిలిచిన నిజవల్లి జి అక్షిత తల్లిదండ్రులు ఈరమ్మ చిత్తయ్య లు కుమార్తెను ముందు ముందు చదువుల మంచి ప్రతిభను కనబరిచి మన గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకోవాలని సూచిస్తూ ప్రత్యేకంగా అభినందించారు.

## కే శివరం జడ్పీహెచ్ఎస్ స్కూల్ 10 వ తరగతి ప్రథమ స్థానంలో ఎన్ చైత్ర

**ప్రతిభకు శుభాకాంక్షలు తెలిపిన తల్లిదండ్రులు**



**అమరాపురం పల్లె వెలుగు ) ఏప్రిల్ 23:** మండల పరిధిలోని కేశివరం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని యన్ చైత్ర 2024–2025 సంవత్సరం కు గానూ పదవ తరగతి అభ్యసిస్తున్న తమ ప్రతిభను చాటుకున్నారు. కే శివరం జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరిచిన ఎన్ చైత్ర అనే విద్యార్థిని 600 మార్కులకు గానూ 567 మార్కులను సాధించి మండలంలోనే ప్రథమ స్థానంలో నిలువగా పి రంగస్వామి అనే విద్యార్థి 600 మార్కులకు గానూ 537 మార్కులకు సాధించి ద్వితీయ స్థానంలో నిలువగా బి దిలీప్ అనే విద్యార్థి 600మార్కులకు గానూ 441 సాధించి త ృతీయ స్థానంలో నిలిచిందని అదేవిదంగా విద్యాలయంలో పదవ తరగతి విద్యనభసస్తున్న వారందరూ మంచి ఫలితాలు సాధించడం సంతోషకరమని వారందరికీ వారందరికీ ఇవే మా శుభాకాంక్షలు అని పాఠశాల సిబ్బంది ప్రకటనలో తెలిపారు. ముందు ముందు చదువులలో మంచి ప్రతిభను కనబరిచి మన గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకోవాలని ఎం చైత్ర తండ్రి హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి సూచిస్తూ ప్రత్యేకంగా అభినందించారు.

## ఫ్రెండ్లీ పోలీస్ అంటే చూపాలి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 23 పల్లె వెలుగు** ఆళ్లగడ్డలో పోలీసులు ఫ్రెండ్లీ పోలీసులు అంటే చూపాలని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సూచించారు. ఇటీవల పట్టణ సీఐ గా బాధ్యతలు చేపట్టిన యుగంధర్ బుధవారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. అసాంఘిక కార్యకలాపాలకు పాటు పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశించారు.



## వలస జడ్పీహెచ్ఎస్ స్కూల్ 10 వ తరగతి లో టాపర్ లు వీరే

**ప్రతిభకు శుభాకాంక్షలు తెలిపిన తల్లిదండ్రులు**



**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 23:** మండల పరిధిలోని వలస ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని యన్ వైష?వి 2024–2025సంవత్సరం కు గానూ పదవ తరగతి అభ్యసిస్తున్న తమ ప్రతిభను చాటుకున్నారు. వలస జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరిచిన ఎన్ వైష?వి అనే విద్యార్థిని 600 మార్కులకు గానూ 482 మార్కులను సాధించి మండలంలోనే ప్రథమ స్థానంలో నిలువగా బి బాలక ృష? అనే విద్యార్థి 600 మార్కులకు గానూ 470 మార్కులకు సాధించి ద్వితీయ స్థానంలో నిలువగా పి దీపిక అనే విద్యార్థి 600మార్కులకు గానూ 450 సాధించి త ృతీయ స్థానంలో నిలిచిందని అదేవిదంగా విద్యాలయంలో పదవ తరగతి విద్యనభసస్తున్న వారందరూ మంచి ఫలితాలు సాధించడం సంతోషకరమని వారందరికీ వారందరికీ ఇవే మా శుభాకాంక్షలు అని పాఠశాల సిబ్బంది ప్రకటనలో తెలిపారు. ముందు ముందు చదువులలో మంచి ప్రతిభను కనబరిచి మన గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకోవాలని సూచిస్తూ ప్రత్యేకంగా అభినందించారు.

## భీమవరం అభివృద్ధికి శరవేగంగా చర్యలు చేపట్టడం జరిగింది

**భీమవరం చీఫ్ బ్యూరో: ఏప్రిల్ 23, పల్లె వెలుగు** భీమవరం పాత బస్టాండ్ నూతన కాంప్లెక్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగిందని, త్వరలో ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎమ్మెల్యేమరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు తెలిపారు. బుధవారం భీమవరం పాత బస్టాండ్ ప్రాంగణంలో శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు భీమవరం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాత బస్టాండ్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ భీమవరం అభివ ృద్ధికి శరవేగంగా చర్యలు చేపట్టడం జరిగిందని దీనిలో భాగంగా 1962లో ఏర్పాటుచేసిన పాత బస్టాండ్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు క ృషి చేస్తున్నామన్నారు. కొత్త బస్టాండ్ నుండి ప్రారంభమయ్యే దూర ప్రాంతాల బస్సులు అన్నీ కూడా పాత బస్టాండ్ కు వచ్చి వెళ్లేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పాత బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దాతలు సిహెచ్ రామ్ బద్రిరాజు రూ.30 లక్షలు ఖర్చు చేసే నూతన బస్టాండ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ముందుకు రావడం జరిగిందని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక క ృతజ్ఞతలను తెలియజేస్తున్నానన్నారు. ప్రజలు, దాతలు, అధికారులు సహాయ సహకారాలతో భీమవరం పట్నం నందు మరిన్ని అభివ ృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు భీమవరం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 60 సంవత్సరాల పైబడిన పాత బస్టాండ్ ను మళ్ళీ పునర్ నిర్మించుకోవడానికి ముందుకు వచ్చిన దాతలు సిహెచ్. రామ్ భద్రరాజు అభినందనీయులన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ను జూన్ 28 నాటికి పూర్తి చేయుటకు లక్ష్యంగా పెట్టుకుని పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుమారుడు ఫణి కుమార్ వర్మ, భీమవరం మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, డిపో మేనేజర్ పి ఎన్ వి ఎం సత్యనారాయణమూర్తి, టిడిపి నాయకులు కె.నాగేశ్వరరావు, లైన్స్ ఇంటర్నేషనల్ సిహెచ్ క ృష?ంరాజు, ప్రముఖ సంఘ సేవకులు కంతేటి వెంకటరాజు,పాల్గొన్నారు.



## జడ్పీ పాఠశాలలో మెరిసిన ఆణిముత్యం

**- సత్తా చాటిన వడ్డెమాన్ పాఠశాల విద్యార్థి**
**- నల్లమల జస్వంత్ ను అభినందించిన ఉపాధ్యాయ బృందం**



**నందికొట్కూరు ఏప్రిల్ 23 ( పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థిని ,విద్యార్థులు అత్యధిక ఉత్తీర?త సాధించి సత్తా చాటారు . అందులో భాగంగానే బుధవారం మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నల్లమల్ల జస్వంత్ అనే విద్యార్థి 516 మార్కులతో ఉత్తీర?త సాధించి పాఠశాల ప్రథమ టాపర్ గా నిలిచారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థి జస్వంత్ ను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ పాఠశాల హెడ్మాస్టర్ జుబేదా, ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అల్లి హుస్సేన్ ,రఫీ అహ్మద్, నౌమాన్ హుస్సేన్, హబీబుల్లా, శివ కోటిరెడ్డి మరియు ఉపాధ్యాయురాలు శివమ్మ, నాగ సుశీల, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 10 వ తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

**స్టేట్ లో 8 వ ర్యాంక్ మరియు మండలంలో మొదటి ర్యాంక్ సాధించిన ఎల్లావత్తుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి**
**కస్తూరిబా మరియు సెయింట్ థామస్ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత**




**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 23 పల్లె వెలుగు** బుధవారం విడుదలైన 10 వ తరగతి పరీక్షల ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం స ృష్టించారు. ఎల్లావత్తల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న సదా నాగేంద్ర 592 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచి స్టేట్ లో 8 వ ర్యాంక్ సాధించాడు. అదే పాఠశాలకు చెందిన కమతం ఈశ్వర్ 585 మార్కులు సాధించి మండలంలో 2 వ స్థానం లో నిలిచాడు. కస్తూరిబా పాఠశాల విద్యార్థిని %ూ%. ధరణీ 575 మార్కులతో 3 వ స్థానంలో నిలిచింది. కస్తూరిబా గురుకుల పాఠశాలలో మరియు నర్సాపురం సెయింట్ థామస్ పాఠశాలలో 100 శాతం ఉత్తీర?త సాధించగా ఆదర్శ పాఠశాలలో 96 శాతం మరియు కన్యకా పరమేశ్వరీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 86 శాతం ఉత్తీర?త సాధించారు. ఎల్లావత్తుల జిల్లా పరిషత్ పాఠశాలలో మొదటి రెండు స్థానాలలో సదా నాగేంద్ర 592 కమతం ఈశ్వర్ 585 సాధించారు. కస్తూరిబా గురుకుల పాఠశాలలో మొదటి మూడు స్థానాలలో ధరణి 575 హరిప్రియ 563, భవజ్ఞ 557 మార్కులు సాధించారు. ఆదర్శ పాఠశాలలో మొదటి మూడు స్థానాలలో సాయి తేజ 570, లలిత ప్రియ 567, హరిత 567 మార్కులు సాధించారు. కన్యకా పరమేశ్వరీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదటి 3 స్థానాలలో మల్లేశ్వరి 551, చరిత 544, శేషేంద్ర 527 మార్కులు సాధించారు. అలాగే నరసాపురం సెయింట్ థామస్ మార్తోమా పాఠశాలలో మొదటి రెండు స్థానాలలో తేజస్విని 568, లక్ష్మీ హర్షిని 549 మార్కులు సాధించారు.

## పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గిన ఉత్తీర్ణత,

**మోడల్ స్కూల్ మినహా మిగతా పాఠశాలల్లో పడిపోయిన ఉత్తీర్ణత**



**బనగానపల్లె ఏప్రిల్ 23 పల్లె వెలుగు** ప్రభుత్వము నిన్నటి దినం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో బనగానపల్లె మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థి విద్యార్థినిలు సరియైన ఫలితాలు సాధించలేక వెనుకబడిపోయారు. ఒక మోడల్ స్కూల్ మినహా ఇల్లూరు కొత్తపేట, యాగంటి పల్లె, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తీర?త శాతం తగ్గిపోయింది. మోడల్ స్కూల్లో 74 మంది పరీక్షకు హాజరవుగా 64 మంది విద్యార్థులు ఉత్తీర?త సాధించగా 12 మంది 500 కు పైన మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ రామలక్ష్మి తెలిపారు. ఇల్లూరు కొత్తపేట ఉన్నత పాఠశాలలో ఉత్తీర?త కొంతమేర తగ్గినది. 63 మంది విద్యార్థులకు గాను 48 మంది మాత్రమే పాసయ్యారు. బనగానపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తీర?త శాతం 118 మంది విద్యార్థులకు గాను 57 మంది ఉత్తీర?త సాధించగా 47.5 ఉతీర?త నమోదైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. యాగంటి పల్లె ఉన్నత పాఠశాలలో 60% మాత్రమే పాస్ అయినట్టు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. మోడల్ స్కూల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మహబూబ్ బాషా అనే విద్యార్థి 565 మార్కులు సాధించడంతో పాఠశాల ప్రిన్సిపల్ రామలక్ష్మి విద్యార్థిని అభినందించారు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు



**మహానంది ఏప్రిల్ 23 పల్లె వెలుగు** మహానంది మండలం ఆర్ ఎస్.గాజులపల్లి గ్రామ పరిధిలోని మహానంది– బోయలకుంట్ల రహదారి వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న గుర్తు తెలియని వాహనం ఢీకొందని స్థానికులు తెలిపారు.బుధవారం వారు తెలిపిన వివరాల మేరకు ..ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామానికి చెందిన శ్రీనివాసులు మరో వ్యక్తి ద్విచక్ర వాహనంపై వస్తుండగా,గుర్తుతెలియని వాహనం ఢీకొందని తెలిపారు.ఈ ప్రమాదంలో శ్రీనివాసులు అనే వ్యక్తికి తలకు తీవ్ర గాయాలు కాగా, మరో వ్యక్తి స్పృహాలో లేడని తెలిపారు.మహానంది రోడ్డు విభాగం పోలీస్ సిబ్బంది,స్థానికులు గాయపడిన వారిని 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై విచారణ చేపట్టారు.

## ఉగ్రవాదుల పిరికిపందల చర్యలను ఖండిస్తున్నాం




**కర్నూలు పల్లె వెలుగు ..** జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలనుసారం ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబు సూచనలతో జమ్మూ కాశ్మీర్ పహల్గామ్, బైసరన్ ఉగ్రవాద దాడిలో బలైన భారతీయులకు వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో గాంధీ విగ్రహం ముందర సంతాపం తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ దేశం మొత్తం ఈ రోజున ఐక్యతను స్ఫూర్తిని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యతను గుర్తు చేసుకుంటూ ఈ మూడు రోజులు సంతాప దినాలుగా జనసేన పార్టీ ప్రకటించందని తెలిపారు. ఈ కార్యక్రమంలో %ూదీఎ% సుబ్బయ్య, కటిక షబ్బీర్, రామ్మోహన్, మౌలాలి, నగేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు...

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 23 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో బుధవారం రాత్రి టౌన్ సీఐ యుగంధర్ ఆదేశాల మేరకు పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. పట్టణ ఎస్ఐ జయప్ప ఆధ్వర్యంలో వాహనదారులను తనిఖీలు చేశారు. ఎస్ఐ జయప్ప మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# పది ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు..

### మండల టాపర్ గా శాంతినికేతన్ విద్యార్థిని.

### ఆటో డ్రైవర్ కుమార్తెకు 584 మార్కులు

**మహానంది, ఏప్రిల్ 23 పల్లె వెలుగు:-** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.మహానంది మండలంలో 463 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 311మంది ఉత్తీర?త సాధించారని మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య పేర్కొన్నారు.గాజులపల్లి గ్రామంలోని శాంతినికేతన్ పాఠశాల విద్యార్థిని షేక్ ఆధీయ తబస్సుమ్ పదో తరగతి పరీక్షల ఫలితాల్లో 572 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది.అలాగే శివరామక ృష? పాఠశాలలో ఏ .అరుణ్ 558 మార్కులు, జిల్లా పరిషత్ పాఠశాలలో ఎం .లక్ష్మీదేవి 556 మార్కులు,క్రీస్తు జ్యోతి పాఠశాలలో కె .సాయి విష? గౌడ్ 535 మార్కులు,అలాగే తిమ్మాపురం లోని ఏపీ మోడల్ స్కూల్ కమలాకర్ అనే విద్యార్థి 565 మార్కులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాగ తరుణ్ 509, సాధించారు. అలాగే పలు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.ఆటో డ్రైవర్ కుమార్తె మండలంలో మంచి ఉత్తీర?త సాధించి మండలంలో టాపర్ గా నిలిచింది.మహానంది మండలం తమడపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దూదేకుల మౌలాలి(బుజ్జి)కూతురు దూదేకుల నిహారిక పదవ తరగతి ఫలితాల్లో 584 మార్కులు,తెలుగుదేశం పార్టీ మహానంది మండల అధ్యక్షుడు ఉల్లి మధు కుమార్తె ఉల్లి శివ మేఘన 582 మార్కులతో ఉత్తీర?త సాధించించారు. పదవ తరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, బంధువులు,పలువురు అభినందించారు.







# దొర్నిపాడుజెడ్పీ పాఠశాలవిద్యార్థులప్రభంజనం

### పాఠశాల చరిత్రను తిరగరాయించిన ఉపాధ్యాయుల కృషి

### నియోజకవర్గం టాపర్ గా 587మార్కులు సాధించిన ఎ. మహేశ్వరి

**దొర్నిపాడు ఏప్రిల్ 23 పల్లె వెలుగు)** నంద్యాల జిల్లా దొర్నిపాడు మండలం -ఆళ్లగడ్డ నియోజకవర్గం టాపర్ గాదొర్నిపాడు జడ్ పి హై స్కూల్ విద్యార్థిని పదవ తరగతి లో ఎ మహేశ్వరీ 587మార్కులు సాధించి నియోజకవర్గం టాపర్ గా నిలిచింది. ఉపాధ్యాయుల క ృషితో పాఠశాల చరిత్ర ను తిరగ రాయించారనివిద్యార్థుల తల్లి అంటున్నారు, దొర్నిపాడు జడ్ అత్యుత్తమ ఫలితాలు సాధించిపాఠశాల కీర్తి ని పెంచారు. ఎ మహేశ్వరీ 587, టీ సాయి ధనుష్ 572,కె సౌజన్య 564, యస్ జువేరియా 563,సయ్యద్ సాహిన్ 561, ఎ పూర? 560 సాదించి టాప్ 5నిలిచారు. వీరే కాక పాఠశాల లో 108విద్యార్థులు పరీక్ష వ్రాయాగా అందులో 105పాస్ అయ్యారు. ఈ పాస్ అయినా వారిలో దాదాపు 500మార్కులు సందించిన వారు 50శాతం కలరు ఈ సందర్భంగాశ్రీనివాస రావ్ మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాల లో చదివే విద్యార్థులు .భూమి లో దాగి ఉన్నాబంగారం లాంటి వారని వీరిని వెలికి తీయవలిసిన భద్యత తల్లి తండ్రులు గా మీకు చదువు చెప్పే ఉపాధ్యాయులుగా మాకు ఉందిఅన్నారు ప్రభుత్వపాం్శాలలాలు అంటే చిన్న చూపు ఉండేదని. దాన్ని మా విద్యార్థులు చేరిపి వేసారన్నారు అన్నారు. పిల్లలను క్రమశిక్షణ ఉండేలా చుడా వలిసిన భాద్యత తల్లి తండ్రులదని. చదువు చెప్పే భాద్యత ఉపాధ్యాయులు గా మాకు ఉందన్నారు తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టి గా విద్యార్థుల భాద్యత తీసుకున్నప్పుడు విద్యార్థులకు. బంగారు బాసట. వేసిన వాళ్ళం అవుతామన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అందుకు సహకరించిన ఉపాధ్యాయులను యమ్ ఈ ఒ లు మనోహర్ రెడ్డి, శ్రీనివాసులు అభినందించారు. ఈ కార్యక్రమం లోపి యమ్ సి చైర్మెన్ సుధాకర్ ఉపాధ్యయు లు జి జయ లక్ష్మి, కె సి మౌలాలీ వి రమణ ఐ శ్రీనివాస రెడ్డి వై రవి ప్రకాష్, డి రాజు కె మల్లి కార్జున దేవేంద్ర, రమణయ్య, యమ్ గౌడ్, విశ్వనాథ్ రెడ్డి చెన్నయ్య, యమ్ అల్తాఫ్ పి, బాల కోటి రెడ్డి లు పాల్గొన్నారు

# ఉపాధి హామీ లో పండ్ల తోటల పెంపకం

**జూపాడుబంగ్లా ఏప్రిల్ 22 పల్లె వెలుగు** ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకం చేపట్టాలని మండలంలో ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు . బుధవారం ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకంపై ఎంపీడీవో డి. గోపిక ృష? అధ్యక్షతన కన్సల్టెన్షన్ డిపార్ట్మెంట్ తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హార్టికల్చర్ ఆఫీసర్ తేజస్విని, కోర్స్ డైరెక్టర్ ఇస్మాయిల్, ప్లాంటేషన్ సూపర్వైజర్ రవి, ఏపీఓ రేష్మ , ఏపీఎం అంబమ్మ, అవగాహన కల్పించారు. ఈ సందరరేగా ఎంపీడీవో డి. గోపిక ృష?, హార్టికల్చర్ తేజస్విని, కోర్సు డైరెక్టర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ సన్న, చిన్న కారు, రైతులకు పండ్ల తోటల పెంపకానికి అవకాశం అవకాశం ఉందన్నారు . రైతులు పండ్లతోటల సాగుతో తక్కువ పెట్టుబడి తో రైతులు అధిక లాభాలు పొందవచ్చు అన్నారు . రైతులు ఆదాయం పెంచేందుకు పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలని అన్నారు. ఈ పథకం కింద మామిడి, నిమ్మ, సీతాఫలం, దానిమ్మ, సపోటా, జామ, కొబ్బరి, నేరేడు,అంజీర,రేగు, పండ్ల తోటలు పెంచేలా చర్యలు తీసుకుంటారు. ఆసక్తి కలిగిన రైతులు వారి భూమిలో పంటలు పండించేందుకు దరఖాస్తు చేసుకున్న వెంటనే ఉపాధి హామీ కూలీలతో గుంతలు తీస్తారు. అనంతరం మొక్కలు నాటి నుంచి తోటల పెంపకానికి బాటలు వేస్తారు. మొక్కలు రక్షణ నిర్వహణ కోసం ఉపాధి హామీ ద్వారా నిధులు మంజూరు చేస్తారు. దీనికి అవసరమైన సలహాలు సూచనలు అధికారులు ఇస్తారన్నారు. భూమి సారాన్ని బట్టి ఉద్యాన శాఖ అధికారులు సూచనల మేరకు పండ్లతోటల పెంపకం పూర్తి చేయిస్తారు. దిగుబడి వచ్చేవరకు సాయం చేసి రైతులకు ఆర్థికంగా ఉపయోగపడేలా చేయడం వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. మండలంలోని చిన్నా సన్నకారు రైతులు మాత్రమే అర్హులు ఒక రైతు గరిష్టంగా ఐదు ఎకరాల భూమి, జాబు కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ఉంటేనే అవకాశం ఉంటుంది అన్నారు. మల్లె, గులాబి, పూల తోటలు, మునగ,0.25 1ఎకరా వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులకు లబ్ధి చేకూర్చేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి ఒప్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ నజీర్, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్,ఆర్టికల్చర్ అసిస్టెంట్స్, అగ్రికల్చర్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.




# భైరవాణి చెరువులో మట్టి అనుమతులు వెంటనే రద్దు చేయాలి





**మహానంది ఏప్రిల్ 23 పల్లె వెలుగు:-** మహానంది మండలంలోని గోపవరం గ్రామ సమీపంలోని భైరవాణి చెరువు నుండి రైల్వే పనుల కొరకు అధికారులుప్రభుత్వం మంజూరు చేసిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని వైసిపితో పాటు సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.భైరవాణి చెరువు వద్ద మన గ్రామం - మన చెరువు-మన రైతుల హక్కుతో రైతు సంఘాల నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. భైరవాణి చెరువు నుండి రైల్వే ట్రాక్ పనులకు దాదాపు లక్ష క్యూబిక్ మీటర్లు,క్యూబిక్ మీటర్ కు ఒక్క రూపాయితో తరలించడానికి మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు అనుమతులు ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నించారు.సారవంతమైన మట్టిని రైతుల పొలాలకు ఉపయోగించుకుంటే పంటలు సమృద్ధిగా పండుతాయని ఆశ భావం వ్యక్తం చేశారు.క్యూబిక్ మీటర్ ఒక్క రూపాయితో మట్టిని తరలించడానికి అనుమతించడంలో అంతర్యం ఏమిటని ఒక టిప్పర్ మట్టి దాదాపు 8000 రూపాయలకు బయట క్రయవిక్రయాలు జరుగుతున్న విషయాన్ని అధికారులు ఎందుకు గుర్తించలేకపోతున్నారని ప్రశ్నించారు.గ్రామస్తుల అనుమతితో పాటు, గ్రామ పంచాయతీ తీర్మానాలు లేకుండా,

దాదాపు 30 నుండి 40 ఎకరాల్లో లక్ష క్యూబిక్కుల బట్టి తరలించడానికి ఎలా అనుమతిస్తారు.అనుమతులు రద్దు చేయకుంటే రాష్ట్ర స్థాయిలో పోరాటం ముమ్మరం చేస్తామన్నారు.చెరువు నుండి నీటిని ఖాళీ చేసి మట్టి తరలింపుకు సంబంధిత కాంట్రాక్టర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల సాగు తాగునీటికి ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని,ఇందుకు బాధ్యత ఎవరు వహిస్తారని ఆ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో గోపవరం గ్రామ వైసిపి నాయకుడు పుల్లయ్య యాదవ్,సిపిఐ నాయకులు బాబా ఫక్రుద్దీన్ ,జూనియర్ న్యాయవాది పోల్ రాజు, ఎంఏ సుధాకర్ గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## చారిత్రక సంపదకు పరిరక్షణకు చర్యలు

**శ్రీశైలం ఏప్రిల్ 23 (పల్లె వెలుగు )**శ్రీశైలక్షేత్ర చారిత్రక సంపద పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్షేత్రంలోని పలు ప్రాచీనశాసనాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పరిపాలనాంశాల పరిశీలనలో భాగంగా కార్యనిర్వహణాధికారివారు స్థానిక పొట్టి శ్రీరాముల విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి తో కలసి క్షేత్రంలోని పలు పురాతన కట్టడాలను పరిశీలించారు. ఈ సందరరేగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ దివ్యక్షేత్రంగా, పవిత్రతీర్థంగా, భక్తి ఆధ్యాత్మిక కేంద్రంగా, సాంస్కృతిక, విద్య, వైద్య నిలయంగా శ్రీశైలక్షేత్రం వెలుగొందిందని చెప్పేందుకు క్షేత్ర చారిత్రకసంపద ఎంతగానో దోహదపడుతుందన్నారు. అందుకే క్షేత్రంలోని చారిత్రిక సంపద పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. ఇటీవల పునరుద్ధరించిన పంచమఠాలను భక్తులు ఒకేసారి దర్శించేందుకు వీలుగా అన్ని మఠాలను కలుపుతూ ( ఒకేసర్క్యూట్గా) ఏకదారిని నిర్మించే పనులను ప్రారంభించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. విభూతిమఠం ముందుభాగములో గల ప్రాచీనమెట్ల మార్గానికి తగు మరమ్మతులు చేపట్టి ఆ మార్గాన్ని పునరుద్ధరించేందుకు కూడా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా క్షేత్రంలో పలుచోట్ల గల ప్రాచీన రాతి విగ్రహాలను తగు విధంగా పరిరక్షించాలన్నారు. పంచమఠాల ప్రాశస్త్యం తెలిసే విధంగా క్షేత్ర పరిధిలో అక్కడక్కడ సూచిక బోర్డులను కూడా ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ మరియు శ్రీశైలప్రభ విభాగాన్ని ఆదేశించారు. ఇంకా వారు మాట్లాడుతూ రుద్రాక్షమఠం మరియు విభూతిమఠ సమీపములో పురాతన చిత్రలిపి ఉన్నట్లుగా చరిత్రకారులు గుర్తించడం జరిగిందన్నారు. ఈ మఠాల సమీపములో బండపరుపుపై ( షీట్రక్స్) ఈ చిత్రలిపిని గుర్తించడం జరిగిందన్నారు. ప్రాథమికంగా వీటికాలం ప్రస్తుత వ్యవహార ఆంగ్లశకానికి చాలా పూర్వంనాటివిగా పలువురు చరిత్రకారులు భావిస్తున్నారన్నారు. చరిత్ర నిపుణుల సహకారముతో ఈ చిత్రలిపి విశ్లేషణకు చర్యలు చేపడతామన్నారు. ఇందుకుగాను చరిత్ర, శాసన పరిశోధకుల సలహాలను తీసుకోవడం జరుగుతుందన్నారు.



# పహాల్గాం ఉగ్రవాద ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశం

### ఒంటిమిట్టలో హిందూ పరివార సంస్థల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**ఒంటిమిట్ట, ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్ 23:** జమ్ము కాశ్మీర్‌లోని పహాల్గాంలో బుధవారం జరిగిన దారుణ ఘటనపై దేశమంతా తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. అమాయక యాత్రికులపై తీవ్రవాదులు జరిపిన కాల్పుల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర చింతన కలిగిస్తోంది. ఈ దుశ్చర్యను ఖండిస్తూ, కడప జిల్లా ఒంటిమిట్టలో బుధవారం సాయంత్రం హిందూ పరివార సంస్థల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఒంటిమిట్ట మాడవీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో వందలాదిమంది ప్రజలు పాల్గొన్నారు. చేతుల్లో కొవ్వొత్తులు, దేశభక్తి నినాదాలు మ్రోగిస్తూ ఊరేగిన వారంతా అమరులైన యాత్రికులకు అంజలి ఘటించారు. “పాకిస్తాన్ డౌన్ డౌన్”, “ఉగ్రవాదానికి అంతం చేయాలి. “ముష్కరులను ఉరితీయాలి” అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీకి మహిళలు, యువత, చిన్నారుల సహా అన్ని వయసులవారు పెద్ద సంఖ్యలో హాజరై తమ సంఘీభావాన్ని తెలియజేశారు.ఈ సందరరేగా హిందూ పరివార సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ, “జమ్ము కాశ్మీర్లో పర్యాటక వ ృద్ధిని అడ్డుకునేందుకు, భవిష్యత్తులో జరగనున్న అమర్నాథ్ యాత్రను నిలిపివేయాలనే కుట్రపూరిత ప్రయత్నంలో భాగంగా ఈ ఘోరహత్యలు జరుగుతున్నాయి. ఇది దేశ భద్రతకు తీవ్రమైన ముప్పు” అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ దాడిపై తీవ్రంగా స్పందించి, దోషులకు కఠినమైన శిక్షలు విధించాలని వారు డిమాండ్ చేశారు.ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనల హోరు మొదలైంది. పలు నగరాల్లో ప్రజలు స్వఛరేదంగా ర్యాలీలు నిర్వహిస్తూ అమరుల కుటుంబాలకు మద్దతు తెలుపుతున్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సమగ్ర పోరాటం నిర్వహించాలని కోరుతూ ప్రజలు గళమెత్తుతున్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలలు







**గూడూరు పల్లె వెలుగు ఏప్రిల్ 23 తారీకు** గూడూరు మండలంలోని 8 ప్రభుత్వ పాఠశాలలో 386 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 214 మంది ఉత్తీర?త సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి సునీలమ్మ తెలిపారు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 30 మంది విద్యార్థులు ఉత్తీర?త సాధించి 83 శాతం తో మండలంలో మొదటి స్థానం నిలువగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునగాల 78% ఉత్తీర?త సాధించి రెండవ స్థానంలో నిలిచారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడిపాడు 75% గూడూరు బాలికల జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల 71 శాతం ఏపీ మోడల్ స్కూల్ జూలకల్ 63 శాతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికలపాడు 62 శాతం గూడూరు బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 33 శాతం చనుగొండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 27% విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర?త సాధించారని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తెలిపారు జూలకల్లు ఏపీమోడల్ స్కూల్ నందు విద్యార్థులు సత్తా చాటారని ప్రిన్సిపాల్ దిల్షాద్ తెలిపారు. 600 కి 575 మార్కులు జయలక్ష్మిసాధించి స్కూల్లో మొదటి స్థానం నిలిచింది అన్నారు. ఉషారాణి 600 కి 570మార్కులు.గుణదీప్ సాయి.600కి551మార్కులు.సాధించారన్నారు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను జులకల్ మోడల్ స్కూల్ పాఠశాలలో సన్మానించారు ఇంతటి ఘన విజయానికి కారణమైన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు

## పదవ తరగతి ఫలితాలలో సత్తా చాటిన కేజీబీవీ 82.22 శాతం ఉత్తీర్ణత







**సి.బెళగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 23 తారీకు** సి.బెళగల్ మండలంలో 12 ప్రభుత్వ పాఠశాలల్లో 700 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 373 మంది ఉత్తీర?త సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారులు జ్యోతి, ఆదం భాషలు తెలిపారు. వీరిలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 45 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 37 మంది విద్యార్థినులు ఉత్తీర?త సాధించి 82.22 శాతం తో మండలంలో మొదటి స్థానంలో నిలవగా, సంగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 76 శాతం ఉత్తీర?త సాధించి రెండవ స్థానంలో నిలిచారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 72శాతం, ఇనగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 68 శాతం ఉత్తీర?త , కంబదహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 65శాతం, సి.బెళగల్ ఆదర్శ పాఠశాలలో 63 శాతం, బురాన్ దొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 62 శాతం, సి.బెళగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 50 శాతం, ముడుమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 48 శాతం, కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 44 శాతం, మారం దొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 42.8 శాతం, పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 34. 57% విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర?త సాధించారని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పదవ తరగతిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లోని శరత్ కుమార్ 555 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా, సంగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని బి.సుజాత 551 మార్కులతో రెండవ స్థానంలో నిలువగా, బురాన్ దొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బి.వినయ్ కుమార్ 548 మార్కులతో మూడవ స్థానంలో నిలిచారు.

# పంట నష్టపోయిన రైతులకు త్వరలోనే నష్టపరిహారం వచ్చేలాగా చేస్తాం





## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 23పల్లె వెలుగు** చాగలమర్రి మండలం చిన్న వంగలి పెద్ద వంగలి గ్రామంలో ఇటీవల కురిసినటువంటి అకాల వర్షానికి బొప్పాయి అరటి కొండ తోటలకు నష్టపోవడం జరిగిందిలి ... చాగలమర్రి మండలంలో అరటి 232 ఎకరాల్లో బొప్పాయి 139 ఎకరాల్లో నాటడం జరిగింది పంట నష్టమైన రైతులకు త్వరలోనే నష్టపరి హారం వచ్చేలాగా చూస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.. సంబంధిత అధికారులతో రెండు రోజుల్లో సమావేశం పెట్టుకుని ఆళ్లగడ్డ నియోజకవర్గం లో నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం వచ్చేలాగా చూస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు... ఆళ్లగడ్డ తాలూకాలో బొప్పాయి సాగు చేస్తున్నారో అక్కడ ట్యూటీ ఫ్రూటీ మిషనరీ పెట్టడానికి ఎవరైనా రైతులు ముందుకు వస్తారో వారికీ ప్రభుత్వం నుంచి మేము సహాయం చేస్తామని అలాగే సబ్సిడీ ఇప్పిస్తామని గతంలో ఇచ్చిన లాగా రైతులకు ట్రాక్టర్లు ఇప్పిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు జిల్లా.. కలెక్టర్ ఔట్ అఫ్ లో ఉన్నారు రెండు రోజుల్లో అందుబాటులోకి వస్తారు కచ్చితంగా కలెక్టర్ తో మాట్లాడి నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేసేలాగా చూస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు.

# హేమావతి జడ్పీహెచ్ఎస్ స్కూల్ 10 వ తరగతి ఫలితాల్లో టాపర్లు వీరే

### ప్రతిభకు శుభాకాంక్షలు తెలిపిన తల్లిదండ్రులు



**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 23:** మండల పరిధిలోని హేమావతి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని జీ లిఖిత 2024-2025 సంవత్సరం కు గానూ పదవ తరగతి అభ్యసిస్తున్న తమ ప్రతిభను చాటుకున్నారు. హేమావతి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరిచిన మహాలక్ష్మి లక్ష్మీనారాయణ కుమార్తె జీ లిఖిత అనే విద్యార్థిని 600 మార్కులకు గానూ 540 మార్కులను సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలువగా వెంకటరమణప్ప హోటల్ వారి సువర?మ్మ శ్రీనివాసుల కుమార్తె ఎస్ పూరి?మ అనే విద్యార్థిని 600 మార్కులకు గానూ 524 మార్కులకు సాధించి ద్వితీయ స్థానంలో నిలువగా పి ప్రియా అనే విద్యార్థిని 600 మార్కులకు గానూ 501 సాధించి త ృతీయ స్థానంలో నిలిచిందని అదేవిదంగా విద్యాలయంలో పదవ తరగతి విద్యనభసస్తున్న వారందరూ మంచి ఫలితాలు సాధించడం సంతోషకరమని వారందరికీ వారందరికీ ఇవే మా శుభాకాంక్షలు అని పాఠశాల సిబ్బంది ప్రకటనలో తెలిపారు. ముందు ముందు చదువులలో మంచి ప్రతిభను కనబరిచి మన గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకోవాలని జి లికిత చిన్నాన్న హేమావతి న్యాయవాది క ృష?మూర్తి సూచిస్తూ ప్రత్యేకంగా అభినందించారు.

# దొర్నిపాడు జడ్పీ పాఠశాల విద్యార్థులప్రభంజనం

### పాఠశాల చరిత్రను తిరగరాయించిన ఉపాధ్యాయుల కృషి నియోజకవర్గం టాపర్ గా 587మార్కులు సాధించిన ఎ. మహేశ్వరి



**నంద్యాల జిల్లా దొర్నిపాడు** మండలం -ఆళ్లగడ్డ నియోజకవర్గం టాపర్ గాదొర్నిపాడు జడ్ పి హై స్కూల్ విద్యార్థిని పదవ తరగతి లో ఎ మహేశ్వరీ 587మార్కులు సాధించి నియోజకవర్గం టాపర్ గా నిలిచింది. అత్యుత్తమ ఫలితాలు సాధించిపాఠశాల కీర్తి ని పెంచార నీ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు అన్నారు ఎ,మహేశ్వరీ 587, టీ సాయి ధనుష్ 572,కె సౌజన్య 564, యస్ జూవేరియా 563,సయ్యద్ సాహిన్ 561, ఎ పూర? 560 సాదించి టాప్ 5నిలిచారు. వీరే కాక పాఠశాల లో 108విద్యార్థులు పరీక్ష వ్రాయాగా అందులో 105పాస్ అయ్యారు. ఈ పాస్ అయినవారిలో దాదాపు 500మార్కులు సాధించినవారు 50శాతం కలరు, ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడుశ్రీనివాస రావ్ మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాల లో చదివే విద్యార్థులు .భూమి లో దాగి ఉన్నాబంగారం లాంటి వారని వీరిని వెలికి తీయవలిసిన బాధ్యత తల్లి తండ్రులు గా మీకు చదువు చెప్పే ఉపాధ్యాయులుగా మాకు ఉందిఅన్నారు ప్రభుత్వపాఠశాలలాలు అంటే చిన్న చూపు ఉండేదని. దాన్ని మా విద్యార్థులు చేరిపి వేసారన్నారు పిల్లలను క్రమశిక్షణ ఉండేలా చుడ వలిసిన భాద్యత తల్లి తండ్రులదని. చదువు చెప్పే భాద్యత ఉపాధ్యాయులు గా మాకు ఉందన్నారు తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టి గా విద్యార్థుల భాద్యత తీసుకున్నప్పుడు విద్యార్థులకు. బంగారు బాసటవేసిన వాళ్ళం అవుతామన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అందుకు సహకరించిన ఉపాధ్యాయులను యమ్ ఈ ఒ లు మనోహర్ రెడ్డి, శ్రీనివాసులు అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎస్ యమ్ సి చైర్మెన్ సుధాకర్ ఉపాధ్యయు లు జి జయ లక్ష్మి, కె సి మౌలాలీ వి క్ట్ రమణ ఐ శ్రీనివాస రెడ్డి వై రవి ప్రకాష్, డి రాజు కె మల్లి కార్జున దేవేంద్ర, రమణయ్య, యమ్ గౌడ్, విశ్వనాథ్ రెడ్డి చెన్నయ్య, యమ్ అల్తాఫ్ పి, బాల కోటి రెడ్డి లు పాల్గొన్నారు

# మాధవరం వన్ నందు నాకాబంది కార్యక్రమం

**సిద్ధవటం పల్లె వెలుగు ఏప్రిల్ 23** మండలంలోని మాధవరం గ్రామపంచాయతీలో బుధవారం సి ఐ బాబు ఆధ్వర్యంలో నాకాబంది కార్యక్రమం నిర్వహించారు కొత్త వ్యక్తులు గ్రామాల్లో తారాసబడితే సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు తెలిపారు కడప జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు ఆధ్వర్యంలో మండలంలోని మాధవరం1 గ్రామం లో బుధవారం నాకాబంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందరరేగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు మాట్లాడుతూ చోరీల నియంత్రణలో భాగంగా కడప ఎస్పీ ఆదేశాలతో కార్టన్ అండ్ సెర్చ్ నిర్వహించి ప్రతి గ ృహాన్ని తనిఖీల్లో భాగంగా ఆధార్, రేషన్, డోర్ నెంబర్లు గుర్తించడానికి ప్రణాళిక రూపొందిస్తామని అనుమానితులు ఎవరైనా గ్రామంలో ఉంటే మాకు వెంటనే సమాచారం తెలపాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, ఒంటిమిట్ట మండల ఎస్సై శివప్రసాద్ ఏఎస్ఐ సుబ్బరామచంద్ర స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న నంద్యాల వరదరాజు రెడ్డి ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 23** చెన్నమరాజు పల్లె గ్రామం నందు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ చెన్నమరాజు పల్లె గ్రామం నందు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రోడ్డు మీద ఇబ్బంది కరంగా ఉన్నందువలన గ్రామస్తుల వినతి మేరకు ఇక్కడ మంచి వాతావరణంలో ఈ పాఠశాలను కట్టామని తెలియజేశారు.విద్యార్థులందరూ ఇటువంటి మంచి వాతావరణంలో ఉన్న ఈ పాఠశాలలో బాగా చదువుకొని ఉపాధ్యాయులకు,తల్లి తండ్రులకు మరియు గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి అభివ ృద్ధి కమిటీ సభ్యులు వరుణ్ కుమార్ రెడ్డి ,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### మట్టి పెల్లలు పడి చనిపోయిన ఇద్దరు భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం

# ఒక్కొక్కరికి 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించి ఆదుకోవాలి.

**గూడూరు పల్లె వెలుగు ఏప్రిల్ 23 తారీకు** మంగళవారం గూడూరు పట్టణంలో ప్రైవేటు వ్యక్తుల స్థలంలో పునాదులు తీస్తూ మట్టి పేల్లలు మీద పడి చనిపోయిన ఇద్దరు భవనిర్మాణ కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి 25 లక్షల చొప్పున ఎక్స్ క్రేసియా ఇచ్చి ఆ కార్మికుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం,డి,అంజిబాబు డిమాండ్ చేశారు మట్టి పెల్లలు పడి మ ృతి చెందిన భవనిర్మాణ కార్మికుల భౌతిక కాయాలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం,డీ అంజిబాబు, సిఐటియు మండల అధ్యక్షుడు గుంటప్ప, మండల కార్యదర్శి జె మోహన్, మండల నాయకులు దానమన్న, అమాలి కార్మిక సంఘం నాయకులు చిన్న రాజు,సురేష్, చిరంజీవి లు సందర్శించి చనిపోయిన భవన నిర్మాణ కార్మికుల భౌతిక కాయాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది, అనంతరం అంజి బాబు కార్మికుల కుటుంబాలను పరామర్శించడం జరిగింది,,.. ఈ సందరరేగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు మాట్లాడుతూ. పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు మట్టి పెల్లలు పడి ఇద్దరు భవనిర్మాణ కార్మికులు సోమన్న, మధు లు చనిపోవడం బాధాకరమైన విషయమని, మ ృతి చెందిన మధు, సోమన్నలు అనేక సంవత్సరాలుగా భవన నిర్మాణంలో కార్మికులుగా పనిచేస్తూ వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని, మధు కు ఈ మధ్యకాలంలో వివాహమైందని, సోమన్నకు ఇద్దరు ఆడపిల్లలు ఒక కుమారుడు ఉన్నాడని, కార్మికుల మ ృతితో వారి కుటుంబాలు పోషించే పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రమాదవశాత్తు చనిపోయిన భవనిర్మాణ కార్మికులకు ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇచ్చి అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఆయన డిమాండ్ చేశారు, భవనిర్మాణ కార్మికులకు కోసం సంక్షేమ బోర్డు ఏర్పడిందని, సంక్షేమ బోర్డులో ఉన్న నిధులతో భవనిర్మాణ కార్మికులకు ఏవైనా ప్రమాదాలు జరిగితే ఆ నిధులను ఇచ్చి కార్మికుల కుటుంబాలను ఆదుకునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని,గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఉన్నప్పుడు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులోని కొంతమేర నిధులను ఇతర సంక్షేమ పథకాలకు ఉపయోగించారాని, అదేవిధంగా గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను మొత్తం ఇతర సంక్షేమ పథకాలకు ఉపయోగించడంతో సంక్షేమ బోర్డులో నిధులు లేక 2020 సంవత్సరం నుండి ప్రమాదాలకు గురైన భవనిర్మాణ కార్మికులకు ఎటువంటి బెనిఫిట్స్ రావడంలేదని, భవనిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఉపయోగించాల్సిన బోర్డులను నిధులను ఇతర పథకాలకు ఉపయోగించడం దుర్మార్గమని,ఇది ప్రభుత్వాల నిర్లక్ష్యమని,సంక్షేమ బోర్డులో నిధులు ఉండి ఉంటే భవనిర్మాణ కార్మికులకు ఇటువంటి ఘటనలు జరిగేటప్పుడు బోర్డులోని నిధులతో ఆ కుటుంబాన్ని ఆదుకునే పరిస్థితి ఉండేదని,, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు నిధులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు

# ఆళ్లగడ్డలో జనసేన పార్టీ నాయకుల నిరసన..




**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 23 పల్లె వెలుగు** జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై పాక్ ఉగ్రవాదులు 28 మందిని కాల్చివేయడాన్ని ఖండిస్తూ జనసేన పార్టీ మూడు రోజులపాటు సంతాప దినాలుగా ప్రకటించింది. డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇందులో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలో బుధవారం సాయంత్రం ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తలు కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ దాడిని జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య తీవ్రంగా ఖండించారు. ఈ సందరరేగా అమరులైన వారికి అశ్రునైనాలతో నివాళి అర్పించారు. ఇందుకు బాధ్యులైన వారిని ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాలు ఎట్టి పరిస్థితుల్లో క్షమించబోరన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీమ్ వర్క్ తో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలపాలి..

### త్రాగునీటి ఎద్దడి నివారణకు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలి.. ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో మౌలిక సదుపాయాలు పూర్తిచేయాలి.. పిజిఆర్ఎస్ లో అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి.. రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్..



**ఏలూరు చీఫ్ బ్యూరో ,ఏప్రిల్,23: పల్లె వెలుగు** పేద ప్రజల సంక్షేమం ఆకాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలు సాధించడానికి అధికారులంతా టీమ్ వర్క్ తో పనిచేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ల్యాండ్ అసైన్మెంట్ ఇతర అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా అధికారులు, తహశీల్దార్లు, యంపిడివోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలిసి పనిచేయడం ద్వారా సమస్యలకు మరింత సమగ్రమైన పరిష్కారాలను కనుగొనవచ్చన్నారు. టీమ్ వర్క్ ద్వారా పనులు వేగంగా, సమర్ధవంతంగా పూర్తవుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లాను ఐదో స్థానం నుంచి మూడవ స్థానానికి తీసుకురావాలన్నారు. ల్యాండ్ అసైన్మెంట్ లో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఒక ప్రణాళిక బద్ధంగా ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేసి పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల పరిస్థితులు కల్పించాలన్నారు. జిల్లా పారిశ్రామికంగా అభివ ృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. పి-4 కార్యక్రమం కింద ప్రతి కుటుంబంలో ఒకరికి ఉపాధి, వ్యాపారవేత్తగా తీసుకురావడానికి అనువైన పరిస్థితులు కల్పించాలన్నారు. జిల్లాలో వెదురుతో తయారుచేసే ఉత్పత్తులకు ఇతర జిల్లాలలో మార్కెటింగ్ సదుపాయం కలిగే విధంగా నైపుణ్య శిక్షణ అందించాలన్నారు. వారికి అవసరమైన వెదురు సరఫరాలో ఎటువంటి అవరోధాలు లేకుండా అటవీశాఖ అధికారులు చూడాలన్నారు. ప్రభుత్వం అమలుచేసే అన్ని సంక్షేమ కార్యక్రమాలు పార్టీలకు అతీతంగా క్షేత్రస్థాయిలో చివరిస్థాయి వరకు అర్హులైన లబ్దిదారులకు అందించడంలో శ్రమించాలన్నారు.

దీపం పథకం మొదటి దశలో సబ్సిడీ అందించామని, అదే విధంగా రెండవ దశలో కూడా లబ్దిదారులకు అందించడంలో ఎంపిడివోలు, తహశీల్దార్లు సమిష్టిగా సమీక్షించాలన్నారు. హౌసింగ్ విషయంలో కూడా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలన్నారు. త్వరలో 9,407 కోట్ల రూపాయలతో తల్లికి వందనం అమలు చేయబోతున్నామన్నారు. ఈ విషయంలో వాస్తవాలను ప్రజల్లోకి విస్త ృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం వర్తంప చేస్తామన్నారు. జూన్ 12న పాఠశాలలు తెరచిన వెంటనే రాష్ట్రంలోని 41 వేల పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టల్స్ లో మధ్యాహ్నం భోజనం పథకం అమలుకు నాణ్యమైన బియ్యం సరఫరాచేసే కొత్త విధంగా ప్రభుత్వం అమలు చేయబోతుందన్నారు. త్రాగునీటి విషయంలో అత్యధిగా ప్రాధాన్యతనిచ్చి నీటి ఎద్దటి నివారణను ఛాలెంజ్ గా తీసుకోవాలన్నారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్ వారి దగ్గర అందుబాటులో నిధులు ఉంచడమైందన్నారు. మరి ముఖ్యంగా పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో మౌలిక సదుపాయాల పనులకు ప్రాధాన్యతనిచ్చి నిధులు కేటాయించాలన్నారు. ఈ విషయంలో సంబంధిత శాఖలు అన్నీ సమన్వయంతో పనిచేయాలన్నారు. అంత్యోధయ అన్నయోజన కింద ప్రతి కుటుంబానికి 35 కిలోలు బియ్యం ఉచితంగా అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ విధంగా ఏలూరు జిల్లాలో 8 వేల మందికి అందిస్తున్నామన్నారు. జిల్లా అభివ ృద్ధే ద్యేయంగా ప్రతినెలా రెండు మూడు రోజులు జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తామని తెలిపారు. రెవిన్యూ సమస్యలు తలెత్తకుండా తహశీల్దార్లు తమ స్థాయిలో స్పందిస్తే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ల వరకు రావని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో విస్త ృతంగా పర్యటించి చిన్న చిన్న సమస్యలు తమ స్థాయిలోనే పరిష్కరించాలన్నారు. మరి ముఖ్యంగా ప్రతి సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ లో అందే అర్జీలను వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలన్నారు. ప్రజల నుంచి వినతులను, సమస్యలను గౌరవ ప్రధంగా స్వీకరించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో అమలుచేసే కార్యక్రమాల సమాచారాన్ని ఆయా స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుని ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, వివిధ శాఖల అధికారులు, తహశీల్దార్లు, యంపిడివోలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ భవానీ శంకర స్వామి పునః ప్రతిష్ఠ కార్యక్రమం

### ముఖ్య అతిథిగా హాజరైన చమర్తి జగన్ మోహన్ రాజు

**సిద్ధవటం ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్ 23** శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని,ఆయన పునః ప్రతిష‘ కు తాము హాజరవ్వడం పూర్వ జన్మ సుక ృతమని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం భాకరాపేటలో శ్రీశ్రీశ్రీ భవాని శంకర స్వామి పునః ప్రతిష‘ కు చమర్తి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందరరేగా ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వేదమంత్రాలతో అర్చకులు ఆయనను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భాకరాపేటలో ప్రజల భాగస్వామ్యంతో పరమశివుని ఆలయం నిర్మించడం ఎంతో ఆనందంగా ఉందని, అందులో తాను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఆ శివుని ఆశీస్సులతో భాకరాపేట ప్రజలతోపాటు, అందరూసుభిక్షంగాఉండాలని,ప్రతిఒక్కరికుటుంబాలుసంతోషంతోఉండాలనిఆయన ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలోటిడిపి కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





# రామప్ప లో ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలన.







## వివిధ దేశాల సుందరీమణులు పాల్గొనే కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 23( పల్లె వెలుగు ) వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు మే 14వ తేదీన ములుగు జిల్లా పర్యటన కు వస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమం విజయవంతంగా సాగేవిధంగా అధికారులు క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. బుధవారం వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామం లోని రామప్ప ఆలయం, హరిత హోటల్, ఇంటర్ప్రిటేషన్ సెంటర్ లలో జరుతున్న పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ రాజధాని హైదరాబాద్ నగరం లో నిర్వహించే ప్రపంచ సుందరీ పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు హైదరాబాద్ నుండి ములుగు పర్యటనలో భాగంగా రామప్ప దేవాలయం ను సందర్శించనున్న నేపథ్యంలో రామప్ప పరిసర ప్రాంతాన్ని స్వాగత ఆర్చ్, ఆలయంను లైటింగ్ తొ సుందరికరించి, గ్రీనరీ పెంచాలని, స్వాగత ఏర్పాట్లు, కాకతీయ కట్టడాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందరరేగా ఆయా దేశాల సుందరి మనలను పర్యాటక ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు. ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రపంచానికి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం చరిత్రక విశేషాలను తెలియజేసేందుకు లభించిన ఈ అవకాశాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, పర్యాటక అభివ ృద్ధి సంస్థ అధికారులు, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, మండల అధికారులు, షో బోట్ ఈవెంట్ ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి మార్కులతో కుప్పం పబ్లిక్ స్కూల్ విద్యార్థులు




చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు ) ఏప్రిల్ 23 : కుప్పం పబ్లిక్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. విద్యార్థులు కుప్పం పట్టణంలోని అగ్రగామి మార్కులు సాధించి ఘనవిజయం సాధించారు. పి కిరణ్ కుమార్ 586/600, అక్షర 580/600, కే రుచిత 579/600 మార్కులు సాధించారు. 550 మార్కులు 18 మందికి పైగా విద్యార్థులకు వచ్చాయి. 500 మార్కులు పైగా సాధించిన వారు 16 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. తెలుగులో ఒకరికి, హిందీలో ఒకరికి, గణితంలో ఇద్దరికీ, సోషల్ లో 9 మందికి100 కి 100 మార్కులు సాధించారు. మిగతా విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీరు?లయ్యారు. ఇంతటి ఘన విజయానికి కారణమైన విద్యార్థులు, ఉపాధ్యాయులను పాఠశాల చైర్పర్సన్ శాంత నాగరాజ్, బీసీఎన్ విద్యా సంస్థల సీఈవో సాగర్ రాజ్, ప్రధానోపాధ్యాయురాలు దమయంతి, ప్రియ విద్యార్థులను అభినందించారు.




# ఉన్నత చదువులు చదివి జిల్లాకు మంచి పేరు తేవాలి.

**చదువు తో పాటు సేవాభావం కలిగి ఉండాలి.**
**పుట్టిన వాడు గిట్టక తప్పదు.**
**సేవ భావం చేసినప్పుడే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుంది.**
**ప్రతి ఒక్కరూ మంచితనాన్ని నేర్చుకోవాలి.**
**ఇంటర్ విద్యార్థినీ, విద్యార్థులకు సన్మాన కార్యక్రమం లో....**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 23( పల్లె వెలుగు ఉన్నత చదువులు చదవడం గొప్పకాదని, ఉన్నత చదువులు చదివిన వారు సేవాభావం కలిగి ఉండి సేవ చేసినప్పటికీ వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను ప్రకటించిన సందరరేలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థినీ, విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు మొదటి స్థానంలో నిలవడం ఆశించదగ్గ విషయమని, ఎంత నేర్చుకున్నాం అనేది ముఖ్యం కాదని నేర్చుకునే విషయాలు అనేకంగా ఉంటాయని అన్నారు. ఎవరైనా సముద్రాన్ని దాటగలరు కానీ జ్ఞానం

ఎంత నేర్చుకున్న సరిపోదని అన్నారు. పోటీ పరీక్షల్లో నెగ్గడానికి జ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత చదువులు చదివిన వారు సేవ భావం లేనప్పుడు వారి చదువుకు గుర్తింపు ఉండదని అభిప్రాయపడ్డారు. ఉన్నత చదువులు చదివిన వారు మారుమూల గ్రామాలలోని ప్రజలకు సేవలు అందించడానికి ముందుకు రావాలని, తాను సైతం భీకరమైన కరోనా సమయంలో ఏజెన్సీ గ్రామాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడంతోనే తనకు గుర్తింపు లభించిందని వివరించారు. పిల్లలను పెద్దలను గౌరవించడం నేర్చుకోవడంతో పాటు సమాజ సేవ బాధ్యతలను నేర్చుకోవాలని, హాయ్ అనే పలకరింపు పదం మన సంస్కారం కాదని, నమస్కారం అని తెలిపారు. ములుగు జిల్లా విద్యార్థులలో పాటు తాను బాధ్యతలు వహిస్తున్న అసిఫాబాద్ జిల్లా విద్యార్థులు రెండవ స్థానంలో ఉండడం తనకు గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి



రాష్ట్రంలో దేశంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, ములుగు జిల్లా విద్యార్థిని విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలపడానికి కలెక్టర్, విద్యాశాఖ అధికారులు చొరవ చూపడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేయడంతో పాటు సన్మాన కార్యక్రమాన్ని, పలు స్వఛరేద సంస్థల ద్వారా అవార్డులు ఇప్పిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో ఎదుగుతూ సమాజ స్థితిగతులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశం లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి చంద్రకళ, లెక్చరర్లు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మూలపల్లి పరిసర ప్రాంతాలలో చిరుత సంచారం

సిద్దవటం ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్23 సిద్ధవటం, మండలంలోని మూలపల్లి గ్రామ సమీపాన కడప ఫారెస్ట్ రేంజ్ పరిధి కనుమలోపల్లి బీట్ లో చిరుతపులి, చిరుత కూనలు సంచారం చేయడంతో గ్రామ ప్రజలకు చుట్టుపక్కల పొలాల రైతులకు గత కొన్ని రోజుల కిందట గ్రామంలో నివాసం ఉన్న రాజశేఖర్ యాదవ్ అనే వ్యక్తి మేక కనపడకపోవడంతో గ్రామంలో చుట్టుపక్కల గాలింపు చేపట్టగా గ్రామ సమీపాన అటవీ ప్రాంతంలో చిరుతదాడిలో మ ృతి చెందినట్లు గ్రామస్తులు గుర్తించారు మంగళవారం రాత్రి చిరుత పులి, రెండు చిరుత కూనలు, మూలపల్లె, సిద్ధవటం రోడ్డు నందు సంచరిస్తూ గ్రామ సమీపాన ఉన్న పొట్టేటి పద్మావతమ్మ మామిడి తోటలోకి వెళ్తుండగా హెచ్పిసిఎల్ గ్యాస్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న లైన్ వాకర్లు బి ఎల్లయ్య, విషు?, మాచుపల్లి గ్రామం నుండి బొలెరో వాహనం లో వస్తుండగా చిరుత పులులను తన మొబైల్ ఫోన్లో చిత్రీకరించారు విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు చిరుతపులులు సంచిరిస్తున్న ప్రదేశాన్ని కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ మరియు అటవీ శాఖ సిబ్బంది పాదముద్రలు గుర్తింపు కోసం ఆ ప్రాంతంలో పరిశీలించారు ఈ సందరరేగా ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో రాత్రి వేళల్లో జాగ్రత్తగా ఉండాలని గ్రామంలో చాటింపు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తామని ద్విచక్ర వాహనంలో వెళ్లే వాహనదారులు రాత్రి వేళల్లో జాగ్రత్తగా వహించి వెళ్లాలని వేసవికాలం అటవీ ప్రాంతం నుండి వన్యప్రాణులు త్రాగునీటి కోసం వచ్చి ఉంటాయని ఆయన అన్నారు రాత్రి వేళలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు

# మాధవరం వన్ నందు నాకాబంది కార్యక్రమం



సిద్ధవటం పల్లె వెలుగు ఏప్రిల్ 23 మండలంలోని మాధవరం గ్రామపంచాయతీలో బుధవారం సి ఐ బాబు ఆధ్వర్యంలో నాకాబంది కార్యక్రమం నిర్వహించారు కొత్త వ్యక్తులు గ్రామాల్లో తారాసబడితే సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు తెలిపారు కడప జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు ఆధ్వర్యంలో మండలంలోని మాధవరం1 గ్రామం లో బుధవారం నాకాబంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందరరేగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు మాట్లాడుతూ చోరీల నియంత్రణలో భాగంగా కడప ఎస్పీ ఆదేశాలతో కార్టన్ అండ్ సెర్చ్ నిర్వహించి ప్రతి గ ృహాన్ని తనిఖీల్లో భాగంగా ఆధార్, రేషన్, డోర్ నెంబర్లు గుర్తించడానికి ప్రణాళిక రూపొందిస్తామని అనుమానితులు ఎవరైనా గ్రామంలో ఉంటే మాకు వెంటనే సమాచారం తెలపాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, ఒంటిమిట్ట మండల ఎస్సై శివప్రసాద్ ఏఎస్ఐ సుబ్బరామచంద్ర స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కోటి మంది మహిళను కోటీశ్వరులను చెయ్యడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి- మంత్రి సీతక్క**
**- త్వరలోనే మహిళలకు మీసేవ.. పౌల్ట్రీ.. డైరీ వ్యాపారాలు ఏర్పాటుకు ప్రోత్సాహం అందించనున్న ప్రభుత్వం**
**- కొత్తగూడ మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను,ఈషా ప్రైవేట్ హాస్పటల్ ను ప్రారంభించిన మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క.**



ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 పల్లె వెలుగు కొత్తగూడ మహబూబాబాద్ జిల్లా ఈ రోజు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రములో మహిళా శక్తి క్యాంటీన్ మరియు ఇషా ప్రైవేట్ హాస్పటల్ ను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు ఈ సందరరేగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఈ సంవత్సరం 20 వేల కోట్ల రూపాయలు రుణాలు బ్యాంక్ లీకేజీ ద్వారా అందించామని రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభించడం జరుగుతుందని.. నూతనమైన ఆహార పదార్థాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు

అదే విధంగా మహిళలు మీ సేవ కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్మెంట్, డైరీ ఫాంలు, సోలార్ లైట్స్.. అదేవిధంగా 60 లక్షల పాఠశాల ఏక రూప దుస్తులను మహిళా సంఘాల ద్వారా కుట్టించామని పేర్కొన్నారు. మహిళా శక్తి క్యాంటీన్?లలో ఆహారం అమ్మ చేతి వంటల ఉండాలని.. నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్లు దేశానికే ఒక బ్రాండ్ గా నిలవాలని, స్థానిక వనరులు ప్రజల అవసరాలను ద ృష్టిలో ఉంచుకొని మహిళా శక్తి బిజినెస్ మోడల్స్ ను త్వరలోనే రూపొందిస్తామన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు అందించడంతో పాటు మీసేవ, పౌల్ట్రీ, డైరీ వ్యాపారాలు, క్యాంటీన్ల ఏర్పాటుకు అన్ని రకాల ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందించడంతోపాటు.. వడ్డీ లేని రుణ సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తుందని మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# విద్యార్థినికి ఘన సన్మానం



అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 23: సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం మండల కేంద్రమైన అమరాపురం సిరా రోడ్డులో ఉన్న శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతిలో ఈ.కీర్తన 600 మార్కులకు గాను 584 మార్కులు సాధించింది. దీంతో శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల కమిటీ సభ్యులు, ఒక్కలిగా సంఘం సభ్యులు ఉపాధ్యాయులు ఈ.కీర్తన ఇంటికి వెళ్లి సాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అమరాపురం మండలంలో రెండవ టాపర్గా మరియు ప్రైవేటు పాఠశాలలలో అన్నింటి కంటే మండల టాపర్ గా వచ్చిన ఈ.కీర్తనను వారు అభినందించారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం.

**భూ భారతితో పొరపాట్ల సవరణకు అవకాశం.**
**అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 23 ( పల్లె వెలుగు )
రైతుల భూములకు సంబంధించి పాస్ పుస్తకాల్లో పొరపాట్ల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం ఉందని, దీరకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. బుదవారం వాజేడు మండలం కేంద్రం లోని రైతు వైదిక లో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావు లేకుండా జవాబుదారితనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించారని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తారని అన్నారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూములకు సంబంధించి సర్వే చేసి, హద్దులు, కొలతలు, భూముల వివరాలు ఒకే పుస్తకంలో ఉండేలా 'భూధార్'ను రూపొందించనున్నట్లు తెలిపారు. సాదా బైనామాల పరిష్కారం వేగవంతం అవడంతో పాటు, వారసత్వ మ్యూటేషన్, హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంత ృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూభారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సర్దార్ సింగ్, తహసిల్దార్ ఇతర శాఖల అధికారులు, రైతులు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి
## ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



రాజుపాళెం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 23 గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన సేవలు అందించి వారి సంక్షేమానికి అధికారులు ప్రజా ప్రతినిధులు పాటుపడాలని ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు బుధవారం మండల పరిషత్ స్వభావనంలో ఉప ఎంపీపీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కి సూచించారు తాగునీటి ఎద్దడి ఉత్పన్నం అయ్యే గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు రేషన్ బియ్యం పంపిణీ ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందేటట్లు చూడాలన్నారు చాపాడు కెసి మైలవరం కాలువల్లో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలతో పూడికతీత పనులు చేపట్టాలని సూచించారుఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు అంజని కుమారి ఎంపీడీవో వెంకటరమణ తాహశీల్దార్ వెంకటేశ్వర్లు మండల స్థాయి అధికారులు పంచాయతికార్యదర్శులు వీఆర్వోలు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు

## రామాలయ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క.



ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (పల్లె వెలుగు ఈ రోజు ములుగు జిల్లా కేంద్రములోని రామాలయ ప్రాంగణములో 10 లక్షల రూపాయల తో ఆలయ అభివృద్ధి కి భూమి పూజ చేసిన మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రి గారిని శాలువా తో సత్కరించారు ఈ సందరరేగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని రాబోయే రోజుల్లో ఇంకా కొన్ని పనులు చేపట్టే విధంగా కృషి చేస్తానని ములుగు నియోజక వర్గంలోని అన్ని గుడులకు నిధులు కేటాయించి అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మహానందిలో డీఎస్పీల పూజలు



మహానంది, ఏప్రిల్ 23పల్లె వెలుగు 0ంతంతంతంతంత):- మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ మరియు పొద్దుటూరు డిఎస్పి భావన దంపతులు శ్రీ స్వామి,అమ్మవార్లను వేరువేరుగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా వీరికి ఆలయ మర్యాదలతో టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి స్వాగతం పలికారు.అనంతరం ప్రధాన గర్భాలయంలో కొలువైన స్వామి వారికి జలాభిషేకం,కామేశ్వరీ అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు.కల్యాణ మంటపంలో ఆలయ అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించగా , వేదపండితులు శాంతారామ్ భట్ వేదఆశీర్వదించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను



అందజేశారు.

## పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క..



ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 పల్లె వెలుగు ) ఈ రోజు ములుగు మండలం ఇంచర్ల ఎంఆర్ గార్డెన్ లో కాశీందేవిపేట మాజీ సర్పంచ్ ఎండి అహ్మద్ పాషా గారి కూతురి వివాహానికి ములుగు మండలం బంజరు పల్లి గ్రామములోని వనం సమ్మయ్య కుమారుడు మరియు దాసరి గంగయ్య కూతురి వివాహానికి హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి యువ నాయకుడు ముక్తాల రమేష్ ఆర్థిక సహాయం



ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన మన ఊరి ఒగ్గు పోశయ్య గారి కుమారుడు ఒగ్గు కిరణ్ ను కుప్పగండ్ల యువ నాయకుడు, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబంలో పెద్ద కొడుకుగా, ఎల్లవేళల ఊరి బాగు కోరే మన మొక్తాల రమేష్ గారు పరామర్శించి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం మరియు ఒక బియ్యం బ్యాగ్ కిరణ్ కుటుంబానికి అందజేయడం జరిగింది. కిరణ్ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒగ్గు జంగయ్య, ఊర జంగయ్య, దుబ్బ అంజయ్య, దుబ్బ రాములు, దుబ్బ నర్సింహ, గోరటి జంగయ్య, మాజీ వార్డు నంబర్ గోరటి కుమార్, గోరటి గణేష్, గోరటి కృష?, ఊర రమేష్, గోరటి శ్రీశైలం, ఒగ్గు శరత్, గోరటి కృష?, గోరటి శ్రీశైలం, గోరటి శంకర్, కూన నవీన్, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు దుబ్బ ప్రశాంత్, %వీణ% బాబా, రాజేష్ రెడ్డి, నరేష్ రెడ్డి, శివరాజ్ గౌడ్, రమేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, %వీణ% అనిఫ్ గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## చలో వరంగల్



వెల్దండ,ఏప్రిల్, 24పల్లె వెలుగు కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తొలి దశ ఉద్యమకారుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పిలుపుమేరకు అదేవిధంగా మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ పిలుపుమేరకు కల్వకుర్తి నియోజకవర్గం నుండి ఈనెల 27న జరిగే చలో వరంగల్ సభను విజయవంతం చేద్దామని ఈ సందరరేగా అన్నారు భారత రాజ్యసమితి ఏర్పడిన 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందరరేగా బీఆర్ఎస్ రజ తోత్సవ సభను అంగరంగ వైభవంగా నిర్వహించుకుందామని అని అన్నారు గ్రామ గ్రామం నుండి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి తరలివచ్చి బీ ఆర్ఎస్ సభను విజయవంతం చేద్దామని అని అన్నారు

## ఫిర్యాదు లబ్ధిదారుల



ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 23( పల్లె వెలుగు ) మంగపేట మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో అర్హులమైన తమకు అన్యాయం జరిగిందంటూ సోమవారం గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి నిరసన వ్యక్తం చేసిన మండలంలోని పూరెడుపల్లికి చెందిన 9 మంది బాధితుల పై లబ్దిదారులైన గ్రామస్తులు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని బాధితులు బుధవారం తెలిపారు. మోడల్ విలేజ్ గా ఎంపికైన పూరెడుపల్లి గ్రామంలో తామంతా నిరుపేదలమేనని, ఇళ్ల మంజూరీలో తమకు జరిగిన అన్యాయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తేవడంతో పాటు పత్రికల్లో రావడం మంగళవారం మంత్రి సీతక్క, అదనపు కలెక్టర్ మహేందర్ జీల దృష్టికి సమస్యను తీసుకెల్లడంతో ఆగ్రహించిన లబ్దిదారులు తమను మాట్లాడేదుందంటూ పంచాయతీ కార్యాలయానికి పిలిచి భౌతిక దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. గ్రామంలో తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెల్లడంతో ఆగ్రహించిన వారు రెండు రోజులుగా అకారణంగా తమ పై భౌతికదాడులకు పాల్పడుతున్నారని, వారితో తమకు ప్రాణహాని ఉందని, గ్రామంలోకి వెల్లాలంటే భయంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి వారిని పిలిచి విచారించి చర్యలు తీసుకోని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

# చలో వరంగల్ సభకు ఉప్పెనల కార్యకర్తలు తరలిరావాలి

### ప్రతి పల్లె. కదిలి రావాలి కదం తొక్కుతూ. చరిత్రలో నిలిచిపోయే వరంగల్ సభను విజయవంతం చేయండి..

ములుగు జిల్లా ప్రతినిధి వెంకటాపూర్ (రామప్ప )ఏప్రిల్ 23 పల్లె వెలుగు న్యూస్) వరంగల్ సభ తో కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా ప్రతి కార్యకర్త సభకు హాజరు కావాలి : కెసిఆర్ హేయంలో తెలంగాణ పురోగమన పాలన జరిగితే కాంగ్రెస్ పాలనలో తిరోగమన పాలన నడుస్తుంది : ప్రతి కార్యకర్త 27 న జరుగు వరంగల్ సభలో పాల్గొని కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలి : బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన ఒక స్వర? యుగం,ప్రజల మనిషి మన కేసీఆర్ వెంకటాపూర్ మండలం నుండి భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు చలో వరంగల్ సభకు తరలిరావాలి : లింగాల రమణారెడ్డి భారత రాష్ట్ర సమితి వెంకటాపూర్ మండల అధ్యక్షులు.27న జరుగు చలో వరంగల్ సభ సందరరేగా మండల కేంద్రంలో మాట్లాడుతూ వరంగల్ ను గమ్యంగా చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా గులాబీ కార్యకర్తలు ప్రజలు ఉత్సాహంతో కదిలి వస్తున్నారని అన్నారు. 25 సంవత్సరాల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న భారత రాష్ట్ర సమితి %డి.=.ా%. మరోసారి ప్రజల మద్దతుతో ముందుకు సాగేందుకు రెట్టింపు ఉత్సాహంతో సిద్ధమవుతుందని ఈ సభ ఒక రాజకీయ కార్యక్రమం కాదని ఇది ఒక విశాలమైన సంకల్పానికి సంకేతమని ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ భవిష్యత్ దిశగా ప్రజలను నడిపిస్తూ ప్రభుత్వం ఉద్యమ కాలం నుండి సాధన వరకు మార్గ నిర్దేశకుడిగా నిలిచిన నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇప్పుడు భవిష్యత్తు తలుపులు తట్టేటందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు గ్రామాలన్నీ ఒక్కటై ఒకే నినాదంతో ముందుకు సాగుతున్నాయని ప్రతి వాడలోను ప్రతి గూడెంలోనూ ఉద్యమాత్మక జోష్ చల్లారని ఉత్సవాన్ని నింపుతుందని పిలుపునిచ్చారు. వెనుకంజ లేదు వెనక్కి తిరిగేది అవసరం లేదు. అన్నదమ్ములారా అక్కాచెల్లెల్లారా పార్టీ కుటుంబ సభ్యులారా బండి ఎక్కండి కెసిఆర్ సభకు రండి వరంగల్



రజోత్సవ సభను మన విజయం చేద్దాం అని పిలుపునిచ్చారు..

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని



## ఎంపీడీఓకు వినతి పత్రం అందజేత.

కేసముద్రం, ఏప్రిల్ 23 పల్లె వెలుగు : కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాల్లో మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న ఆధ్వర్యంలో బుధవారం పలు డిమాండ్ల కూడిన వినతి పత్రాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో క్రాంతికి అందజేశారు. ఈ సందరరేగా గొడిశాల వెంకన్న మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల నుండి చాలీచాలని వేతనాలతో కుటుంబ భారాన్ని మోస్తూ వివిధ గ్రామాలలో నిరుపేదలకు ఉపాధి హామీ పనులు చూపిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలల నుండి వేతనాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం నెలకు రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి, పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, భీమా సౌకర్యం రూ.10 లక్షలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, కొత్త గ్రామపంచాయతీలకు ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు రమేష్ కుమార్, దేవేందర్, లక్ష్మణ్, ఉమ, అనిల్, రమాదేవి, తార, శ్రీను, శేఖర్, లావణ్య, రాము, రజిత, బీలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రేషనలైజేషన్ పేరిట పాఠశాలల మూసివేత తగదు.

### టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్.



కేసముద్రం, ఏప్రిల్ 23 పల్లె వెలుగు : పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తామని అనకుండా రేషనలైజేషన్ చేస్తామనడాన్ని టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో ఖండిస్తూ బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందరరేగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ పదవి విరమణలు పొందడం ద్వారా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పోస్టులు చాలా ఖాళీ అయ్యాయని, ఈ ఖాళీలను ఈ వేసవి సెలవుల్లోనే పదోన్నతుల ద్వారా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యా సంవత్సరం మధ్యలో దసరా సెలవుల్లో గాని, సంక్రాంతి సెలవుల్లో గాని బదిలీలు చేబడితే ఉపాధ్యాయల దృష్టి మొత్తం వాటిపైనే ఉండడం వల్ల విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడి తతాలీతంగా విద్యార్థులే నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు రేషనలైజేషన్ పేరిట పాఠశాలల మూసివేత మానుకొని వాటిని బలోపేతం చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులతో పాటు ఒక ప్రధానోపాధ్యాయులు కచ్చితంగా ఉన్నప్పుడు మాత్రమే విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల పట్ల నమ్మకం కుదిరి తమ పిల్లల్ని పాఠశాలకు పంపిస్తారని, ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉంటే పంపించడానికి అంత సుముఖంగా ఉండరన్నారు. ఉపాధ్యాయులు ఒక విషయాన్ని చాక్ పీస్, బోధనోపకరణాలు వాడి బోధించినప్పటికీ, టెక్నాలజీతో కూడుకున్న డిజిటల్ బోర్డుల సహాయంతో వివరిస్తే ఇంకా అర్థవంతంగా పిల్లలు అవగాహన చేసుకుంటారని, బోధనలో విద్యార్థులకు విషయాన్ని సులభంగా అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించే డిజిటల్ బోర్డులను ప్రతి పాఠశాలకు అందించాలని కోరారు. ఇప్పటికీ చాలా పాఠశాలల్లో తాగునీరు సౌకర్యం గాని, మూత్రశాలలు గాని సరిగా లేవని వాటి పట్ల కూడా ప్రభుత్వం దృష్టి సారించి సమకూర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీసం నర్సయ్య, సభ్యులు అప్పాల నాగరాజులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనుల పరిశీలన.

కేసముద్రం, ఏప్రిల్ 23 పల్లె వెలుగు ): వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న బుధవారం రోజున కేసముద్రం మండలంలోని బేరువాడ గ్రామంలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాన్ని సందర్శించారు. ఉపాధి హామీ కూలీలను సమావేశపరిచి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష రాష్ట్రాలలో ఉపాధి హామీ కూలీ పని దినాలు తగ్గించి కూలీలకు ఉపాధి లేకుండా చేస్తుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో పని దినాలు పెంచి, మిగతా రాష్ట్రాలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రధాని అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని, తెలంగాణ రాష్ట్రంలో 5.5 కోట్ల పని దినాలకు కోత పెట్టినా తెలంగాణలోని బిజెపి కేంద్ర మంత్రులు మాట్లాడకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఎండ తీవ్రత బాగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అధికారులు తగు



## గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు



పశువులకు టీకాలువేయించాలని పశు వైద్యాధికారి పి.శ్యాంసుందర్ అన్నారు. ఈరోజు వెల్దండ మండలం లాల్ తండా, %వీ.+%. కాలనీ తండా, మరిగుంట తండా లోని పశువులకు గాలికుంటు వ్యాధి రోగ నివారణ టీకాలు వేయడం జరిగినది.... ఈ కార్యక్రమంలో రైతులు, పశువైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, నరసింహ, ఫణిందర్ రెడ్డి, శ్రీను, తిరుపతయ్య, గోపాలమిత్రలు బాలు, మొగులయ్య, సాయిబాబా, విజేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు...



# దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు ఉగ్రవాదులు కుట్ర.



**మానవతవాదులందరు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యతను ప్రదర్శించాలి.**
**బిజెపి కేసముద్రం మండల అధ్యక్షుడు రమేష్.**

కేసముద్రం, ఏప్రిల్ 23 పల్లె వెలుగు : జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని పహాల్గాం ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని పిరికిపంద చర్యగా బిజెపి కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ అభివరి?ంచారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు, దేశ విచ్చిన్నం కోసం ఉగ్రవాదులు కుట్రపన్ని దాడులు నిర్వహించారన్నారు. పర్యాటక ప్రదేశమైన పహాల్గంలో ఉగ్రవాద దాడులలో 27 మంది పర్యాటకులు మృత్యువాత పడ్డారని, ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు, వారి కుటుంబ సభ్యులకు బిజెపి కేసముద్రం మండల శాఖ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో పార్టీలకతీతంగా ఉగ్రదాడిని ఖండించాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులు తమ దాడితో పర్యాటకుల ప్రాణాలు తీయడంతో పాటు జమ్ము కాశ్మీర్ లోని పర్యాటకంపై ఆధారపడి జీవిస్తున్న వారి ఉపాధిని దెబ్బ కొట్టారన్నారు. ఉగ్రవాద మూలాలను పూర్తిగా నాశనం చేయాలని పేర్కొన్నారు. 370 ఆర్టికల్ రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్లో ఇప్పుడిప్పుడే శాంతిభద్రతలు కుదుట పడుతున్న వేళ ఉగ్రవాద దాడులు జరగడం విచారకరమన్నారు. నిరాయుధులైన



సామాన్యులను చంపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉగ్రదాడికి బాధ్యత వహించిన ఉగ్రవాద సంస్థతో పాటు ఉగ్రవాదులకు సహకారం అందించిన ఉగ్రవాద మూలాలు ఉన్న వారిని కూడా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మానవత వాదులందరు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మన ఐక్యతను ప్రదర్శించాలని విజ్ఞప్తి చేసారు. కాగా బుధవారం సాయంత్రం బిజెపి ఆధ్వర్యంలో వివిధ రాజకీయ నాయకులు, పోలీసులతో క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, ఉగ్ర దాడిలో అసువులు బాసిన వారికి నివాళులర్పించారు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థి తరుణ్ ను సన్మానించిన ఉపాధ్యాయ బృందం.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లా ప్రథమ స్థానం సాధించినందుకు అభినందనలు.



కేసముద్రం, ఏప్రిల్ 23 పల్లె వెలుగు మంగళవారం ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ విద్యార్థి కారుపోతుల తరుణ్ ఎంపిసి గ్రూపులో 1000 మార్కులకు గాను 991 మార్కులతో జిల్లా ప్రథమ స్థానం సాధించాడు. సామాన్య మధ్య తరగతి కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఫలితాలు సాధించి తన తల్లిదండ్రులకు, కళాశాలకు పేరు తెచ్చినందుకు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్, ఉపాధ్యాయ బృందం బుధవారం కళాశాల ఆవరణలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ప్రిన్సిపల్ నవీన్ మాట్లాడుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించి రాబోయే కాలంలో సివిల్స్ రాసి కలెక్టర్ గా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్, నరసయ్య, చంద్రమోహన్, చంద్రశేఖర్, రమేష్, శ్రీదేవి, జయ, రేఖ, లలిత, ప్రవళిక, తరుణ్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులకు మతంతో పనిలేదు.

**కాశ్మీర్లో ముస్లింని కాల్చి చంపిన ఉగ్రవాదులు.**
**పహాల్గాం మృతులకు నివాళులర్పించిన ముస్లీంలు.**

కేసముద్రం, ఏప్రిల్ 23 పల్లె వెలుగు : మంగళవారం కాశ్మీర్లో పర్యాటక యాత్రికులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపిన ఉగ్రవాదులకు మతంతో సంబంధం లేదని నిరూపించారని మస్జిదే రెహమానీయ కమిటి సభ్యులు పేర్కొన్నారు. బుధవారం పహాల్గాం ఉగ్ర దాడిని ఖండిస్తూ, మృతులకు మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద మస్జిదే రెహమానీయ కమిటి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిటి గౌరవ అధ్యక్షుడు షేక్ జలాల్ షరీఫ్ మాట్లాడుతూ కాల్పుల్లో సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షాను ఉగ్రవాదులు కాల్చి చంపారని, మీడియాలో పేర్లు అడిగి చంపినట్లు వస్తున్న వార్తలను ప్రజలు నమ్మవద్దన్నారు. ఇలాంటి చర్యలను దేశ ప్రజలందరూ కలిసి ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ అయూబ్ ఖాన్, మహమ్మద్ గౌస్, షేక్ హాశం, షేక్ ఇమామ్ అలీ, షేక్ షబ్బీర్, సయ్యద్ ఇబ్రహీం, షేక్ చాంద్, పరకాల కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రషీద్ ఖాన్, ఎస్ కే అమీర్, మహమ్మద్ నయీమ్, మొహమ్మద్ నవాజ్ అహ్మద్, మహమ్మద్ నజీర్ పాషా, షేక్ బాబా, షేక్ సాజిద్, షేక్ ఇమ్రాన్ అలీ, షేక్ అక్బర్, పాల్గొన్నారు.



# పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ



కేసముద్రం, ఏప్రిల్ 23( పల్లె వెలుగు కల్వల గ్రామంలో బుధవారం ముదిరాజ్ కుల ఆరాధ్య దేవత అయిన పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం చేయడానికి భూమి పూజ నిర్వహించారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో ముదిరాజ్ సొసైటీ అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శి అన్నెబోయిన శ్రీను, కుల పెద్దలు డేగల యాదగిరి, అరిపేల్లి యాకన్న, డేగల ప్రశాంత్, లింగాల వెంకన్న, లింగాల యాదగిరి, కుంట నాగేందర్, గూబ మల్లయ్య, తాడబోయిన నరేష్, అరిపెల్లి వెంకన్న, పోతరబోయిన వీరయ్య, గొడుగు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎస్సి ఫలితాల్లో శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల ప్రభంజనం




నంద్యాల ప్రతినిధి:: ఏప్రిల్ 24 పల్లె వెలుగు ) రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 2025 ఎస్ఎస్సి ఫలితాల్లో నంద్యాల శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎస్ఎస్సి ఫలితాల్లో 600 మార్కులకు 597 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో సత్తా చాటారని స్కూలు డైరెక్టర్ పి షావల్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో 597 మార్కులు సాధించిన వైవిఎస్ నర్సిరెడ్డి, 595 మార్కులు సాధించిన తిరుమలేశ్వర్ రెడ్డి, 591 మార్కులు ఎస్ అబ్దుల్ ఇహ్మాన్ తో పాటు 590 మార్కులు అత్యధికంగా సాధించారని స్కూలు డైరెక్టర్ పి షావల్ రెడ్డి వెల్లడించారు. అలాగే పాఠశాలకు చెందిన విద్యార్థులు 590 మార్కులు పైగా 6 గురు, 580 మార్కులు పైగా 33 మంది, 550 మార్కులు పైగా 109 మంది, 500 మార్కులు పైగా 256 మంది విద్యార్థులు మార్కులు సాధించారని అన్నారూ. ప్రతి ఇద్దరిలో ఒకరు 500 మార్కులు సాధించారన్నారు. విద్యార్థులు అదుతేమైన ఫలితాలు సాధించడానికి కృషిచేసిన ఉపాధ్యాయులకు సహకరించిన మా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# పదవ తరగతి ఫలితాలలో నంద్యాల జిల్లా శీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం.

నంద్యాల ప్రతినిధి:: ఏప్రిల్ 24 పల్లె వెలుగు 2024-2025 విద్యా సంవత్సరమునకు గాను నేడు వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నంద్యాల జిల్లాలో ఉన్న శ్రీ చైతన్య విద్యా సంస్థలు ప్రభంజనాన్ని సృష్టించాయని ఆ విద్యా సంస్థల ఏ.జీ.ఎం సురేష్ మరియు అర్.ఐ. కోటయ్య చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఏ.జీ.ఎం సురేష్ మాట్లాడుతూ మొత్తం 600 మార్కులకు గాను నంద్యాల జిల్లాలో అత్యధిక మార్కులు 597/1, 596/1, 595/1, 594/3, 593/7, 592/8, 591/2

సాధించిన మా విద్యార్థులు
590 పైన మార్కులు 35 మంది సాధించారు,
580 పైన మార్కులు 91 మంది సాధించారు,
575 పైన మార్కులు 131 మంది సాధించారు,
550 పైన మార్కులు 296 మంది సాధించారు,
500 పైన మార్కులు 527 మంది సాధించారని ఆయన తెలిపారు.

ఇంతటి అదుతేమైన ఫలితాలను సాధించుటకు కారణం ఉత్తమ క్రమ శిక్షణతో పాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడ సులువుగా అర్థమయ్యేట్లు పాఠాలు బోధించడమేనని చెప్పారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లి దండ్రులకు, కృషి చేసిన ప్రిన్సిపల్ లకు, కోఆర్డినేటర్ను, డీన్స్, అధ్యాపక, ఆధ్యాపకేతర సిబ్బందికి శ్రీ చైతన్య కర్నూలు మరియు నంద్యాల జిల్లాల ఏ.జీ.ఎం. సురేష్ మరియు నంద్యాల అర్.ఐ. శ్రీ కోటయ్య చౌదరి కృతజ్ఞతలు తెలిపారు.




## టిడిపి నాయకులు ఆనంద్ రాజ్ కుటుంబానికి అండగా ఉంటా, ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర రెడ్డి



నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 23 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో టీ సోమలగూడూరుకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు స్వర్గీయ సుందరం గారి కుమారుడు ఆనంద్ రాజు అనారోగ్యంతో హైదరాబాద్లో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీకి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కాసిం వలి, రైస్ మిల్ నారాయణరెడ్డి, వెంకట్రాంరెడ్డి , పాల్గొన్నారు

# మోడల్ స్కూల్ నందు పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుని..



పల్లె వెలుగు దినపత్రిక. నంద్యాల జిల్లా పదవ తరగతి పరీక్షల్లో వెలిచిన ఆణిముత్యం. వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రమైన గడివేముల మండలం బుజనూరు గ్రామానికి చెందిన ఉన్నత విద్యార్థిని మద్రి పూజిత హాల్ టికెట్ నెంబర్2522118190 తనకున్న టాలెంట్ తో సత్తా చాటారు. పాఠశాలలకు చెందిన మంచి మార్కులు 588 /600 మార్కులు. సాధించి మండల పాములపాడు మోడల్ స్కూల్ టాపర్ స్థానంలో నిలిచిన విద్యార్థిని మేనమామ, అవ్వ తాత గారి ఆశీస్సులతో మంచి మార్కులు సాధించిన కృషి పాములపాడు మోడల్ స్కూల్ మండల స్థాయిలో మంచి ఇంతటి మంచి ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన యాజమాన్యంకు పాఠశాల , కుటుంబ యాజమాన్యం హెచ్ఎం లతో పాటు ఉపాధ్యాయులకు విద్యార్థి తల్లి రమణమ్మ, అవ్వ లక్ష్మీ దెవమ్మ , మామ వెంకటేశ్వర్లు,ప్రత్యేకంగా స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక అభినందన అభివందనం ఉపాధ్యాయులకు తెలియజేస్తూ అభినందించారు.

# అష్ట వసువులు 33 వర్గాల (కోట్ల) దేవతలలో 8 మంది.

మంత్రాలయం ఏప్రిల్ 23 (పల్లె వెలుగు ప్రతినిధి) అష్ట వసువులు 33 వర్గాలలోని వాళ్ళలో ప్రభాసుడు అనే వసువు వసిష'మహర్షి శాపంవల్ల భీష్ముడుగా పుట్టాడు. ధరుడు, ధ్రువుడు, సోముడు, అహుడు, అనిలుడు. అగ్ని, ప్రత్యూషుడు, ప్రభాసుడు ఎనిమిది మంది. కొన్ని పురాణాల ప్రకారం ధర్ముడి భార్యలలో ఒకర్తైన వసువు యొక్క సంతానం అష్ట వసువులు (కొన్ని పేర్లు తేడాతో) ఈధర్ముడికి దక్షప్రజాపతి తన 10మంది కూతుళ్ళనూ ఇచ్చి వివాహం చేశాడు. భీష్ముడి జన్మవృత్తాంతం చెప్పే సందర్భంలో అష్టవసువులలో చివరివాడైన ప్రభాసుని ప్రస్తావన భారతంలో వస్తుంది .

**వసువులు వసిష'మహర్షి హెూమధేనువును అపహరించి శప్తులౌతారు.**

**భూలోకంలో పుట్టమని ఆశాపం.**



ఆఅపహరణలో ప్రభాసుడి ప్రమేయం అధికమైనందువల్ల ఆయన భీష్ముడుగా చిరకాలం ఈలోకంలో ఉండవలసి వస్తుంది. గంగాదేవిలో జన్మించవలెనని అష్టవసువులు ఆమెను ప్రార్థించగా ఆమె అంగీకరిస్తుంది. ప్రతీపుని కొడుకైన శంతనునికి భార్య ఔతుంది గంగ. వసువుల కోరిక ప్రకారం ఆమె తనకు పుట్టిన బిడ్డలను అందరినీ గంగలో వదిలివేస్తూ, తొలి ఏడుమందీ శీఘ్రంగా స్వస్థానం చేరేటు చేస్తుంది. ఆ ఏడుమందీ తమతమ ఆయుస్సులలో నాలుగోభాగం చివరి వాడైన ప్రభాసుడికి ఇచ్చారు. అందరి ఆయుస్సూ పోసుకొని భీష్ముడు చిరంజీవిఅవుతాడు.

# వేసవిలో జర్నలిస్ట్ లు భద్రత పాటించాలి



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 23 వేసవిలో జర్నలిస్ట్ లు భద్రత పాటించాలని టిడిపి నాయకులు రాజేంద్ర రియల్ ఎస్టేట్ వ్యాపారి అన్వర్ భాష సూచించారు.బుధవారం రోజు ఎమ్మార్వో ఆవరణంలో రాయలసీమ జర్నలిస్ట్ వెలేఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లకు టోపీలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి అన్వర్, రాజేంద్ర టోపీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు వార్తల సేకరణ కోసం అనేక ప్రాంతాలకు ఎండలో ప్రయాణం సాగించాల్సి ఉందన్నారు. దీంతో జర్నలిస్ట్ లు వడదెబ్బకు గురై ఇబ్బందులకు గురవుతారని అన్నారు. కావున జర్నలిస్ట్ లు వేసవిలో తగు జాగ్రత్తలు పాటిస్తూ,రక్షణ పొందాలని పేర్కొన్నారు.రాయలసీమ జర్నలిస్ట్ వెలేఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేష్,శ్రీరాములు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, రాయలసీమ జర్నలిస్ట్ వెలేఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో జర్నలిస్ట్ లకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు నూర్ మహ్మద్,షబ్బీర్,రాజు,రామకృష?, నాగరాజు , ఖలీల్ , రవి, సొహెల్,వెంకటేష్ ,మాట్లాడుతూ వేసవిలో జర్నలిస్ట్ ల సంరక్షణ కోసం రాయలసీమ జర్నలిస్ట్ వెలేఫేర్ అసోసియేషన్ నాయకులు టోపీలు పంపిణీ చేయడం అభినందనీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ జర్నలిస్ట్ వెలేఫేర్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలు, ముస్లిమేతరులను ఉగ్రవాదులు ఎలా గుర్తించారో తెలుసా...?

కశ్మీర్లోని పహల్గామ్లో ఏప్రిల్ 22న పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ దాడిలో బాధితుడైన శుభం ద్వివేది బంధువు ఒకరు ఇండియా టుడే టీవీతో మాట్లాడుతూ భయానక వాస్తవాన్ని వెల్లడించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: palleveluguNews9@gmail.com